


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com

సంపుటి 12 | సంచిక 98

బుధవారం | 6 ఫిబ్రవరి 2019 | విజయవాడ

| పేజీలు 12+8+16 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : విదియ తె.5.37, ధనిష్ఠ ఉ.7.45, వర్జ్యం సా.3.44 నుంచి 5.30 వరకు
రాహుకాలం: మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.36 నుంచి 12.24 వరకు, సూర్యోదయం : ఉ.6.36 గం; సూర్యాస్తమయం: సా.5.59

వ్యవసాయ రంగానికి	బిసి సంక్షేమానికి	నీటి పారుదలకు	పెన్షన్ల నిమిత్తం	గ్రామీణాభివృద్ధి	ప్రాథమిక విద్యకు
రూ. 12,732 కోట్లు	రూ. 8,242 కోట్లు	రూ. 16,852 కోట్లు	రూ. 10,401 కోట్లు	రూ. 35,182 కోట్లు	రూ. 22,783 కోట్లు



బడ్జెట్ అంచనా	:	రూ. 2,26,177.53 కోట్లు
రెవిన్యూ వ్యయం	:	రూ. 1,80,369.33 కోట్లు
కేపిటల్ వ్యయం	:	రూ. 29,596.33 కోట్లు
రెవిన్యూ మిగులు	:	రూ. 2,099.47 కోట్లు
ఆర్థిక లోటు	:	రూ. 32,390. 68 కోటు

ఎన్నికల వేళ యనమల
సంక్షేమ పద్దు



ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూనే అభివృద్ధి దిశగా నవ్యాంధ్ర

ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో అగ్రగామి : బడ్జెట్ సందర్భంగా యనమల

• మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట • నిరుద్యోగ భృతి రూ. 1,000 నుంచి రూ. 2,000కు పెంపు • పర్యావరణం, అటవీ శాఖలకు రూ. 491.93 కోట్లు • ఉన్నత విద్యకు రూ. 3,171.63 కోట్లు • పౌర సరఫరాల శాఖకు రూ. 3,763.42 కోట్లు • వైద్య శాఖకు రూ. 10,032.15 కోట్లు • హోమ్ శాఖకు రూ. 6,397.94 కోట్లు • నీటి పారుదల శాఖకు రూ. 16,852.27 కోట్లు • పరిశ్రమల శాఖకు రూ. 4,114.92 కోట్లు • ఐటీ శాఖకు రూ. 1,006.81 కోట్లు • కార్మిక, ఉపాధి శాఖలకు రూ. 1,225.75 కోట్లు • మైనారిటీల సంక్షేమానికి రూ. 1,308.73 కోట్లు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : శాసనసభలో 11వసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం తనకు గర్వకారణమని ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు అన్నారు. శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆయన ప్రవేశపెట్టారు. అపార అనుభవం గల నాయకత్వాన్ని ప్రజలు ఆశించారని.. ఆ నమ్మకంతోనే చంద్రబాబుకు అధికారం అప్పగించారన్నారు. అమరావతిలో వరుసగా మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం గర్వకారణమని యనమల పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నామని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్ర విభజన జరిగిందని, దీంతో రాజధాని నగరాన్ని కోల్పోయామన్నారు. విభజన సమయంలో ఆదాయ–వ్యయాలు, ఆస్తులు–అప్పులు సరిగా పంపిణీ చేయలేదని. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా నిరాశా నిస్ప హాలు నెలకొన్నాయని చెప్పారు. మహిళా సాధికారత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని.. 20 ఏళ్ల క్రితమే మహిళా పొదుపు సంఘాలను ఆయన ఏర్పాటు చేశారని యనమల గుర్తు చేశారు. వెలుగు పథకం ప్రపంచంలోనే అతిపెద్ద పేదరిక నిర్మూలన కార్యక్రమమని, ఆ పథకంలో ప్రస్తుతం 94 లక్షల మంది మహిళలు ఉన్నారని చెప్పారు.

ఈజ్ఆఫ్ డూయింగ్‌లో అగ్రగామిగా ఉన్నాం : ఈజ్ఆఫ్ డూయింగ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని, ఇది చంద్రబాబు సమర్థ నాయకత్వం వల్లే సాధ్యమైందని మంత్రి యనమల రామకష్ణుడు అన్నారు. మంగళవారం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి ప్రవేశపెట్టారు. వరుసగా మూడో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం దక్కడం సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు. హుతుబద్ధత

మిగతా 6లో

మా నవరత్నాలే



• మా పథకాలన్నీ కాపీ కొట్టారు • జగన్ ప్రకటించిన నవరత్నాలనే బడ్జెట్‌లో చూపించారు • వాస్తవ గణాంకాలను వదిలేశారు • అవినీతి ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ ఇది • వైకాపా నేతల విమర్శలు



సూర్య వెబ్‌సైట్



సూర్య ఈ - పేపర్

ఏపీలో లోటు బడ్జెట్ తెలంగాణలో మిగులు?




• ఏపీ ఈ ఏడాది 2.26 లక్షల కోట్ల బడ్జెట్ • రూ.32వేల కోట్లు లోటు • తెలంగాణా గత ఏడాది రూ.1,74,453.83 కోట్ల బడ్జెట్ • రూ. 5,520.41 మిగులు • ఈ ఏడాది కూడా అంతే దూకుడుగా బడ్జెట్?

హైదరాబాద్,సూర్యప్రధానప్రతినిధిః తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులలో కూడా పోటీ పడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంగా విడిపోయిన తర్వాత కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులతో పాటు సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో సైతం పోటీ పడుతున్నాయని అనటంలో ఎలాంటి సందేహం లేదు. మరో మూడు మాసాల్లో ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు

మిగతా 6లో

ఈ రాజకీయం దుర్మార్గం

• ఇలాంటి రాకీయాలు ఎన్నడూ చూడలేదు • ఎమర్జెన్సీ సమయంలోను ఇలా లేదు • ఏపీ, బెంగాల్, ఢిల్లీ అభివృద్ధిని కేంద్రం అడ్డుకుంటోంది • బీజేపీ అన్ని వ్యవస్థలను నాశనం చేస్తోంది • బీజేపీ నేతలు తప్పా మిగతా వారంతా అవినీతిపరులా? • శాంతిభద్రతల అంశం రాష్ట్ర పరిధిలోనిది • కోల్‌కతా పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు • మోడీని గద్దెదించి గుజరాత్‌కు పంపిస్తాం : మమత



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన దీక్షను మంగళవారం విరమించారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమె చేత దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మమతా బెనర్జీని బ్లేమ్ చేస్తోందని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదన్నారు. కేంద్రంలో ఇలాంటి పార్టీని ఎప్పుడూ చూడలేదని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలోను ఇలా లేదన్నారు. ఎమర్జెన్సీ కంటే దారుణంగా ఉందని చెప్పారు. ఏపీ, బెంగాల్, ఢిల్లీ అభివృద్ధిని కేంద్రం అడ్డుకుంటున్నదని చెప్పారు. బీజేపీ అన్ని వ్యవస్థలను నాశనం చేస్తోందన్నారు. బీజేపీ నేతలు తప్పా మిగతా వారంతా అవినీతిపరులా? అని ప్రశ్నించారు. శాంతిభద్రతల అంశం రాష్ట్ర పరిధిలోనిది అని చంద్రబాబు చెప్పారు. కొన్ని అంశాలే కేంద్రం పరిధిలో ఉంటాయని తెలిపారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తోందని నిప్పులు చెరిగారు. బ్యాంకులను దోచుకున్న వారిని దేశం నుంచి పంపించారని ధ్వజమెత్తారు. అమిత్ షా, ఆయన కొడుకు ఆస్తి 69 శాతం పెరిగిందన్నారు. బీజేపీ నేతలు తప్ప మిగతా వారంతా అవినీతిపరులా అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ మాట్లాడుతూ తాను సేవ్ ఇండియా నినాదంతో ధర్నా చేశానని చెప్పారు. కోల్‌కతాను

మిగతా 6లో

అంతే ఇంతే!



మనం కాపీ కొట్టిన పథకం కేంద్రానిదా, కేసిఆర్‌దా సార్

అరెస్ట్ వద్దు - విచారణ తప్పదు



కోల్‌కతా సిపి, సీబీఐ కేసులో సుప్రీం కోర్టు ఆదేశాలు

• విచారణకు హాజరుకావాల్సిందే అరెస్ట్ మాత్రం చేయకండి! • 'కోల్‌కతా పోలీస్ కమిషనర్- సీబీఐ' వివాదంలో సుప్రీం ఆదేశాలు • రాజీవ్ కుమార్ ను సీబీఐ అరెస్ట్ చేయరాదని హుకుం • సీబీఐ విచారణకు కమిషనర్ సహకరించాలన్న సుప్రీం • సుప్రీం తీర్పు ప్రజాస్వామ్య విజయమన్న మమత


న్యూఢిల్లీ : కోల్ కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని, అరెస్ట్ చేయకూడదని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో సీబీఐ విచారణకు రాజీవ్ శుక్లా సహకరించాలని ఆదేశించింది. తటస్థ ప్రదేశ మైన షిల్లాంగ్ లో ఆయన సీబీఐ విచారణకు హాజరు కావాలని తెలిపింది. కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారంటూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కు సంబంధించి ఫిబ్రవరి 18లోగా సమాధానం చెప్పాలని పశ్చిమబెంగాల్ చీఫ్ సెక్రటరీ, డీజీపీలను ఆదేశించింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలను జారీ చేసింది. శారదా చిట్ ఫండ్, రోజ్ వ్యాలీ చిట్ ఫండ్ స్కాంల కేసుకు సంబంధించి ఆధారాలను నాశనం చేశారని, నిందితులను పోలీస్ కమీ షనర్ కాపాడుతున్నారంటూ సీబీఐ ఆరోపిస్తున్న తరుణంలో సుప్రీంకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు,

మిగతా 6లో

మమత వర్సెస్ సీబీఐ
బీజేపీ ఆడియో టేపుల కలకలం

• కేంద్ర ప్రభుత్వం అధికారులను బదిలీ చేయాలి • బిజెపినేతల నడుమ సంభాషణ వెలుగులోకి • అధికారులను మార్చాలన్న చిట్ కుంభ కోణంలో ప్రధాన నిందితుడు రాయ్

డబ్బు కోసమే జయరాం హత్య



• మీడియా ఎదుట నిందితులు
• శిఖాకు సంబంధం లేదన్న ఎస్పీ సర్వశ్రేష్ట

పారిశ్రామికవేత్త చిగురుపాటి జయరాం హత్యకేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఇవాళ పోలీసుల మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేసు వివరాలను కృష్ణాజిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి వివరించారు.జయరాం హత్యకేసులో రాకేశ్‌రెడ్డితో పాటు అతని డ్రైవర్ శ్రీనివాసును నిందితులుగా గుర్తించి అరెస్టు చేశామని తెలిపారు.

టీడీపీలోకి కిశోర్‌చంద్రదేవ్

ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా



విజయవాడ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. గతంలో ఐదుసార్లు లోక్ సభకు, ఓ మారు రాజ్యసభకు ఎన్నికైన ఆయన, గనులు, ఉక్కు, బొగ్గు శాఖల సహాయమంత్రిగా, ఆపై గిరిజన సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖల మంత్రిగానూ పనిచేశారు. విశాఖ ఏజన్సీ ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలను చంద్రదేవ్ తీవ్రంగా వ్యతిరేకించారు. 2014లో ఏపీ విభజన తరువాత కాంగ్రెస్ తరఫున అరకు నుంచి పోటీపడి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన కొత్తపల్లి గీత చేతిలో ఓడిపోయారు. ఆపై ఇన్నాళ్లు కాంగ్రెస్‌లో కొనసాగిన ఆయన, పార్టీలో తనకు సరైన గౌరవం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ, ఆదివారం నాడు పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తానని చెప్పారు. ఇదిలావుంటే అరకు ప్రాంతంలో బలమైన పార్టీ అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్న తెలుగుదేశం నేతలు ఇప్పటికే కిశోర్ చంద్రదేవ్ తో చర్చించినట్టు తెలుస్తోంది. ఆయన్ను ఆహ్వానించాలని చంద్రబాబు చేసిన సూచన మేరకు సీనియర్ నేతలు చంద్రదేవ్ ను కలవగా, ఆయన కూడా సంసిద్ధత వ్యక్తం చేసినట్టు సమాచారం. వాస్తవానికి అరకు ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో వచ్చిన సీట్లు నామమాత్రమే. అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులే గెలిచారు. ఆపై మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వారు టీడీపీలో చేరగా, చంద్రదేవ్ రాకతో పార్టీ మరింతగా బలపడుతుందని చంద్రబాబు భావిస్తున్నారు. ఇదిలావుంటే తాను టీడీపీలో చేరే విషయమై కిశోర్ చంద్రదేవ్ ఇప్పటివరకూ ఎటువంటి అధికారిక ప్రకటనా చేయలేదు. తాను త్వరలోనే ఈ విషయమై తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని మాత్రమే ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ముఖ్యాంశాలు



- రెవెన్యూ శాఖకు రూ. 5,546.94 కోట్లు.
- స్కిల్ డెవలప్ మెంట్ కు రూ. 458.66 కోట్లు.
- సాంఘిక సంక్షేమానికి రూ. 6,861.60 కోట్లు.
- రోడ్లు, భవనాల శాఖకు రూ. 5,382.83 కోట్లు.




- స్త్రీ, శిశు సంక్షేమానికి రూ. 3,408.66 కోట్లు.
- క్రీడలు, యువజన శాఖకు రూ. 1,982.74 కోట్లు.
- ఎస్సీ సబ్ ప్లాన్ కు రూ. 14,363.34 కోట్లు.
- బీసీ సబ్ ప్లాన్ కు రూ. 5,385.31 కోట్లు.
- అన్నదాతా సుఖీభవ' కార్యక్రమానికి రూ.5 వేల కోట్లు.



- ఇళ్ల స్థలాల సేకరణ నిమిత్తం రూ. 500 కోట్లు.
- చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాల నిమిత్తం రూ. 400 కోట్లు.
- డ్రైవర్ల సాధికారత కోసం రూ. 150 కోట్లు.



- క్షత్రియుల సంక్షేమానికి రూ. 50 కోట్లు.
- ధరల స్థిరీకరణ నిధి కింద రూ. 1000 కోట్లు.
- వ్యవసాయ ఆధునీకీకరణకు రూ. 300.17 కోట్లు.
- విత్తనాభివృద్ధి నిమిత్తం రూ. 200 కోట్లు.



- ఉద్యానవన శాఖకు రూ. 124 కోట్లు.
- చంద్రన్న బీమాకు రూ. 354.02 కోట్లు.
- అన్న క్యాంటీన్ల కోసం రూ. 300 కోట్లు.
- చంద్రన్న పెళ్లి కానుక నిమిత్తం రూ. 428.47 కోట్లు
- ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ కోసం రూ. 100 కోట్లు
- ఇమామ్, మౌజన్ లకు రూ. 100 కోట్లు



- బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ. 100 కోట్లు
- వైశ్య కార్పొరేషన్ కు రూ. 50 కోట్లు.
- వృద్ధులు, వితంతువుల పెన్షన్ల నిమిత్తం రూ. 10,401.05 కోట్లు.




- వికలాంగుల పెన్షన్లకు రూ. 2,133.62 కోట్లు
- డప్పు కళాకారుల పెన్షన్లకు రూ. 108 కోట్లు
- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పెన్షన్లకు రూ. 100 కోట్లు
- రాజధాని ల్యాండ్ పూలింగ్ కు రూ. 226 కోట్లు
- ఎన్ఆర్ఈజీఎస్ పథకానికి రూ. 1000 కోట్లు



- రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లకు రాష్ట్ర వాటాగా రూ. 180 కోట్లు.
- చేనేత రంగానికి రూ. 225 కోట్లు.

సంక్షేమానికే జై

ప్రభుత్వాల తీరుపై భగ్గుమంటున్న బీసీలు



- బీసీ సంక్షేమానికి రూ.8,242 కోట్లు కేటాయించిన ఏపీ సర్కార్
- గత కేటాయింపుల కంటే 32.66శాతం అధిక నిధులు
- కానీ గత ఏడాది కేటాయింపులకు...నిధుల మంజూరుకు వ్యత్యాసం
- కేటాయింపులకు అనుగుణంగా నిధుల ఖర్చు జరగాలంటున్న బీసీలు
- బీసీల కార్పొరేషన్‌కు రూ. 3 వేల కోట్లు
- బీసీ సబ్‌ప్లాన్ కింద రూ. 16,226 కోట్లు
- ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ. 14,367 కోట్లు
- ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 5,385 కోట్లు
- మైనార్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 1,304 కోట్లు
- మైనార్టీ వెల్ఫేర్‌కు రూ. 1308 కోట్లు



(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : బీసీ ఓట్లను ఆకర్షించే రీతిలో ఏపీ సర్కార్ ఆ వర్గాలకు బడ్జెట్‌లో కేటాయింపులు భారీగా పెంచింది. మరో మూడు నెలల కాలంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బడ్జెట్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో బీసీలకు పెద్దపీట వేశారు. గతంలో చేసిన కేటాయింపుల కంటే 32.66శాతం అధికంగా ఈ సారి నిధులు కేటాయించారు. గతంలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు 1,337.81 కోట్లు కేటాయించగా ఈ ఏడాది అనగా 2019-20 సంవత్సరానికి గానూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ3వేల కోట్లు కేటాయించారు. అంటే ఈ కేటాయింపులో గతానికంటే 124.25శాతం అధికమని ఏపీ సర్కార్ పేర్కొంటోంది. బీసీ సబ్‌ప్లాన్ కింద రూ. 16,226 కోట్లు కేటాయించారు. చంద్రన్న పెళ్లి కానుక కింద బీసీలకు రూ. 175 కోట్లు కేటాయించారు. ఇదిలావుంటే బీసీలకు చేసిన బడ్జెట్ కేటాయింపులకు ఆచరణకు ఎంతో తేడా ఉందని బీసీ సంఘాల నేతలు మండిపడుతున్నారు. బడ్జెట్‌లో చెప్పిన దానికి సమానంగా కాకుండా వాటిని సవరించి ఆపై కోతలు పెడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. గత ఏడాది 2018-19వ సంవత్సరంలో బీసీ సంక్షేమానికి మొత్తంగా రూ.6213.17 కోట్లు కేటాయించి చివరకు సవరించి రూ.5356.70 కోట్లు మంజూరు చేశారు. దాదాపు రూ.900 కోట్ల మేర కోతపెట్టారు. ఇలా కేటాయిస్తున్న నిధులకు చివరకు మంజూరు చేస్తున్న నిధులకు మధ్య వ్యత్యాసం భారీగా ఉంటోందని బీసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ సర్కార్ ఇపుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికల కోసమే అన్నది కాకుండా వాటిని ఆచరణలో మంజూరుచేసి తన చిత్తశుద్ధిని కాపాడుకోవాలని బీసీ మేధావులు డిమాండ్ చేస్తున్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట : వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ సర్కార్ ఎన్నికలకు ముందు ప్రవేపెట్టే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భారీగా కేటాయింపులు చేశారు. గతానికి భిన్నంగా ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ. 14,367 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 5,385 కోట్లు, మైనార్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 1,304 కోట్లు, మైనార్టీ వెల్ఫేర్‌కు రూ. 1308 కోట్లు కేటాయించారు. చంద్రన్న పెళ్లి కానుక కింద ఎస్సీలకు రూ. 128 కోట్లు, మైనార్టీలకు దుల్హన్ పథకం కింద రూ. 100 కోట్లు, సోషల్ వెల్ఫేర్‌కు రూ. 6861 కోట్లు, మహిళాశిశు సంక్షేమశాఖకు రూ. 3408 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్‌కు రూ. 50 కోట్లు, కాపుల సంక్షేమానికి రూ.1000కోట్లు, బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.100కోట్లు, ఆర్యవైశ్యుల సంక్షేమానికి రూ.50కోట్లు, క్షత్రియుల సంక్షేమానికి రూ.50కోట్లు, దివ్యాంగుల సంక్షేమానికి రూ.70కోట్లు, ఎస్సీ కాంపోనెంట్‌లో కమ్యూనిటీ సౌకర్యాలకు రూ.600.56కోట్లు, 308 కాపు భవనాల నిర్మాణానికి రూ.123కోట్లు మంజూరు చేశారు.

ఫెడరేషన్లు కార్పోరేషన్లుగా మార్పు : అన్ని వెనకబడిన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిన టీడీపీ సర్కార్ ఈ బడ్జెట్‌లో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకొంది. యాదవ, తూర్పు కాపు, గాజుల కాపు, కొప్పుల వెలమ, పొలినాటి వెలమ, కురబ, కురమ, వణ్యకుల క్షత్రియ,(వణ్ణెరెడ్డి, వణ్ణెకకాపు) పల్లెరెడ్డి, కళింగ, గవర,చేనేత, పద్మశాలీ, దేవాంగుల, తోగట, శాలీ, వీర క్షత్రియా, పట్టుశాలీ, తొగట శాలీ, సేనాపతుల, శాలివన్, మత్స్యకారులు, అగ్రికుల క్షత్రియ, పల్లి, వాడబలిజ, బెస్త, జాలరి, గంగ్వార్, గంగపుత్ర, గుండ్ల, నయల, పట్టపు, గండ్ల, తెలికుల, దేవటిలకుల కార్పోరేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. రజక, నాయిబ్రహ్మణ, వడ్డెర, సాగార, వుప్పర, కృష్ణ బలిజ, పూసల, వాల్మీకి, బోయ, భట్రాజ, కుమ్మరి, శాలివాహనాలకు ఉన్న కో-ఆపరేటీవ్ సోసైటీస్ ఫెడరేషన్లను కో-ఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పోరేషన్లుగా మార్చడం జరుగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీంతోపాటు కల్లు గీతా కార్మికుల కార్పోరేషన్‌ను శెట్టి బలిజ, గౌడ, ఈడిగా , గౌడ్, గుండ్ల, శ్రీశయన, కళింగ, గౌండ్ల, యాదవ, కో-ఆపరేటీవ్ ఫైనాన్స్‌ను కార్పోరేషన్‌గా పేరుమార్చడం జరుగుతుందని బడ్జెట్‌లో ప్రభుత్వం హామీ ఇచ్చింది.

కాపుల పురోగతే లక్ష్యంగా కాపు కార్పొరేషన్

చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు



విజయవాడ, సూర్య బ్యూరో : కాపుల పురోగతి, అభ్యున్నతే లక్ష్యంగా కాపు కార్పొరేషన్ పనిచేస్తోందని కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు పేర్కొన్నారు. కాపు కార్పొరేషన్ అమలు చేస్తున్న విదేశీ విద్యాదీవెన పథకంలో భాగంగా మంగళవారం నగరంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు విదేశాలలో ఉన్నత చదువులు చదువుకునేందుకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాపుల ఆర్థికాభివృద్ధి, విద్య, ఉద్యోగ పరంగా పైకి తీసుకురావాలనే లక్ష్యంతో అనేక పథకాలను అమలు చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక మంచి ఉద్ధేశ్యంతో, లక్ష్యంతో సమాజంలోని కాపు సోదరులకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారన్నారు. బీసీ క్యాటగిరిలలో కాపులను చేర్చే చర్యల కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కాపు కార్పొరేషన్ కోసం రూ.3,100 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. కాపుల కోసం ప్రభుత్వం రూ.4,223 కోట్లను ఖర్చు చేయడం జరిగిందని, బ్యాంక్ లింకేజితో కలసి సుమారు రూ.6 వేల కోట్లకు పైబడి లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. పేదరికంపై గెలుపు పథకం ద్వారా రూ.1430.26 కోట్ల సబ్సీడితో స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కోసం 2 లక్షల 10 వేల మందికి బ్యాంక్ లింకేజితో కలిపి రూ.2,895 కోట్ల మేర లబ్దిచేకూర్చడం జరిగిందన్నారు. విదేశీ విద్య పథకం క్రింద 1892 మందికి రూ.207 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 1282 మందికి రూ.116.58 కోట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. విదేశీ విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి సుబ్బారాయుడు విజ్ఞప్తి చేశారు. కాపుల వెనుకుబాటుతనాన్ని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 10 శాతం ఈబిసి రిజర్వేషన్‌లలో రాష్ట్రంలో 5 శాతం కాపులకు కేటాయిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టడం ద్వారా చట్టబద్దత తీసుకురావడం జరుగుతోందన్నారు. పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన కాపులను అన్ని విధాలా ఆదుకునేందుకు విదేశీ విద్యాదీవేన, విద్యోన్నతి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలలో రూ.26 కోట్లతో 13 కాపు భవనాలను, 390 మినీ కాపు భవనాలను రూ.119 కోట్లతో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్వయం ఉపాధి, సంతృప్తికర జీవన విధానం కొరకు 284 మంది డ్రైవర్లకు రూ.21.30 కోట్ల మేర లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన కోసం 266 గ్రూపులకు రూ.26.60 కోట్ల సబ్సీడితో కూడి రూ.66.50 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉపకారవేతనాల కోసం 1,44,686 మందికి రూ.213.38 కోట్ల మేర నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. కావులకు స్వయం ఉపాధి కార్యక్రమాల కోసం అందించిన కార్ల కోసం ఒక లక్ష రూపాయలు ప్రభుత్వం సబ్సీడి అందించగా కంపెనీలతో మాట్లాడి 30 వేల రూపాయల మేరకు ధర తగ్గించి పంపిణీ చేయడం జరిగిందన్నారు. విదేశీ విద్యా దీవెన పథకంలో భాగంగా రూ.10 లక్షల ఆర్థిక సాయంతో పాటు విమానయాన చార్జీలు, వీసా చార్జీలు వెరసి రూ.11 లక్షల 50 వేల మేర ఖర్చును ప్రభుత్వమే భరిస్తోందన్నారు. విద్యార్థులు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని, జన్మభూమికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. కాపు కార్పొరేషన్ ఎండీ కె.శివశంకర్ మాట్లాడుతూ 201617 లో 398 మంది, 201718 లో 1015 మంది, 201819 లో 506 మంది కాపు అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారిలో 201617 లో 371 మంది విదేశాలకు వెళ్లగా రూ.38.05 కోట్లు, 201718 లో 835 మందికి రూ.72.69 కోట్లు, 201819 లో 76 మంది విదేశాలకు వెళ్లగా రూ.4.09 కోట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈరోజు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 186 మంది హాజరయ్యారని, మరో విడత ఇంటర్వ్యూలను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులలో పేర్కొన్న విదేశాలలోని గుర్తింపు పొందిన యూనివర్శిటీలలోనే చదవాలని, మంచి యూనివర్శిటీలలో చదవడం ద్వారా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమౌతుందని ఆయన తెలిపారు.

తమ కల నెరవేరింది మాధవి, వెంకటేష్, తేజ : తమ తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి, ఆదాయం దృష్టిలో తమ వంటి కుటుంబాలకు చెందిన వాళ్లు విదేశీ విద్య కల లాంటి దని, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన కారణంగానే తమ విదేశీ విద్య సాధ్యమైందన్నారు. ముఖ్యమంత్రికి తాము ఎంతో రుణపడి ఉన్నామన్నారు. కడపకు చెందిన ఉపాధ్యాయుడు రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నానని తన కుమారుడు చదువులో ప్రతిభ చూపుతూ 2014 లో జిఆర్ఈలో ఉత్తీర్ణత సాధించాడన్నారు. 2014 లో పాసైన 5 సంవత్సరాలలోవు విదేశాలకు వెళ్లే అవకాశం ఉందని అది కాపు కార్పొరేషన్ ద్వారా తెలుసుకుని ధరఖాస్తు చేసుకోవడంతో గత ఏడాది తన కుమారుడు అమెరికాకు వెళ్లాడన్నారు. ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నానని ఆయన తెలిపారు. పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞత్తలు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు కె.ఈశ్వరయ్య, పిల్లా శ్రీదేవి, వి.హరిబాబు, వెంకటేశ్వర్లు, ఎస్. వెంకటరమణ, జెఎన్‌టియూ ప్రొఫెసర్ జి.పి రాజు, ధరఖాస్తుల పరిశీలన ఎస్ఆర్ఆర్ సివిఆర్ కాలేజి ఆధ్యాపకులు, కాపు కార్పొరేషన్ సిబ్బంది నిర్వహించారు.

పేదల బతుకుల్లో వెలుగులు నింపే బడ్జెట్

ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రతినిధి : ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పేదల బతుకుల్లో వెలుగులు నింపే బడ్జెట్ అని శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి కొనియాడారు. సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ చర్త్రిలో ఎన్నడూ లేనివిధంగా రూ.2,26,177 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఇది ఒక చర్త్రి అని ప్రశంసించారు. గతేడాది బడ్జెట్ కంటే 18 శాతం అధికంగా కేటాయింపులు చేశారన్నారు. అన్ని వర్గాలు, మతాలు, కులాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ, అభివద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లగా భావించి బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. మొత్తం బడ్జెట్‌లో ఒక్క సంక్షేమానికే రూ.65,486 కోట్లు కేటాయించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ బడ్జెట్‌లో మెచ్చుకోదగిన మరో ముఖ్యాంశం అన్నదాత సుఖీభవ పేరుతో రూ.5 వేలు కోట్లు రైతుల అభివద్ధికి కేటాయించడమన్నారు. రైతుల పట్ల తమ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని అన్నదాత సుఖీభవ పథకం తెలియజేస్తోందన్నారు. రైతు రుణమాఫీ కోసం ఇప్పటికే తమ ప్రభుత్వం రూ.24 వేల కోట్లకు పైగా వెచ్చించిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇస్తున్న పెన్షన్లను రూ.2 వేల వరకూ పెంచుతూ నిర్ణయం తీసుకోవడం తమది పేదల ప్రభుత్వం మరోసారి రుజువైందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పింఛన్ కేవలం రూ.200లు ఇస్తే, తాము రూ.2 వేలకు పెంచామన్నారు. నాలుగున్నరేళ్లలో పెన్షన్ల కోసం టీడీపీ ప్రభుత్వం 24,618 కోట్లు ఖర్చు చేస్తే, దాంట్లో కేంద్ర ప్రభుత్వ వాటా కేవలం రూ.1,100 కోట్లేనని తెలిపారు. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. పసువు-కుంకుమ కింద 94 లక్షల డ్వాక్రా మహిళలకు రూ.10 వేల చొప్పున ఉచితంగా అందజేస్తున్నామన్నారు. వైఎస్ హయాంలో రూ.200 కోట్లు, కిరణ్‌కుమార్ రెడ్డి పాలనలో రూ.2 వేలు కోట్లన డ్వాక్రా మహిళలకిస్తే, తమ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో రూ.22 వేల కోట్లను అందజేసిందన్ని ప్రభుత్వ చీఫ్ విప్ రఘునాథ రెడ్డి వెల్లడించారు. బీసీలకు ఫెడరేషన్ల ఏర్పాటు కావడంతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో కొత్త శకం మొదలైందన్నారు. 11 ఫెడరేషన్లకు రూ.3 వేల కోట్లను బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఎం.ఎస్.ఎం.ఇ, విద్యాశాఖ, 24 గంటలూ విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం వేలాది కోట్లు వెచ్చిస్తోందన్నారు. గత నాలుగున్నరేళ్లలో ఒక్క వ్యవసాయానికే రూ.81,554 కోట్లు ఖర్చు చేశామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడితే, తమ ప్రభుత్వ హయాంలో ప్రతి రూపాయి ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి వినియోగించామన్నారు. ఇప్పటి వరకూ రూ.32,843 కోట్లను ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వెచ్చించామన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో ఎస్సీలకు రూ.14,367 కోట్లు, ఎస్టీలకు రూ.5,328 కోట్లు కేటాయించామన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దేశంలో అన్ని రాష్ట్రాల్లో కంటే ఏపీయే ముందంజలో ఉందన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా నవ్యాంధ్రప్రదేశ్ 10.66 శాతం అభివద్ధి రేటు సాధించి, దేశం కంటే ముందుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ పథకాల అమల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడుకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్ చాంద్ బాషా మాట్లాడుతూ అన్ని కులాలకు, మతాలకు, వర్గాలకు ప్రస్తుత బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి గతేడాది కంటే ఈ ఏడాది 18 శాతం అధికంగా కేటాయించడం ఆనందకరమన్నారు.

బ్రాహ్మణ సంక్షేమానికి 100 కోట్లు

ఎ.పి. బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య



విజయవాడ, సూర్య బ్యూరో: ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో బ్రాహ్మణ సంక్షే మానికి 100 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఎ.పి. బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఛైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య వెల్లడించారు. రాష్ట్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో బ్రాహ్మణ సంక్షేమానికి 100 కోట్ల రూపాయలు కేటాయించి నందుకు ముఖ్యమంత్రి 'బ్రాహ్మణ హితైషి' నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక శాఖామంత్రి యనమల రామ కృష్ణుడు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్రలకు హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమ పథకాలు మరింతగా అమలుచేస్తూ బ్రాహ్మణుల వురోభివద్ధికి ఇతోధికంగా కషి చేయడానికి ఊతమిచ్చి మరొకసారి 'బ్రాహ్మణ హితైషి'గా నిరూపించుకున్న చంద్రబాబు నాయుడు పదికాలాల పాటు చల్లగా వుండాలని బ్రాహ్మణ సంక్షేమాన్ని కాంక్షించే 'బ్రాహ్మణ ఆత్మ బంధువు' నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ అన్ని దేవాలయాలలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించాలని బ్రాహ్మణులకు అర్చకులకు విన్నవించారు.

అసెంబ్లీలో రెండు బిల్లులకు ఆమోదం

అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే రెండు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టగా అసెంబ్లీ ఆమోదం తెలిపింది. సింహాచలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ బిల్లుకు, పారిశ్రామిక వివాదాల సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం వ్యవసాయం, అనుబంధ రంగాలపై అసెంబ్లీలో లఘు చర్చను చేపట్టారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చర్చించారు. అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి యనమల రామకష్ణుడు ప్రవేశపెట్టారు. ఏపీ మంత్రి వర్గం సమావేశమై ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదం తెలిపింది.




ఆహార శుద్ధి పరిశ్రమలతో రైతుల ఆదాయం రెట్టింపు

సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డి

అమరావతి, సూర్య బ్యూరో : ఆహార శుద్ధి పరిశ్రమలతో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డి అన్నారు. మంగళవారం సచివాలయంలోని నాలుగవ బ్లాక్ సమావేశ మందిరంలో రాష్ట్రంలో ఫుడ్ పార్కు పనుల పురోగతిపై మంత్రి ఫుడ్ పార్కు యాజమన్యాలు, ఫుడ్ ప్రాసెసింగ్ సిఇఒ వైఎస్ ప్రసాద్, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడం వల్ల రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. అందుకే ముఖ్యమంత్రి ఈ పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి, దీని కోసం ప్రత్యేక పాలసీని తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ రైతుల ఆదాయం రెట్టింపు చేసే ఆహార శుద్ధి పరిశ్రమలకు సబ్సిడీలు ఆలస్యం కాకుండా ఇస్తున్నామన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమలకు రూ.350 కోట్ల సబ్సిడీలు విడుదల చేశామని మంత్రి తెలిపారు. కాబట్టి ఫుడ్ పార్కులను త్వరితగతిన అభివద్ధి చేయాలని, ఏమైనా ఆటంకాలు ఎదురైతే వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తాను చొరవ చూపుతానని మంత్రి హామీ ఇచ్చారు. దీనికి ఫుడ్ పార్కుల యాజమన్యాల నుంచి సహకారం అవసరమని తెలిపారు. ఉత్తర కోస్తాలో జీడిపప్పు యూనిట్లు ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. అందుకే ఈ యూనిట్లు స్థాపించేవారికి 25 శాతం సబ్సిడీ ఇవ్వాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ముఖ్యాంశాలు



- మొత్తం బడ్జెట్ అంచనా రూ. 2,26 లక్షల కోట్లు.
- రెవెన్యూ వ్యయం రూ. 1,80,369.33 కోట్లు.
- రెవెన్యూ మిగులు రూ. 2,099.47 కోట్లు.
- ఆర్థిక లోటు రూ. 32,390.68 కోట్లు.
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నంబర్ వన్ స్థానంలో ఉన్నాం.
- స్వరాష్ట్రంలో మూడో బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషంగా ఉంది.
- ఎన్నో ప్రతికూలతల మధ్య విజయాలు సాధించాం.
- చంద్రబాబు సమర్థ నాయకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యం.
- నేటి తరం మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారు.



- మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట.
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పసుపు-కుంకుమ తెచ్చాం.
- ఈ పథకానికి రూ. 4 వేల కోట్ల కేటాయింపు.
- ముఖ్యమంత్రి యువనేస్తం కింద నిరుద్యోగులకు చేయూత
- నిరుద్యోగ బృతి రూ. 1,000 నుంచి రూ. 2,000కు పెంపు.



- వ్యవసాయ రంగానికి రూ. 12,732.97 కోట్లు
- పశుసంవర్థక, మత్స్య శాఖలకు రూ.2030.87 కోట్లు.
- బీసీ సంక్షేమానికి రూ. 8,242.64 కోట్లు
- పర్యావరణం, అటవీ శాఖలకు రూ.491.93 కోట్లు.



- ఉన్నత విద్యకు రూ. 3,171.63 కోట్లు.
- ప్రాథమిక విద్యకు రూ. 22,783.37 కోట్లు.
- పౌర సరఫరాల శాఖకు రూ. 3,763.42 కోట్లు.
- వైద్య శాఖకు రూ. 10,032.15 కోట్లు.



- హోమ్ శాఖకు రూ. 6,397.94 కోట్లు.
- గృహ నిర్మాణ శాఖకు రూ. 4,079.10 కోట్లు.
- నీటి పారుదల శాఖకు రూ. 16,852.27 కోట్లు.
- పరిశ్రమల శాఖకు రూ. 4,114.92 కోట్లు.



- ఐటీ శాఖకు రూ. 1,006.81 కోట్లు.
- కార్మిక, ఉపాధి శాఖలకు రూ. 1,225.75 కోట్లు.
- న్యాయ శాఖకు రూ. 918.81 కోట్లు.
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.7,979.34 కోట్లు.



- మైనారిటీల సంక్షేమానికి రూ. 1,308.73 కోట్లు.
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ. 35,182.61 కోట్లు.



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, బడ్జెట్‌ప్రతులను తీక్షణంగా చదువుతున్న సిఎం చంద్రబాబు, మంత్రులు పత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమ మహేశ్వరరావు

రైతుల కోసం ఏపీ బడ్జెట్

వివిధ రంగాలకు నిధుల కేటాయింపు



(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి): 2019-20 ఆర్థిక సంవత్సరానికి గాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి యనమల రామకష్ణుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.2.2677.53 కోట్లతో ఈ బడ్జెట్‌ను రూపొందించారు. ఇందులో రైతుల కోసం అన్నదాత సుఖీభవ అనే పథకాన్ని మంత్రి ప్రకటించారు. అన్నదాత సుఖీభవకు రూ. 5 వేల కోట్లు కేటాయించారు. అలాగే పలు కొత్త పథకాలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. రాష్ట్రంలో మొత్తం సంక్షేమ పథకాలకు 65,486 కోట్లను ఖర్చు చేయనుంది.

ఆయా రంగాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులు : వ్యవసాయానికి రూ. 12, 732 కోట్లు, బీసీ వెల్ఫేర్ రూ.8,242, అటవీపర్యావరణానికి రూ. 491 కోట్లు ఉన్నత విద్య- 3,171 కోట్లు, ఇంధన మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ రూ.5,473, సెకండరీ ఎడ్యుకేషన్ రూ. 22,783, పౌరసరఫరాలు- రూ. 3,763 కోట్లు, ఆర్థికశాఖకు రూ. 51, 841 కోట్లు, సాధారణపరిపాలన శాఖకు రూ.1,117, వైద్యారోగ్యశాఖకు రూ. 10,032, హోంశాఖకు రూ.6,397 కోట్లు, గ హనిర్మాణశాఖకు రూ.4079, జలవనరులశాఖకు- రూ. 16,852 కోట్లు, పరిశ్రమలశాఖకు 4,114 కోట్లు, ఐటీకి 1006 కోట్లు, కార్మిక ఉపాధి కల్పనకు 1225 కోట్లు, న్యాయశాఖకు 918 కోట్లు, అసెంబ్లీకి 149 కోట్లు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు 7979 కోట్లు, మైనార్టీ వెల్ఫేర్‌కు రూ. 1308 కోట్లు, ప్లానింగ్‌కు 1403 కోట్లు, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ రూ. 35,182 కోట్లు, రెవెన్యూశాఖకు రూ. 5546 కోట్లు, రియల్ టైమ్ గవర్నెన్స్ 172 కోట్లు, స్కిల్ డెవలప్‌మెంట్ 458 కోట్లు, సోషల్ వెల్ఫేర్‌కు రూ. 6861 కోట్లు, రోడ్లు భవనాలశాఖకు రూ. 5382 కోట్లు, మహిళాశిశు సంక్షేమశాఖకు రూ. 3408 కోట్లు, యువజన క్రీడలు రూ. 1982 కోట్లు చిన్నమధ్యతరహా పరిశ్రమలకు రూ. 400 కోట్లు, డ్రైవర్ సాధికార సంస్థకు రూ. 150 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్‌కు రూ. 50 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ. 1000 కోట్లు, యాంత్రీకరణకు రూ. 300 కోట్లు మత్స్యశాఖ అభివ ద్ధికి రూ. 100 కోట్లు, ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ. 14,367 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 5,385 కోట్లు, బీసీ సబ్‌ప్లాన్ కింద రూ. 16,226 కోట్లు, మైనార్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 1,304 కోట్లు, పసువు- కుంకుమ కింద రూ. 4 వేల కోట్లు, బీసీల కార్పొరేషన్‌కు రూ. 3 వేల కోట్లు, ముఖ్యమంత్రి యువనేస్తానికి రూ. 1200 కోట్లు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ. 1100 కోట్లు, చంద్రన్న బీమాకు రూ. 354 కోట్లు, అన్నా క్యాంటీన్లకు రూ. 300 కోట్లు, చేనేతలకు రూ. 225 కోట్లు, 9,10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి రూ. 156 కోట్లు, చంద్రన్న పెళ్లి కానుక కింద బీసీలకు రూ. 175 కోట్లు, చంద్రన్న పెళ్లి కానుక కింద ఎస్సీలకు రూ. 128 కోట్లు, మైనార్టీలకు దుల్హన్ పథకం కింద రూ. 100 కోట్లు, ఎన్టీఆర్ విదేశీ విద్యకు రూ. 100 కోట్లు, పెన్షన్ కింద వ ద్ధాప్య, వింతంతువులకు రూ. 10,401 కోట్లు కేటాయించారు.

ఏపీ బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఏపీ బడ్జెట్‌ను ఈరోజు శాసనసభలో ప్రవేపెట్టనున్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. బడ్జెట్ సుమారు రూ.2.26లక్షల కోట్ల మేర శాసనసభలో ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు, మండలిలో మంత్రి నారాయణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఓట్ ఆన్ అకౌంట్‌గా ప్రభుత్వం పేర్కొంటున్నా పూర్తి స్థాయి సంసిద్ధతతో, రాష్ట్ర ప్రజానీకాన్ని ఆకట్టుకునేలా బడ్జెట్ ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకాలతో పాటు మరికొన్ని కొత్త వరాలు ఈ బడ్జెట్‌లో ప్రకటించారు. సాగునీటి, వ్యవసాయ రంగాల కేటాయింపులు పెంచనున్నారు. రైతులు, మహిళలు, పేదలు, యువత, నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధామ్యాలుగా ఈ బడ్జెట్‌లో చూపారు. రాజధాని నిర్మాణానికీ పెద్దపీట వేశారు.

వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్

వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ మా ఘనతే : ఎరువులు, విత్తనాలు దొరక్క 2004 నుంచి 2014 వరకు రాష్ట్రంలో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దీంతో దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టపోయారని చెప్పారు. విద్యుత్ సరఫరాను దష్టిలో పెట్టుకుని రాత్రిపూట పొలాలకు వెళ్లిన రైతులు చనిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని చంద్రబాబు వివరించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలపై శాసనసభలో చేపట్టిన లఘుచర్చలో సీఎం మాట్లాడారు. దేశంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టిన ఘనత తెదేపా ప్రభుత్వానిదని చెప్పారు. వ్యవసాయానికి కేటాయింపులే కాకుండా అభివ ద్ధి కూడా చేయగలిగామన్నారు. వ్యవసాయంలో రాష్ట్ర వ ద్ధి 11శాతం ఉండగా.. దేశంలో 2.4శాతం ఉందని చెప్పారు. రైతుల ఆదాయం పెరిగేలా చేశామని, సూక్ష్మసేద్యంలో దేశంలోని తొలి 10 జిల్లాల్లో ఆరు ఏపీలోనే ఉన్నాయన్నారు. రైతులకు కేంద్రం ఇచ్చే సాయం తక్కువగా ఉందని.. ఐదెకరాలలోపు భూమి ఉండాలని షరతులు విధించారని చంద్రబాబు విమర్శించారు. ఫసల్ బీమా పథకంలో కట్టే ప్రీమియంకు వచ్చే బీమా డబ్బుకు చాలా వ్యత్యాసం ఉంటోందన్నారు. కర్నూలులో సీడ్ పార్కును తీసుకొస్తున్నామని, దీని ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుతాయన్నారు.

అన్నదాతా సుఖీభవ తీసుకొస్తున్నాం : వ్యవసాయంలో గణనీయమైన అభివ ద్ధి సాధించామని, త్వరలో అన్నదాతా సుఖీభవ పథకాన్ని కూడా తీసుకొస్తున్నామని సీఎం చెప్పారు. ఉద్యాన రంగంలో తక్కువ ఖర్చుతో ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం సమకూరుతోందన్నారు. ఈ రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, దక్షిణాదిలో పండే పండ్లు, కూరగాయల్లో ఎక్కువ శాతం ఏపీ నుంచే ఉంటున్నాయని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో కోటి ఎకరాల్లో ఉద్యాన పంటలు ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దేశానికి కావాల్సిన ఆక్వా ఉత్పత్తులన్నీ ఏపీ నుంచే అందిస్తున్నామని, రాష్ట్ర రైతుల ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి కావాలని ఆయన ఆకాంక్షించారు.

బడ్జెట్‌లో రైతు 'ఎన్నికల' పథకాలు

- రైతులకోసం అన్నదాత సుఖీభవ
- ఈ పథకం కింద 2019-20 గానూ రూ.5వేల కోట్ల కేటాయింపు
- వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రత్యేక ప్రోత్సాహకం
- వాటికి నిధుల కేటాయింపుల్లో పెంపుదల
- ధరల స్థిరీకరణ నిధికి రూ. 1000 కోట్లు



(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : వచ్చే ఎన్నికల్లో ప్రధాన వర్గాలను ఆకర్షించే రీతిలో ఏపీ సర్కార్ తన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. వచ్చే ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే శక్తివున్న రైతాంగాన్ని ఆకర్షించేలా ఏపీ సర్కార్ తన కొత్త పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు ఇతర సామాజిక వర్గాలకు వలవేసే దిశగా కొత్త పథకాలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టింది. మంగళవారంనాడు ఏపీ శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టారు. రూ.2,26,177.53 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను రూపొందించారు. ఈ సారి బడ్జెట్‌లో వివిధ సామాజిక వర్గాలతోపాటు రాష్ట్రంలో మెజార్టీ ఓట్లు ఉన్న రైతులను ఆకర్షించేలా అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెడుతూ ఈ ఏడాదిలో రూ.5వేల కోట్లు కేటాయించారు. వీటితోపాటు కొత్త పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతూ నిధులను అన్నదాత సుఖీభవకు రూ. 5 వేల కోట్లు కేటాయించారు. ఇలా వ్యవసాయానికి రూ.12, 732 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. వ్యవసాయ అనుభంధ శాఖలకు కూడా ప్రత్యేక నిధులు కూడా కేటాయించారు. వ్యవసాయ మార్కెటింగ్, కో-ఆపరేటివ్‌కు రూ.12,732.97కోట్లు, పాడి పశు సంవర్ధక, మత్స్యశాఖకు రూ.2,030.87కోట్లు, ఆహార శుద్ధి పరిశ్రమలకు రూ.300 కోట్లు, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ రూ.1000 కోట్లు, పశుగ్రాసం అభివృద్ధికి రూ.200 కోట్లు, పశువులపై బీమా కోసం రూ.200కోట్లు కేటాయించారు. అలాగే పలు కొత్త పథకాలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. రాష్ట్రంలో మొత్తం సంక్షేమ పథకాలకు 65,486 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అన్నదాత సుఖీభవకు రూ.5వేల కోట్లు, క్షత్రియ కార్పొరేషన్‌కు రూ.50కోట్లు, హౌస్ సైట్స్ భూ సేకరణకు రూ.500 కోట్లు, ఎమ్.ఎస్.ఎమ్.ఈ. ప్రోత్సాహానికి రూ.400కోట్లు, డ్రైవర్స్ సాధికార సంస్థకు రూ.150 కోట్లు, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.100కోట్లు కేటాయించింది. వీటితో పాటు నిరుద్యోగ భృతిని రూ.2వేలకు పెంచి బడ్జెట్‌లో ప్రతిపాదన చేసింది. వీటితోపాటు నైపుణ్యఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించింది.

ఏపీ బడ్జెట్‌లో నిరుద్యోగులకు శుభవార్త

ముఖ్యమంత్రి యువనేస్తానికి రూ. 1200 కోట్లు



విజయవాడ, మేజర్‌న్యూస్: ఏపీలోని నిరు ద్యోగులకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. నిరుద్యోగ భృతిని పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటిం చింది. ఏపీ అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి యనమల రామకృష్ణుడు నిరుద్యోగ భృతిని రూ.1000 నుంచి రూ.2000లకు పెంచు తున్నట్లు ప్రకటించారు.

జీవీఎల్‌పై సభాహక్కుల కింద చర్యలు తీసుకోవాలి

టీడీపీ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్



అమరావతి, సూర్య ప్రతినిధి: బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావుపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసును టీడీపీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అసెంబ్లీలో ప్రస్తావించారు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జీవీఎల్ తీరును ఎమ్మెల్యే తప్పు బట్టారు. జీవీఎల్‌పై సభాహక్కుల ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రావణ్ వినతి చేశారు.

చంద్రబాబును కలిసిన ప్రసాద్ బిదప్ప

అమరావతి, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబును కర్ణాటక వాసి, ప్రసాద్ బిదప్ప అసోసియేట్స్ వ్యవస్థాపకుడు ప్రసాద్ బిదప్ప కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బిదప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఖాదీ, చేనేత వస్త్రాలకు ప్రపంచంలో మంచి ఆదరణ ఉందని, తమకు అవకాశం ఇస్తే మూడేళ్లలోనే ఆప్కో, చేనేత పరిశ్రమకె 400 శాతం టర్నోవర్ అని అన్నారు. లక్షల విలువైన అద్భుత చీరలను తయారు చేసే సజన ఆంధ్రప్రదేశ్ నేతకార్మికులకు ఉందన్నారు. ప్రాంతాల వారీగా చేనేత క్లస్టర్లున్నాయి. వాటిని ప్రమోట్ చేయాలన్నారు. అంతర్జాతీయంగా ఈ బ్రాండ్ల లకు పేరు వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో చేనేత కళాకారులకు వ త్తి నైపుణ్యాతో శిక్షణ ఇవ్వాలని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేత మాస్టర్ వీవర్స్‌ను ప్రపంచ స్థాయికి ప్రమోట్ చేస్తానని ప్రసాద్ బిదప్ప తెలిపారు. రాష్ట్ర చేనేత, ఖాదీ పరిశ్రమలకు, ఆప్కోకు ప్రత్యక్ష లాభాలు వున్నాయని, తగిన ప్రతిపాదనలతో రావాలని, తప్పక పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దివ్యాం గుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అన్నారు. అంగవైకల్యంతోపోటీ ప్రపం చంలో జీవనం సాగిస్తున్న దివ్యాం గులకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 3,016 పింఛన్ అందజేస్తారన్న విషయాన్ని అందరూ గుర్తించుకో వాల న్నారు. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ సంస్థ సీఎస్ఆర్ నిధుల కింద మంగళవారం మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా కేంద్రంలో దివ్యాం గులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీష్‌రెడి ప్రసంగిస్తూ ప్రభుత్వంతో పాటు ఆర్ఈసీ వంటి సంస్థలు సామాజిక బాధ్యత కింద దివ్యాంగులకు అందిస్తున్న ఉపకరణాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. సామాజిక బాధ్యతగా ఈ తరహా సంస్థలు వికలాంగులను ఆదుకునేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

ఇదిగో ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధి పనులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తన ఐదేళ్ల పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులు, సాధించిన విజయాలను ప్రజల ముందుంచారు. రాష్ట్రంలో 2014కు ముందు కాంగ్రెస్ ఎంపీల హయాంలో జరిగిన పనులను, 2014-2019 మధ్య తన పదవీకాలంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధిని పోల్చుతూ ఎంపీ తన ట్విట్టర్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఎయిమ్స్ ఆస్పత్రి రాక, కేంద్రీయ విద్యాలయ స్థాపన, పాస్‌పోర్టు సేవా కేంద్రం నెలకొల్పడం, సైనిక్ స్కూల్ ఏర్పాటు, జాతీయ రహదారులు, యాదాద్రి ఆలయ అభివృద్ధి, ఎంఎంటీఎస్ రైలు మంజూరు ఇలా తన పదవీకాలంలో జరిగిన పలు అభివృద్ధి పనులంటూ బూర నర్సయ్య గౌడ్ వివరించారు.

సవరణ
తెలంగాణ ప్రభుత్వం,
ఫారం - సి
తేది: 29.01.2019

తెలంగాణ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ, ఖమ్మం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.159/2018-19 తేది: 30-01-2019
కూసుమంచి (M), చౌటపల్లి (గ్రా)లో అంతర్గత CC రోడ్లు, సైడ్ డ్రైయిన్ల నిర్మాణం కొరకు సమోదిత కాంట్రాక్టర్ల నుండి (G.O. MS. No.66, I & CAD (Reforms) శాఖ, తేది: 20-04-2015 ప్రకారం అర్హత పరిగణించబడుతుంది) ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ECV: రూ. 32.00 లక్షలు. టెండరు నిబంధనలు, SBD & షెడ్యూల్ 07-02-2019 నుండి e-మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in/ login. html లో లభిస్తాయి. టెండరు ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేది: 18-02-2019. తదుపరి వివరాలకు: https://tender.telangana.gov.in/ login.html.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, PR సర్కిల్, ఖమ్మం.
DIPR RO No.2754-DP/CL/Advt/1/2018-19, Dt: 5/2/2019

సంపాదకీయం

editpage@suryaa.com

టాయిలెట్ కోసం బస్సు ఆపలేదని దూకేసిన మహిళ!

- తమిళనాడులోని విరుద్ నగర్ జిల్లాలో ఘటన
- బస్సును ఆపాలని వేడుకున్నా వినని డ్రైవర్, కండక్టర్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

విదుర్‌నగర్ (తమిళనాడు) : తను చాలా అత్యవసరంగా టాయిలెట్ కు వెళ్లాలని, బస్సును వెంటనే ఆపాలని ఓ మహిళ ఎంత వేడుకున్నా డ్రైవర్ ఆపకపోవడంతో, బస్సులో నుంచి దూకిన ఆమె తీవ్ర గాయాలపాలైంది. ఈ ఘటన తమిళనాడులోని విరుద్ నగర్ జిల్లాలో జరిగింది. ఇడయాన్ కుళం ప్రాంతానికి చెందిన పాండియమ్మాళ్ అనే మహిళ, ఆండిపట్టి నుంచి శ్రీవిల్లి పుత్తూర్ కు బయలుదేరిన బస్సులో ఎక్కింది. మార్గమధ్యంలో ఆమె అత్యవసరంగా మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వచ్చింది. బస్సును ఒక్క నిమిషం ఆపాలని ఆమె డ్రైవర్ ను, కండక్టర్ ను ప్రాధేయపడినా వారు వినిపించుకోలేదు. దీంతో ఆమె బస్సు నుంచి దూకేసింది. దాంతో గాయాలపాలు కావడంతో తొలుత విల్లివుత్తూర్ ప్రభుత్వాసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స కోసం మధురై రాజాజీ ఆసుపత్రికి ఆమెను తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వంగభూమిలో 'శారద' ప్రకంపనలు

పశ్చిమ బెంగాల్ లో చోటు చేసుకున్న శారద కుంభకోణం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను విచారించేందుకు సీబీఐ అధికారులు వెళ్లారు. అయితే వారిని పశ్చిమబెంగాల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో రాత్రికి రాత్రే కేంద్రానికి వ్యతిరేకంగా మమత ధర్నాకు దిగారు. భోజనం మానివేసి, రాత్రంతా నిద్ర పోకుండా దీక్ష కొనసాగించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ శ్రేణులు దీక్షాస్థలికి చేరుకున్నాయి. దీంతో కోల్‌కతా ఉద్రిక్తంగా మారింది. మమతకు మద్దతుగా వారంతా నినాదాలు చేశారు. దీక్ష చేస్తున్న మమతా బెనర్జీకి దేశంలోని పలు ప్రతిపక్ష పార్టీలు మద్దతు పలికాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ తదితరులు సైతం మమతకు మద్దతు ప్రకటించారు. దేశాన్ని, దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించేంతవరకు తాను చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కొనసాగుతుందని మమత ప్రకటించారు. అయితే సీబీఐ కూడా తదుపరి కార్యాచరణ ప్రారంభించింది. తమ అధికారులను అడ్డుకోవడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మొత్తంగా, ఈ వ్యవహారం కేంద్రం, పశ్చిమబెంగాల్ మధ్య ఘర్షణను మరింత తీవ్రం చేసింది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన తీసుకొచ్చేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని మమత ఆరోపించారు. శారద కుంభకోణంలో విచారణకు సహకరించాలని కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను ఆదేశించాలని కోరుతూ సీబీఐ సుప్రీంను ఆశ్రయించింది. సీబీఐకి రాజీవ్ కుమార్ సహకరించేలా, అన్ని ఆధారాలను సమర్పించేలా ఆదేశాలను జారీ చేయాలని సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టును కోరారు. సీబీఐ అధికారులను కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేయడం, అక్రమంగా అదుపులో ఉంచడానికి సంబంధించిన ఆధారాలనూ ఆయన కోర్టుకు నివేదించారు. దీనిపై సత్వరం విచారణ జరపాలని కోరారు. సీబీఐ అభ్యర్థనలను విన్న అనంతరం సీజేఐ రంజన్ గొగోయ్ విచారణకు స్వీకరిస్తామని తెలిపారు. కాగా ఈ వివరాలు తెలుసుకున్న రాజ్‌నాథ్ సింగ్ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ చర్యలు, మమత ధర్నా నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ కేశరినాథ్ త్రిపాఠీ కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన ఆయన పరిస్థితులను రాజ్‌నాథ్‌కు నివేదించారు. ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు రాజ్‌భవన్‌కు వచ్చి తనను కలవాలంటూ చీఫ్ సెక్రటరీ, డీజీపీ, హోం సెక్రటరీలను గవర్నర్ త్రిపాఠీ ఆదేశించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇదిలావుండగా "రాజీవ్ కుమార్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాధారాలున్నాయి. ఆయన సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నాలూ చేశారు" అని సీబీఐ ఇంటెరిమ్ డైరెక్టర్ నాగేశ్వరరావు ఒక వార్తాసంస్థకు తెలిపారు. కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఇంటి వద్దకు సుమారు 40 మంది సీబీఐ అధికారులు వెళ్లారు. దీంతో కోల్‌కతా పోలీసులు కూడా అక్కడకు హుటాహుటిన అక్కడకు చేరుకుని వారిని అడ్డుకున్నారు. కొందరు సీబీఐ అధికారులను కోల్‌కతా పోలీసులు షేక్‌స్పియర్ సరానీ పోలీస్ ఠాణాకు తీసుకెళ్లారు. ఇంతలో సీబీఐకి చెందిన మరింత మంది అధికారులు, సిబ్బంది అక్కడకు చేరుకోవడం, వారిలోనూ మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకెళ్లడం తో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అయితే, సీబీఐ అధికారులను ప్రశ్నించి వదిలేశామని కోల్‌కతా పోలీస్ జాయింట్ కమిషనర్ ప్రవీణ్ త్రిపాఠీ చెప్పారు. ఇదిలావుండగా కోల్‌కతా సీపీ రాజీవ్ కుమార్ వ్యవహారంపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టు అని బీజేపీ పేర్కొంది. సీబీఐకి ఇది నైతిక విజయమని అభివర్ణించింది. శారదా చిట్‌ఫండ్ కుంభకోణం కేసులో కోల్‌కతా సీపీ రాజీవ్ కుమార్ సీబీఐ ముందు విచారణకు హాజరు కావాలంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. అయితే ఆయనను అరెస్టు చేయడం సహా ఎలాంటి బలవంతపు చర్యలకు దిగరాదని స్పష్టం చేసింది. ఈ కేసులో సీబీఐకి సీపీ పూర్తిగా సహకరించాలని భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ స్పందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు. సీబీఐకి నైతిక విజయం. పోలీస్ కమిషనర్ సహా చట్టానికి ఎవరూ అతీతులు కారని ఈ తీర్పుతో మరోమారు స్పష్టమైందని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్లో విచారణకు వాతావరణం అనుకూలించవపోవడం వల్లే మేఘాలయలోని షిల్లాంగ్‌లో ఆయనను విచారించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. చిట్ ఫండ్ కుంభకోణం కేసులో సీపీ రాజీవ్ కుమార్‌ను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లడంతో స్థానిక పోలీసులు వారిని అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఎలాంటి వారెంటూ లేకుండా 40 మంది సీబీఐ అధికారులు రావడంతో పశ్చిమ బెంగాల్ పోలీసులు, సీబీఐ అధికారుల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. సీబీఐ విషయంలో కేంద్రంతో మమతా బెనర్జీ చేస్తున్న పోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో తాత్కాలికంగా తెరపడినప్పటికీ ముమ్ముందు ఆమె ఏ విధంగా ముందుకు సాగుతుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. అయితే కేంద్రంతో పోరాడే విషయంలో ఆమె ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు సలహాలు, వ్యూహాలతో ముందుకు సాగుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఆయనసూచనలు తీసుకుంటున్న మమతా తాజా పరిణామాల నేపథ్యంలో ఏ విధంగా ముందుకు సాగాలనే దానిపై చంద్రబాబుతో కీలక సమాలోచనలు జరపబోతున్నట్టు తెలుస్తోంది. విపక్షాలన్నీ కలిస్తే. కాంగ్రెస్ కూడా తమతో కలిసి రాకతప్పని పరిస్థితి ఉంటుందన్నది మమతా బెనర్జీ, చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆడపిల్ల పుట్టుకే ప్రశ్నార్థకమా?

జనాభాలో ప్రతి వెయ్యి మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలిపేదే లింగ నిష్పత్తి. ఒక సమాజంలో, ఒక నిర్దిష్ట కాలంలో సమానత్వం ఎంత ఉందో తెలుసుకోవడానికి ముఖ్యమైన సామాజిక సూచికగా లింగ నిష్పత్తి ఉపయోగపడుతుంది. భారతదేశంలో పురుషుల కంటే ఎప్పుడూ స్త్రీల సంఖ్య తక్కువగానే ఉంది. ఇటీవల విడుదల చేసిన సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్లో బాలబాలికల నిష్పత్తిలో అంతులేని అంతరం ఉన్నట్లు తెలుస్తోంది. 2007 నుంచి 2016 కి ఆంధ్రప్రదేశ్ బాలబాలికల నిష్పత్తి దేశంలోకెల్లా అత్యంత దారుణంగా పడిపోవడం సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోంది. ఆంధ్రప్రదేశ్లో బాలబాలికల నిష్పత్తి 2007 నుంచి 2016 కి 168 పాయింట్లు పడిపోయి ప్రతి వెయ్యి మంది మగ పిల్లలకు కేవలం 806 మంది మాత్రమే ఆడపిల్లలు ఉన్నట్లు తెలుస్తుంది. 2007లో 974 మంది ఆడపిల్లలంటే ఆ సంఖ్య తీవ్రంగా పడిపోవడం ఆందోళన కలిగించే విషయం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత బాలబాలికల నిష్పత్తి ప్రతి వెయ్యి మంది బాలురకు 954 మంది బాలికలు ఉంటే, 2016 నాటికి 73 పాయింట్లు పడిపోయి బాలికల సంఖ్య మరింత క్షీణించి 881 చేరింది. ఈ స్త్రీ పురుష నిష్పత్తి లేదా లింగ నిష్పత్తి నేడు ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే ఈ నిష్పత్తిని బట్టి స్త్రీల పట్ల వివక్షత ఎంత తీవ్రంగా ఉందో వెల్లడవుతోంది. బాలికలకు విద్య, అభివృద్ధిలో సమాన అవకాశాలు లభించడం లేదు. అత్యంత మౌలికమైన పోషకాహారం, శిశు సంరక్షణ, వైద్యం వంటి వాటిల్లో కూడా స్త్రీలు వివక్షకు గురవుతున్నారు. అంటే మగ పిల్లలకు ఇవి అందినంతగా ఆడపిల్లల అందడం లేదు. ఒకే కుటుంబంలోనే ఇలా జరుగుతున్నది. ఇటువంటి వివక్షత అన్నిసార్లు బయటకి కనబడడం లేదు. వివక్షత ఉందని తెలిసినా ఎవరు ఒప్పుకోరు. అయితే మొత్తం జనాభాలో ఈ వివక్షత జరుగుతుందని కొన్ని సూచికల ద్వారా అర్థం అవుతుంది. ఒకే పరిస్థితులు ఉంటే మగపిల్లల కన్నా ఆడపిల్లలు ఎక్కువగా మనగలుగుతారని వైద్య పరిశోధనలు చెబుతున్నాయి. అంటే వివక్షత లేకపోతే మగపిల్లల కంటే ఆడపిల్ల సంఖ్య ఎక్కువ గాని లేదా సమానంగా గాని ఉండాలి.

వాసిలి సురేష్ – 9494615360

రోజు రోజుకూ పడిపోతున్న మోడీ గ్రాఫ్



ఇలపావులూరి మురళీ మోహన రావు
సీనియర్ రాజకీయ విశ్లేషకులు

సంపూర్ణ ఆధిక్యత తో ప్రభుత్వాన్ని ఏర్పరచిన తొలి కాంగ్రెసేతర పార్టీగా నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ భారతదేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోతుంది అనేది అంగీకరించాల్సిన వాస్తవం. 1984 సంవత్సరం తరువాత ఒక సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు నానాటికి మసకబారుతున్న నరేంద్ర మోడీ ప్రాభవం

2014 వరకూ సాధ్యం కాలేదు. అప్పటివరకూ గుజరాత్ లో తప్ప మిగిలిన రాష్ట్రాలలో అంతగా ఇమేజ్ లేనట్టి మోడీ యొక్క ప్రభంజనం ఎలా సాధ్యం అయింది? మిస్టర్ క్లీన్ గా పేరు తెచ్చుకున్న నితీష్ కుమార్ ను అధిగమించి మోడీ ఎలా దూసుకెళ్లారు? మోడీని భారతదేశం మొత్తం ఎందుకు నమ్మింది? స్థూలంగా చూస్తే కొన్ని కారణాలను మనం విశ్లేషించుకోవచ్చు. మోడీ వాగ్ధాటి ఒకటి కాగా, మోడీ ఈ దేశానికి ఇచ్చిన హామీలు ప్రజలను సమ్మోహితులను చేశాయి. ముఖ్యంగా యూపీఏ ప్రభుత్వం లక్షల కోట్ల కుంభకోణాలకు పాల్పడిందని, తాను అధికారంలోకి రాగానే అందరి మీద విచారణ జరిపించి జైళ్లలో పడేయిస్తానని మోడీ నమ్మబలికారు. అలాగే, విదేశాల్లో నల్లకుబేరులు దాచుకున్న లక్షల కోట్ల రూపాయలను వెనక్కు తెచ్చి ఒక్కొక్క పౌరుడి ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు వేస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ కు ఎన్నిక అయిన సభ్యులలో అవినీతి పరులను ఏడాదిలోగా జైలుకు పంపిస్తానని వాగ్దానం చేసారు. ఇక ఆంధ్రప్రదేశ్ వ్యవహారానికి వస్తే, తిరుపతిలో జరిగిన ఎన్నికల సభలో ఆంధ్రప్రదేశ్ కు పదేళ్ళపాటు ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన హామీలన్నింటిని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ను ప్రశంసించారు. ఇలాంటి వాగ్దానాలు అనేకం మోడీ పట్ల ప్రజలలో మోజును విపరీతంగా పెంచాయి.



ఎవ్వరూ ఊహించని విధంగా బీజేపీ అధికారానికి కావాల్సిన స్థానాలకంటే పదిసీట్లు ఎక్కువ సాధించింది. ఆ విధంగా మోడీ బీజేపీ లో ఒక హీరో వర్షిప్ తెచ్చుకున్నారు. మోడీకి పదిహేనేళ్లపాటు ఎదురే లేదని అనిపించింది. కానీ, ఆ తరువాత జరిగిన అనేక పరిణామాలు మోడీ మీద ప్రజలు పెట్టుకున్న భ్రమలు పటాపంచలు కావడానికి దోహదం చేశాయి.

కాంగ్రెస్ హయాంలో జరిగాయని చెప్పబడుతున్న కుంభకోణాలపై విచారణ ఊసే లేదు. లక్షలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేసారని చెప్పబడుతున్న మాజీ మంత్రులు అందరూ స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఒక్కరిపై కూడా విచారణ జరగలేదు. కొంతలో కొంత కాంగ్రెస్ ప్రభుత్వమే నయం అనిపించేలా మన్మోహన్ పాలనలో కాంగ్రెస్ మంత్రుల మీద కేసులు పెట్టారు. సురేష్ కల్మాడీ, కనిమొళి లాంటి నాయకులను జైళ్లలో పెట్టారు. సిబిఐ విచారణకు ఆదేశించారు.

ఇక లక్షలకోట్ల దోపిడీ జరిగిందని చెప్పబడుతున్న బొగ్గు కుంభకోణం, 2 జి స్పెక్ట్రమ్ కుంభకోణాలను విచారించిన న్యాయస్థానం అదంతా ఊహాజనితమని, ఆ కుంభకోణమే ఒక పెద్ద కల్పన అని కేసును కొట్టేసింది. దీన్ని బట్టి చూస్తే కుంభకోణాలు అనే ఒక నకిలీ ఆయుధాన్ని చేబూని, మీడియాతో విస్తృతంగా ప్రచారం చేయించి ఎన్నికల్లో బీజేపీ లాభపడ్డదేమో అన్న సందేహం కలుగుతున్నది. విచిత్రం ఏమిటంటే, పలు కుంభకోణాలను కాంగ్రెస్ కు అంటగట్టిన మోడీయే రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలులో ముప్ఫయ్‌ఆరువేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారని మోడీమీదనే ఆరోపణలు వెల్లువెత్తాయి! దీన్ని ధ్రువపరచలేము కానీ, మోడీ మీద ఈ మచ్చ జీవితకాలం నిలవడం గ్యారంటీ. ఇప్పుడు అధికారంలో ఉన్నారు కాబట్టి మోడీ మీద విచారణలు జరగకపోవచ్చు కానీ, రేపో ఎల్లుండో బీజేపీ అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ గద్దె ఎక్కితే, మోడీ మీద విచారణ జరిగే అవకాశం ఉన్నదని చెప్పవచ్చు.

ఇక మోడీ చేపట్టిన అనేక ఆర్ధిక సంస్కరణలు వికటించాయి. వాటిలో ముఖ్యమైనది పెద్దనోట్ల రద్దు. ఒకవంక కేబినెట్ సమావేశం జరుగుతుండగానే, మధ్యలో దూరదర్శన్ కేంద్రానికి వెళ్లి, 500 , 1000 రూపాయల నోట్లు మరో నాలుగు గంటల్లో చిత్తుకాగితాలతో సమానం అని ప్రకటించడం మోడీ నియంతృత్వ స్వభావానికి నిదర్శనంగానే భావించాల్సి వస్తుంది. నల్లధనాన్ని అరికట్టడం, ఉగ్రవాదాన్ని నియంత్రించడం కారణాలుగా చెప్పినప్పటికీ, మళ్ళీ తరువాత అయిదువందల రూపాయల నోట్లతో పాటు రెండువేల రూపాయల నోట్లను కూడా ముద్రించడంతో, మోడీ చెప్పిన కారణాలు సమంజసంగా అనిపించలేదు. హఠాత్తుగా పెద్దనోట్లను రద్దు చెయ్యడంతో తమవద్ద ఉన్న నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్స్ చెయ్యడానికి ప్రజలు అష్టకష్టాలు అనుభవించారు. ఏటీఎం లు ఖాళీ డబ్బాలుగా మారిపోయాయి. తమ డబ్బు తాము తీసుకోవడానికి రోజులతరబడి బ్యాంకులముందు పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఈ క్రమంలో సుమారు ఎనభై మంది మరణించారని వార్తలు వచ్చాయి. చిరువ్యాపారులు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. భూవ్యాపారం కుదేలు అయింది. నోట్ల రద్దుతో అల్లల్లాడిపోయిన జనానికి జీఎస్టీ రూపంలో మరో బాంబును పేల్చారు మోడీ. ఈ దెబ్బకు కొన్ని పరిశ్రమలు దెబ్బతినిపోయాయి. బ్యాంకింగ్ రంగం అతలాకుతలమై పోయింది. ప్రస్తుత సమయానికి భారతదేశం యొక్క అప్పులు ఎనభై లక్షల కోట్ల రూపాయలకు చేరాయి అంటున్నారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గినా, మనదేశంలో ఇంధనం ధరలు మాత్రం అదుపులోకి రాలేదు. బ్యాంకులకు వేలకోట్ల రూపాయలను ఎగవేసిన వారు దర్జాగా దేశాన్ని విడిచి పారిపోయారు. నల్లధనం ఎక్కడున్నదో తెలియదు. ఉగ్రవాదం అంతం కాలేదు. ఏ విధంగా పరిశీలించినప్పటికీ, మోడీ నాలుగున్నరేళ్ల పాలనలో విజయలకన్నా, వైఫల్యాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మూడు ప్రధాన రాష్ట్రాల్లో బీజేపీ అధికారాన్ని కోల్పోయింది. అధికారాన్ని పోగొట్టుకున్నప్పటికీ, ఓట్లసంఖ్య పెద్దగా పడిపోలేదు. ఈ అంశం ఒక్కటే రాబోయే ఎన్నికల్లో బీజేపీ పట్ల కొద్దిగా ఆశలను మిగుల్చు తున్నది. అయితే గత ఎన్నికల్లో మాదిరిగా పూర్తి మెజారిటీతో బీజేపీ అధికారం చేప దుతుందన్న నమ్మకం మాత్రం సన్నగిల్లుతున్నది.

రైతులకు కొంతమేర ఊరట! అయితే?

–తిప్పినేని రామదాసప్పనాయుడు
99898 18212


కేంద్రప్రభుత్వం తాజాగా ప్రకటించిన తాత్కాలిక బడ్జెట్‌లో రైతులకు 6 వేల రూపాయలు 3 విడతలుగా చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడం పట్ల దేశవ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. మొత్తం మీద కేంద్ర ప్రభుత్వ సహాయం రైతులకు ఎంతో కొంత ఊరట కలిగించనున్నది. ఈ మధ్య కాలంలో ఇపడు కొన్ని రాష్ట్రాల ప్రభుత్వా లు ఒక్క రాష్ట్రాన్ని చూసి మరొక రాష్ట్రం అన్నట్లుగా పోటీ పడి రైతులకు రాయితీలు, ఆర్థిక సహకారాలు అందించడంలో దూసుకెళుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన 'పీ.ఎం. కిసాన్' పథకాన్ని కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఇతర రాజకీయ పక్షాలు ఎన్నికల గారడీగా విమర్శి స్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వ మైతే..... ఏకంగా మా రైతు బంధు పథకాన్ని కాపీకొట్టారని ఎద్దేవా చేస్తున్నది. గతంలో అనేక సంద ర్భాలలో అటు కేంద్ర ప్రభుత్వ పాలకులు, ఇటు అనేక రాష్ట్రాల ప్రభుత్వాల పాలకు లు రైతులకు సమయానుకూ లంగా రాయితీల రూపంలో కొన్ని పథకాలు, నేరుగా సహాయం చేస్తూ మరి కొన్ని పథకాలు తీసు కొచ్చారు. స్వతంత్ర భారత దేశ మొదటి ప్రధాని నెహ్రూ తాను దీర్ఘకాలిక వ్యూహంతో ఏర్పాటు చేసిన పంచవర్ష ప్రణాళికల లక్ష్యంలో మొదటి పంచవర్ష ప్రణాళి క కాలాన్ని పూర్తిగా వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతాంగ శ్రేయస్సు కు కేటాయించారు. లాల్ బహదూర్ శాస్త్రి ఏకంగా 'జై జవాన్ జైకిసాన్' అనే నినాదాన్ని దేశ వ్యాప్తంగా హోరెత్తించారు. విశ్వనాథ ప్రతాప్ సింగ్ 1989 ఎన్నికల సమయంలో తన జనతాదళ్ పార్టీ మ్యానిఫెస్టోలో తాను అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల బాకీలు 10 వేల వరకు రద్దు చేస్తానని ప్రకటించారు. అన్నట్లుగానే అతడు ప్రధానిగా కొనసాగిన కేవలం ఏడాదిన్నర కాలంలో ఆ హామీని నెరవేర్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001-2003 మధ్య వరసగా వచ్చిన కరువుల నేపథ్యంలో అరకొర కరెంట్‌తో.... మరియు తగిన గిట్టుబాటు ధర లేక ఇంకా.... ఇతరత్రా కారణాలతో అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అప్పట్లో కరెంట్ బాకీలను వసూలు చేయడానికి అధికారులు రైతులపై నాన్ బెయిలబుల్ కేసులతో వేధించిన సందర్భాలు కూడా వున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకునిగా వున్న వై.ఎస్.రాజశేఖర రెడ్డి తాము అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రకటించడమే కాకుండా పెండింగ్ విద్యుత్ బిల్లులు రద్దు చేస్తామని కూడా హామీ ఇచ్చారు. అన్నట్లుగానే 2004లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీని నెరవేర్చారు. ప్రభుత్వ బ్యాంకులలో రైతుల బాకీలనే కాకుండా ప్రైవేట్ వ్యక్తుల దగ్గర తీసుకున్న బాకీలు కూడా అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు రైతులను వేధించకుండా మామూలుగా సాదా సీదా తరహాలో వసూలు చేయాలని ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చారు. 2009 ఎన్నికల ముందర అప్పటి యూపీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా సరాసరిన 10 వేల వరకు రైతుల బాకీలను రద్దు చేసింది. సకాలంలో రైతులు బ్యాంకులకు చెల్లించిన రైతుల జాబితాలను సేకరించి వారి అకౌంట్లలోకి నేరుగా 4 వేల నుంచి 5 వేల వరకు డిపాజిట్ చేసింది. ఈ ప్రభావం రెండోసారి యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చాలా ఉపయోగపడింది. ఇదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తరువాత రెండు తెలుగు రాష్ట్రాలలో 2014 ఎన్నికల సమయంలో ఇటు టీఆర్ఎస్ పార్టీ, అటు తెలుగుదేశం పార్టీ వారి పార్టీల మ్యానిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల రుణాలను రద్దుచేస్తామని ప్రకటించారు.

ఒక్కసారిగా కాకుండా మూడు సంవత్సరాల కాల పరిమితితో విడతల వారీగా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు రైతుల ఋణాలను చాలా వరకు రద్దు చేశారు. ఏకంగా టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం సరిగ్గా ఏడాది కిందట ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతుబంధు పథకం పేరుతో ప్రతి రైతుకు ఎకరానికి 8 వేల ప్రకారం ఏడాదిలో రెండు విడతలుగా చెల్లించేలా కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. అన్నట్లుగా ఊరు, వాడా అదిరేవిధంగా జాతరలాగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ రైతు బంధు పథకం ద్వారానే కేసీఆర్ మరోసారి అధికారంలోకి రాగలిగారని దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మైంది.. ఇదే సమయంలో సన్న, చిన్న కారు రైతులకు, కౌలు రైతులకు మాత్రమే ఈ సహాయం చేస్తే బాగుంటుందని అనేక మంది సూచించినప్పటికీ కే.సీ.ఆర్. పట్టించుకోకుండా కౌలు రైతు లను దూరంగా పెట్టి అన్ని వర్గాల రైతుల కు పంపిణీ చేశారు. చివరకు ఎన్.ఆర్.ఐ. లకు కూడా అందు కున్నారు. ఇది మరీ అతిగా పంపిణీ జరిగిందనే విమర్శలు వచ్చినప్ప టికీ కే.సీ.ఆర్. మాత్రం రాజకీ యం గా బాహుబలి లాగా మారిపోయారు. ఇదే తరహా పథకాన్ని పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కూడా తీసుకొచ్చారని ప్రచారమాధ్యమా లలో ప్రచారమవుతోంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా మరోసారి ఈ తరహా పథకాన్ని ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తీసుకొచ్చిందని చెబుతు న్నారు. అయితే.... ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌలు రైతులను కూడా గుర్తించారని సమాచారం అందింది.



ప్రస్తుతం తాజాగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రైతులకు వర్తించేలా తెచ్చిన పీఎం కిసాన్ పథకంలో 5 ఎకరాలలోపున్న రైతులకు మాత్రమే వర్తించేలా నిబంధనలు పెట్టారు. ఇది చాలా వరకు శుభపరిణామమేనని చెప్పవచ్చు. ఏది ఏమైనా నేడు మొత్తం దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు రైతుల చుట్టూ తిరుగుతుండడం ఈ మధ్య కాలంలో రైతులలో వచ్చిన చైతన్యమేనని చెప్పవచ్చు. రైతులకు మూసర, సహాయం అంటూ ఇచ్చుకుంటూ పోవడం కన్నా రైతులను స్వయం ఉత్పాదక శక్తులుగా మార్చడానికి అవకాశాలు లేవా...? అని అనేక మంది విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి దళారీ వ్యవస్థను దూరం చేసి రైతులకు కావలసిన ఎరువులు, ఇతరత్రా పనిముట్లు సరైన విధంగా సమకూర్చి రైతులు ఎదుర్కొనే ప్రతికూల పరిస్థితులను ప్రకృతిపరమైన సమస్యలను దూరం చేస్తే ఈ విధంగా చెల్లింపు... పరిహారం... అనే వాటికి దూరం చేసి వారిని పేరాశవాదులుగా మార్చకుండా ఆత్మగౌరవం కలిగిన రైతన్నలుగా జీవించేలా తీర్చిదిద్దాలని మెజార్టీ ప్రజల అభిప్రాయం.

అడవిలో వికసించిన 'పద్మం'



గుమ్మడి లక్ష్మీనారాయణ
సెల్ : 7989134271

గణతంత్ర దినోత్సవం రోజున కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2019 సంవ త్సరపు పద్మశ్రీ పురస్కా రాల లో అడవుల పరిరక్షణ కోసం కృషి చేసిన ఆదివాసీ పర్యావరణ ఉద్య మకారిణి జమున తుడుకు 'పద్మశ్రీ' వరించడం అంటే అడవిలో ఒక పద్మం వికసించిందని చెప్పవచ్చు. ఈ సంవ త్సరం పద్మ పురస్కారాలు పొందిన 13 మంది మహిళలలో ఆదివాసి కి చెందిన జమున తుడు ఒకరు. జన్మాంతం ప్రకృతిని ప్రేమించే ఆమెకు అడ వంటే ఆరోప్రాణం. "జార్ఖండ్ లేడి టార్జాన్" గా పేరొందిన జమునతుడు. అడవులను అక్ర మంగా నరికి రవాణా చేసే ముఠాలు, దుండగులపై దాడి చేసి, అడవులను నరకకుండా అడ్డుపడి పర్యావరణాన్ని పరి రక్షించే ఆమె సాహసం గొప్పది. ఆమె ఒంటరిగా పోరాడ కుండా రక్షణ దళాలను ఏర్పాటు చేసి సామూహిక ఉద్యమాన్ని నడిపించింది. టింబర్ మాఫియాను అడ్డుకున్నందుకుగాను దేశంలోనే నాలుగవ అత్యున్నత పౌరసన్మానం అవార్డును అందుకు న్నారు.

జమున తుడు పుట్టింది ఒడిషాలోనైనా పెళ్లైన తరువాత జార్ఖండ్ రాష్ట్రంలోని ఈస్ట్ సింగ్బమ్ జిల్లా ముతుర్ ఖామ్ గ్రామంలో స్థిరపడింది. అడవులను రక్షించడం పర్యావరణలో ఒక భాగమని గ్రహించిన ఆమె సుమారు 300 దాకా మహిళా గ్రూపులను తయారు చేసి అడవులను సంరక్షిస్తోంది. ఒక్కో గ్రూపులో 30 మంది చొప్పున మహిళలుంటారు. ఆ టీముల్ని మూడు విభాగాలుగా ఏర్పడి బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలలో వారు బాణాలు, కర్రలు పట్టుకుని అడవికి కాపలా కాస్తున్నారు. ఆ మహిళల్లోని ధైర్యసాహసాలను గుర్తించిన టింబర్ మాఫియా దొంగలు తోకముడవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



జమున తుడు పుట్టింది గిరిజన ఏజెన్సీ గ్రామమైన అడవుల వలన కలిగే లాభాలేమిటో తెలుసుకుంది. ముతుర్‌ఖామ్ గ్రామ పరిసర అడవుల్లో కలపను అక్రమంగా తరలించే దారుణాలను కళ్లారా చూసిన ఆమె అడవులను అంతరించిపోకుండా చూడాల్సిన బాధ్యతను తను భుజాలపై వేసుకున్నారు. ఆడపిల్ల పుడితే పెద్దనిమిది చెట్లు, పెళ్లయిన నాటికి పది చెట్లను నాటాలనే పద్ధతిని అమలులోకి తీసుకువచ్చింది. ఇలా పర్యావరణ ఉద్యమాన్ని మొదలుపెట్టి రెండు దశాబ్దాలవుతుంది. దీని కోసమే ఆమె "వన సురక్షా సమితి" ని1998 లో ఐదుగురు మహిళలతో ప్రారంభించింది. ఆమె చేపట్టిన ఈ పనికి ఎన్నో బెదిరింపులు వచ్చాయి. అయినా వాటికి భయపడలేదు. టింబర్ మాఫియా దుండగులు ఆమె ఇంటిని దోచుకున్నారు. ఒకసారి జరిగిన దాడిలో ఆమె ప్రాణాలు కూడా కోల్పోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఆమె చెట్ల సంరక్షణ కోసం పని చేస్తానని మనోధైర్యంతో ముందుకెళుతున్న జమునతుడు అభినందనీ యురాలు.





లాభసాటి కాకుంటే వైదొలగండి: వాల్‌మార్ట్‌కు సూచించిన మోర్గాన్‌స్టాన్లీ

భారత్‌లో లాభాలు రాకపోతే వాల్‌మార్ట్ సంస్థ వెంటనే వైదొలగాలని వాల్‌మార్ట్‌కు ప్రముఖ ఫైనాన్షియల్‌సర్వీసెస్ సంస్థ మోర్గాన్‌స్టాన్లీ సూచించింది. కొత్తగా అమల్లోకి వచ్చిన ఈకామర్స్ నిబంధనలు వ్యాపారాన్ని కష్టంగా మార్చివేయడం, ఫ్లిప్‌కార్ట్‌లో లాభాల్లో అనిశ్చిత నేపథ్యంలో ఇలా పేర్కొంది. అసెసింగ్ ఫ్లిప్‌కార్ట్ రిస్ట్ టు డబ్ల్యూఎంటీ ఈపీఎస్ అనే నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. చైనాలో వ్యాపారం లాభదాయకం కాదని తేలిన వెంటనే అమెజాన్ 2017లో మార్కెట్ నుంచి వైదొలగిన విషయాన్ని ఉటంకించింది. 2017 మేలో వాల్‌మార్ట్ కంపెనీ దాదావు 16 బిలియన్ డాలర్లను వెచ్చించి ఫ్లిప్‌కార్ట్‌లో 77శాతం వాటా కొనుగోలు చేసింది. అప్పట్లో దీని విలువను 20 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టారు. ఈ డీల్‌తో వాల్‌మార్ట్ భారతీయ మార్కెట్లో నేరుగా అమెజాన్‌తో తలపడినట్లైంది. కొత్తగా అమల్లోకి వచ్చిన నిబంధనలకు అనుగుణంగా తన వ్యూహాన్ని మార్చుకొని వాల్‌మార్ట్ భారత్‌లో కొనసాగుతుందని పేర్కొంది. కొత్త నిబంధనలు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లను విక్రయాలను దెబ్బతీస్తాయని అంచనా వేసింది. గతంలో ఈ రెండు సంస్థలు గతంలో భారీ ఎత్తున ఎక్స్‌క్లూజివ్ వస్తువులను విక్రయించేవి.




5-2-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,146.55
గరిష్ఠం	36,258.28
కనిష్ఠం	35,996.68
ముగింపు	**36,616.81**
మార్పు (పా)	34.07
మార్పు (శా)	0.09

&

నిఫ్టీ	
ఆరంభం	10,908.65
గరిష్ఠం	10,954.95
కనిష్ఠం	10,888.95
ముగింపు	**10,934.35**
మార్పు (పా)	22.10
మార్పు (శా)	0.20

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,424.13	+13.79	+0.12
S&P BSE SENSEX Next 50	31,260.80	-169.92	-0.54
S&P BSE 100	11,124.91	+3.38	+0.03
S&P BSE Bharat 22 Index	3,353.88	-16.52	-0.49

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
BALRAMCHIN	108.05	+5.70	+5.57
GRUH	219.60	+11.30	+5.42
DHFL	121.90	+5.80	+5.00
ZEEL	365.30	+16.80	+4.82
PETRONET	219.85	+10.00	+4.77

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RPOWER	11.95	-5.15	-30.12
RCOM	5.44	-2.11	-27.95
SUZLON	3.63	-1.10	-23.26
JPASSOCIAT	5.09	-0.87	-14.60
CGPOWER	31.55	-5.30	-14.38

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
RELIANCE	1290.30	122.32	945879
YESBANK	175.80	88.75	4953755
DHFL	121.90	67.4	5628686
RELCAPITAL	152.15	63.46	4198845
JUBLFOOD	1303.25	61.56	472464

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	71.7459	యూరో	93.5624
యన్	65.29	పౌండ్	82.0147

కుటుంబమంతా ఒకే యూనిట్

పీఎం-కిసాన్ పథకంలో కిరికిరి

- రైతు కుటుంబమే యూనిట్
- భార్య, భర్త, 18 ఏళ్ల లోపు పిల్లలు ఇద్దరు
- వాళ్లందరికీ ఐదెకరాల లోపు సొంత సాగు భూమి ఉంటేనే రూ. 6 వేలు

న్యూఢిల్లీ: 2019 కేంద్ర బడ్జెట్ లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద రైతులకు రూ.6000 ఆర్థిక సాయం అందజేయనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. 2018 డిసెంబర్ 1 నుంచి ఈ పథకాన్ని రైతులకు వర్తింపజేయనున్నారు. ఈ పథకానికి ఈ ఏడాది ఫిబ్రవరి 1 నాటికి ఉన్న భూమీ దస్త్రాలనే కేంద్రం పరిగణనలోకి తీసుకోనుంది. అర్హులైన రైతుల గుర్తింవునకు సంబంధించి రైతు కుటుంబాన్ని యూనిట్ గా తీసుకోనుంది. ఈ పథకానికి సంబంధించిన ప్రధానాంశాల వివరాలను కేంద్రం విడుదల చేసింది.

– ఒక్కో రైతు కుటుంబానికి ఏడాదికి రూ.6000 మొత్తాన్ని 3 విడతలుగా అందిస్తారు. నాలుగు నెలలకోసారి రూ.2 వేల చొప్పున అందజేస్తారు. 1.12.2018 నుంచి 31.3.2019 కాలానికి ఒక విడత మొత్తాన్ని మార్చి నెలాఖరు నాటికి రూ.2 వేలు ఇస్తారు.

– రైతు కుటుంబం యూనిట్ గా అంటే..



భర్త, భార్య, ఇద్దరు పిల్లలు (18 ఏళ్ల లోపు). వీళ్లందరికీ కలిపి 5 ఎకరాల లోపు సొంత సాగుభూమి ఉండాలి.

– ఈ పథకానికి లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్రాల్లో ఉండే భూ దస్త్రాల నమోదు విధానమే ప్రాతిపదిక

– 2019 ఫిబ్రవరిలోగా భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలు ఆల్ లైన్ లో నమోదై ఉన్న వారినే అర్హులుగా గుర్తిస్తారు.

– ఒక రైతు కుటుంబానికి వివిధ గ్రామాలు/ రెవెన్యూ గ్రామాల్లో ఉన్నవన్నీ పరిగణనలోకి తీసుకుంటారు.

– ఫిబ్రవరి తర్వాత కొత్తగా భూమి యాజమాన్య హక్కులు వచ్చే వాటిని ఐదేళ్ల దాకా పరిగణనలోకి తీసుకోరు. అప్పటికే పథకం వర్తించే ఖాతాలకు సంబంధించిన భూముల యాజమాన్య హక్కులను వారసులకు బదిలీ చేస్తే ప్రయోజనం వర్తింపజేస్తారు.

– కొన్ని రాష్ట్రాల్లో కౌలు రైతులు ఈ పథకం ప్రయోజనాలకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఆయా రాష్ట్రాలు కేంద్రం అమలు చేస్తున్న నమూనా కౌలుదారుచట్టాన్ని అనుసరిస్తుండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

రిలయన్స్ అండతో లాభాల్లో మార్కెట్లు



- 117 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్
- 39 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- పరపతి సమీక్ష నేపథ్యంలో ఆచితూచి అడుగులు
- కీలక వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం

ముంబై: లాభనష్టాల మధ్య ఊగిసలాడిన స్టాక్‌మార్కెట్లు లాభాల్లోకి ప్రవేశించాయి. సెన్సెక్స్ 117పాయింట్లు వుంజుకుని 36,700వద్ద, నిఫ్టీ 39 పాయింట్లు బలపడి 10,951 వద్ద ట్రేడవుతోంది. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆల్ టైంని హైని తాకింది. ఇది మార్కెట్లకు ఊతమిస్తోంది.

అలాగే బ్యాంక్ నిఫ్టీ లాభాలతో నిఫ్టీ 11వేల స్థాయిని అధిగమించేందుకు ఉరకలు వేస్తోంది. మరోవైవు రిజర్వ్ బ్యాంక్ అధ్యక్షతన రెండు రోజుల మానిటరీ కమిటీ పాలసీ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత కొనసాగనుందని విశ్లేషకుల అంచనా. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యులు ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) కీలక వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్ల మేర కోత విధించే అవకాశాలు ఉన్నాయని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. మెటల్, ఎఫ్ఎంసీజీ,రియల్టీ బలహీనంగా ఉండగా, మీడియా, ఆటో, ప్రయివేట్ బ్యాంక్స్ లాభపడుతున్నాయి. నిఫ్టీ దిగ్గజాలలో హెచ్‌డీఎఫ్‌సీ, టైటన్, ఇండస్‌ఇండ్, డాక్టర్ రెడ్డీస్, జీ, బజాజ్ ఆటో, హీరో మోటో, ఎంఅండ్‌ఎం, యూపీఎల్, ఐషర్, యాక్సిస్ టాప్ విన్నర్స్‌గా ఉండగా, టాటా మోటార్స్, ఇన్ఫ్రాటెల్, కోల్ ఇండియా, ఐటీసీ, సన్ ఫార్మా, ఓఎన్‌జీసీ, సిప్లా, ఐవోసీ, ఎయిర్‌టెల్, టాటా స్టీల్ నష్టపోతున్నాయి.

ప్రధానంగా రియల్టీ సెక్టార్‌కు సంబంధించి ఇండియాబుల్స్ డీఎల్ఎఫ్, ఫీనిక్స్, యూనిటెక్, బ్రిగేడ్, ఒబెరాయ్, గోద్రెజ్ ప్రాపర్టీస్ నష్టపోతున్నాయి.

ఐఎఫ్ఎంఆర్ బిజినెస్ డీన్‌గా అనంత నాగేశ్వరన్



చెన్నై: ప్రముఖ క్రేయా యూనివర్శిటీకి చెందిన ఐఎఫ్ఎంఆర్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కి డీన్‌గా డాక్టర్ అనంత నాగేశ్వరన్ నియమితులయ్యారు. ఆమ్‌హెస్ట్‌లోని మస్సాచుసెట్స్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందిన డాక్టర్ నాగేశ్వరన్ 2006 నుంచి భారతదేశం, సింగపూర్ లలో విస్తృతంగా బోధన చేశారు. 2009 నుంచి 2011 వరకూ ఆయన బ్యాంక్ ఆఫ్ జులియస్ బేర్‌కి ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఎకనామిక్స్ ఆఫ్ డెరివేటివ్స్, కెన్ ఇండియా గ్రో అనే మూడు పుస్తకాలకు ఆయన సహ రచయితగా వ్యవహరించారు. ప్రసిద్ధ కాలమిస్టుగానూ పేరొందారు.

విజిత్ పిళ్లై డిజిటల్ ఆర్ట్ ప్రదర్శలకు ఆదరణ



హైదరాబాద్: న్యూమీడియా, డిజిటల్ ఆర్ట్‌లో విజిత్ పిళ్లై ఎంతో పేరుగడించారు. ఆయన హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ, యూఏఈలలో విజయవంతంగా పలు ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే మొత్తం 750 ఆర్ట్ వర్క్‌లను ఇండియా, యుఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్, జర్మనీ, ఇటలీలలోని వినియోగదారులకు అందించారు. విజిత్ పిళ్లై తన సొంత ఫొటోగ్రాఫ్‌లను వినియోగిస్తూ దానికి డిజిటల్ టెక్నిక్‌లను రంగరిస్తుంటారు. తన మూడేళ్ల వయసులోనే తల్లి ప్రోత్సాహంతో విజిత్ పిళ్లై పెయింటింగ్ వేయడం ప్రారంభించారు.

స్లీప్ స్టేషన్‌ను ఆవిష్కరించిన కర్లాన్



హైదరాబాద్: దేశంలో లీడింగ్ మ్యాట్రస్ బ్రాండ్‌గా పేరొందిన కర్లాన్ తాజాగా స్లీప్ స్టేషన్, మ్యాట్రస్ ఇన్ బాక్స్‌ను ప్రవేశపెట్టింది. అంతర్జాతీయంగా పేరొందిన మ్యాట్రస్ ఇన్ ఏ బాక్స్‌ను దేశీయంగా ఆవిష్కరించింది. దీని ద్వారా వినియోగదారులు ఆన్‌లైన్ లో ఉత్పత్తిని బుక్ చేసుకుని ఇంటివద్దకే తెప్పించుకోవచ్చు. అలాగే కర్లాన్ బ్రాండ్ అవుట్ లెట్లలోనూ ఈ ఉత్పత్తిని కొనుగోలు చేసి ఈజీగా క్యారీ చేయవచ్చని కర్లాన్ తెలిపింది. కాగా కర్లాన్‌కు దేశవ్యాప్తంగా ఏడు వేలకు మించిన బ్రాండ్ అవుట్‌లెట్లున్నాయి. అలాగే 13 వందలకు మించిన ఫ్రాంచైజీలున్నాయి.

అంచనాలను మించిన పీఎన్‌బీ

ముంబై: దేశీయ అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణంలో చిక్కుకున్న ప్రభుత్వరంగ దిగ్గజం పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) త్రైమాసిక ఫలితాల్లో మెరుగైన ప్రదర్శన కనబర్చింది. 2018-19 మూడో త్రైమాసిక ఫలితాలను మంగళవారం ప్రకటించింది. దాదావు రెండు మూడు క్వార్టర్ల తరువాత ప్రోత్సాహకర ఫలితాలను నమోదు చేసింది. అంచనాలను మించిన ఫలితాలను ప్రకటించడంతో ఈ కౌంటర్ ఇన్వెస్టర్లు కొనుగోళ్లతో జోరందుకుంది. 4 శాతం జంప్ చేసింది. ఈ ఏడాది క్యూ3 (అక్టోబర్-డిసెంబర్)లో పీఎన్‌బీ 7 .12 శాతం వృద్ధితో రూ. 246.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) సైతం 7.6 శాతం పెరిగి రూ. 4290 కోట్లను తాకింది. రూ. 2754 కోట్లమేర ప్రొవిజన్లు చేపట్టింది. గతేడాది(2017-18) క్యూ3లో ఇవి రూ. 4467 కోట్లుగా నమోదయ్యాయి. స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏలు) 17.16 శాతం నుంచి 16.33 శాతానికి మెరుగుపడ్డాయి. నికర ఎన్‌పీఏలు సైతం 8.9 శాతం నుంచి 8.22 శాతానికి తగ్గాయి. ఫ్రాడ్‌కింద రూ. 2014 కోట్లమేర ప్రొవిజన్‌ను చేపట్టినట్లు బ్యాంక్ తెలిపింది.



రోడ్డు భద్రతా వారోత్సవాల్లో ఉబెర్

న్యూఢిల్లీ: ప్రపంచంలో అగ్రగామి ఆన్ డిమాండ్ రైడ్ షేరింగ్ కంపెనీగా పేరొందిన ఉబెర్ 30 జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగస్వామ్యం వహించింది. ఈ సందర్భంగాఅమర్ చిత్రకథ మీడియా, టింకిల్ కామిక్స్ ఆధారంగా చేసుకును రోడ్డు భద్రతపై రూపొందించిన కామిక్స్‌ను విడుదల చేసింది. ఈ కామిక్స్‌ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దు భద్రత అనేదానికి ప్రభుత్వం ఎంతో కీలకమైన అంశంగా గుర్తించింది. దీనిపై అవగాహన పెంచడం ద్వారా 2020 నాటికి గణనీయంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఉబెర్ లాంటి సంస్థల ద్వారా ఈ అవగాహనను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్ల వచ్చునుకుంటున్నామని అన్నారు.

గాడ్‌ఫ్రే ఫిలిప్స్ మోడల్ విలేజ్‌గా ఏడుగుండ్లపాడు

హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం గాడ్‌ఫ్రే ఫిలిప్స్ మోడల్ విలేజ్‌గా ఏడుగుండ్లపాలెంను గుర్తించింది. ఏడుగుండ్లపాలెంను మోడల్ విలలేజ్‌గా గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా(జీపీఐ) అభివృద్ధి చేసింది. ఇప్పుడు దీనికి ఏపీ ప్రభుత్వం అధికారికంగా గుర్తింపునిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ డాక్టర్ వినయ్ చంద్ సర్టిఫికెట్ అందజేశారు. జీపీఎల్ సంస్థ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసింది. గ్రామీణాభివృద్ధి దిశగా తాము చేస్తున్న కృషికి గుర్తింపు లభించినందుకు ఆనందంగా ఉందని గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ హర్మన్‌జిత్ సింగ్ అన్నారు.

ఫర్మింగ్టన్ యూనివర్సిటి కేసులో

కొనసాగుతున్న విచారణ

హైదరాబాద్: ఫర్మింగ్టన్ ఫేక్ యూనివర్సిటీ కేసుకు సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతోందని తెలుగు విద్యార్థుల తరువున వాదిస్తున్న న్యాయవ్యాది ఎడ్వర్డ్ బజూకా తెలిపారు. అమెరికన్ తెలంగాణ అసోసియేషన్ (ఆటా) రమేష్ మంథన న్యాయవ్యాదిని కలిసి కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులో చిక్కుకున్న ఎనిమిది మంది తెలుగు విద్యార్థుల తరవున వాదించేందుకు ఆటా ప్రత్యేకంగా న్యాయవాదిని నియమించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో 130 మంది విద్యార్థులు అరెస్టవ్వగా, అందులో అధికంగా భారతీయులే ఉండటం గమనార్హం. వీరిలో 30 మందిని ఇప్పటికే ఇండియాకు రప్పించారు. అలాగే ఈ కేసులో అరెస్ట్ అయిన ఫణి దిప్ కర్నాటికి బెయిల్ మంజూరు చేశారు.

ఎయిర్‌టెల్‌కు రేటింగ్ షాక్: ముంబై : టెలికాం రంగంలో రిలయన్స్ జియో ఎంట్రీతో కుదేలైన దేశీ మొబైల్ సేవల దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌కు రేటింగ్ షాక్ తగిలింది. క్యూ3 లాభాల్లో భారీ క్షీణతను నమోదు చేసిన ఎయిర్‌టెల్‌కు తొలిసారిగా అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీస్ డౌన్ గ్రేడ్ రేటింగ్‌ను ఇచ్చింది. దీంతో మార్కెట్లో అమ్మకాల వెల్లువ కొనసాగుతోంది. ఒకదశలో ఎయిర్ టెల్ షేరు 4 శాతం పతనమైంది. గ్లోబల్ దిగ్గజం మూడీస్ ఎయిర్‌టెల్ క్యాష్‌ఫ్లోపై ఒత్తిడి కొనసాగుతున్న నేపథ్యంలో జంక్ స్టేటస్ ఇచ్చింది. ఇన్వెస్టర్ సర్వీసెస్ రేటింగ్‌ను డౌన్‌గ్రేడ్‌కు సవరించింది. మూడీస్ ఇన్వెస్టర్ సర్వీస్ బీఏఏ3 నుంచి బీఏ1కు సవరించింది. నాన్ ఇన్వెస్ట్‌మెంట్ రేటింగ్ బీఏ1 ఇవ్వడం ద్వారా సంస్థ ఔట్‌లుక్‌ను ప్రతికూలంగా ప్రకటించింది.

నోకియా 8.1లో కొత్త వర్షన్



న్యూఢిల్లీ: నోకియా ఫోన్ల తయారీ కేంద్రమైన హెచ్ఎండి గ్లోబల్ నోకియా 8.1 నూతన వేరియంట్ ను 6 జిబి ర్యామ్ మరియు 128 జిబి రామ్‌లతో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. దీని ధర రూ. 29.999 రూపాయలని, నోకియా డాట్ ఇన్ ద్వారా ముందస్తు బుకింగ్ చేసుకున్నవారికి బుధవారం నుంచి ఫోన్లను అందిస్తామని సంస్థ భారత హెడ్ అజయ్ మెహతా వెల్లడించారు. దీనిలో 20 ఎంపీ అడాప్టివ్ ఫ్రంట్ కెమెరా, 4కె వీడియో, ప్యూర్ డిస్ ప్లే, 35% వేగవంతమైన గ్రాఫిక్స్ మరియు 20% అధిక పనితీరు, అత్యున్నత స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా డిజైన్, 6000 సిరీస్ అల్యూమినియం ఫ్రేమ్, ప్యూర్, సెక్యూర్, అప్ టు డేట్ ఆండ్రాయిడ్ 9 ఫీచర్లుంటాయని, బ్లూ / సిల్వర్, ఐరన్ / స్టీల్ వేరియంట్లలో లభిస్తుందని తెలిపారు.

మార్కెట్లో తనిష్క్ సరికొత్త ఆభరణాలు

హైదరాబాద్: భారతదేశపు అత్యున్నత ఫ్యాషనబుల్ జ్యువెలరీ బ్రాండ్‌లలో ఒకటైన తనిష్క్ తమ ఫైన్ జ్యువెలరీ ఫోర్ట్‌ఫోలియోలో నూతన కలెక్షన్ ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించింది. తమ ధృక్పదాన్ని ప్రదర్శించడానికి ఏ మాత్రం సంకోచించని స్వతంత్ర్య భావాలు కలిగిన మహిళలను లక్ష్యంగా చేసుకుని విడుదల చేసిన నూతన కలెక్షన్ చార్మ్స్, వినూత్న శ్రేణి ఆభరణాలను అందించడమే కాదు, ధరించిన వ్యక్తుల భావాలనూ ప్రతిబింబిస్తుంది. ఈ నూతన కలెక్షన్‌లో ఆకర్షణీయమైన అందాలు ఉంటాయి. ఇవి విభిన్నమైన విభాగాలలో వస్తాయి. కేవలం రూ.1600 రూపాయల ప్రారంభ ధరతో ఇవి లభిస్తాయని సంస్థ తెలిపింది.

అత్యధికంగా డౌన్‌లోడ్ అయిన న్యూరో యూనో స్పాట్

హైదరాబాద్: యాప్ అనీ అందించిన ఒక నివేదికలో మొబైల్ డేటా, అనలటిక్స్‌ను ప్రపంచమంతటా అందించేదిగా భారతదేశంలో అధికంగా డౌన్‌లోడ్ అయిన యాప్‌గా షేర్‌ఇట్ అవతరించింది. అంతేకాకుండా ఇది భారతదేశంలో వాట్సాప్, ఫేస్‌బుక్‌ల తర్వాత మూడవ అతి ఎక్కువ నెలవారీ యూజర్లను కలిగియున్న అప్లికేషన్‌గా కూడా ఘనత సాధించింది. షేరిట్‌ను ప్రస్తుతం భారతదేశంలో 400 మిలియన్ల కంటే ఎక్కువ మంది అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్న యూజర్లను కలిగివుంది. వీరిలో 200 మిలియన్ల కంటే ఎక్కువమంది క్రియాశీలకంగా ఉన్న యూజర్లున్నారు.


వైఎల్‌జి 100 శాతం సేల్

హైద్రాబాద్ : అగ్రగామి బ్యూటీ అండ్ వెల్ నెస్ బ్రాండ్ లలో ఒకటైన వైఎల్ జి సలూన్స్ తన పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల 100శాతం సేల్‌ను ప్రవేశపెట్టింది. 2019 ఫిబ్రవరి 24 వరకు ఇది కొనసాగనుంది. బ్యూటీ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న సంస్థ తన కస్టమర్లకు ధన్యవాదాలు తెలియజేసేందుకు తీసుకున్న చర్య ఇది. వైఎల్ జి ఈ సేవలపై రూ.5,500 వరకు 100శాతం క్యాష్ బ్యాక్‌ను అందిస్తోంది. 30-60 రోజులలోగా వాటిని రీడీమ్ చేసుకోవచ్చు. అంతేగాకుండా వైఎల్ జి అన్ని ఎల్ ఒరియల్, లోటస్ కెరస్ టస్, డిక్లియం, చెర్లీస్ ఉత్పాదనలపై 20శాతం డిస్కౌంట్ ను కూడా అందిస్తున్నట్లు ప్రకటించింది.

పాత వాహనం మార్చుకుంటే రూ. 6 వేలు: హీరో

న్యూఢిల్లీ : దేశీయ ద్విచక్ర వాహన తయారీ దిగ్గజం హీరోమోటో కార్ప్ విద్యుత్తు వాహనాల విక్రయానికి వినూత్న ఆఫర్‌ను ప్రవేశపెట్టింది. మీ పాత పెట్రోల్ ద్విచక్ర వాహనాన్ని ఇచ్చి ఎలక్ట్రిక్ బైక్‌ను కొనుగోలు చేస్తే రూ.6,000 లబ్ధి కల్పిస్తామని పేర్కొంది. పాత పెట్రోల్ వాహనానికి మార్కెట్ విలువ కంటే రూ.6,000 అదనంగా చెల్లిస్తామని పేర్కొంది. ఆ వాహనం విక్రయానికి పనికిరానిదై, జీవితకాల చరమాంకంలో ఉన్నా ఈ ఆఫర్ వర్తింపజేస్తామని పేర్కొంది. బీఎస్4 వాహనంతో పోలిస్తే ఇవి దాదావు రెండింతల కాలుష్యాన్ని సృష్టిస్తాయని పేర్కొంది. దేశంలో కాలుష్య కారకమైన 5కోట్ల వాహనాలు ఉన్నాయని కంపెనీ అంచనా వేసింది. హీరో ఎలక్ట్రిక్ వాహనం పెట్రోల్ వాహనంతో పోలిస్తే ఖర్చులను చాలా తగ్గిస్తుందని ఆ సంస్థ చెబుతోంది. ఈ వాహనాల బ్యాటరీపై 3ఏళ్ల వారెంటీని హీరో ఆఫర్ చేస్తోంది. ఈ ఆఫర్‌ను వినియోగదారుడికి మిగులు రూపంలో మారిస్తే రూ.70వేలకు సమానమని పేర్కొంది. విద్యుత్తు వాహనాల అభివృద్ధి విభాగం సీఈవో సోహిందర్ సింగ్ గిల్ మాట్లాడుతూ భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. దేశాభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి విద్యుత్తు వాహనాల వినియోగాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. హీరో దీనికి మద్దతు ఇవ్వడంతోపాటు ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తోంది అని అన్నారు.

ఇప్పుడు అపీలుకు వెళ్తా: మాల్యా




లండన్: తనను భారత్ కు అప్పగించాలని బ్రిటన్ హోమ్ మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయంపై యూబీ గ్రూప్ మాజీ చైర్మన్ విజయ మాల్యా స్పందించారు. ఈ కేసులో గత సంవత్సరం డిసెంబర్ 10నే వెస్ట్ మినిస్టర్స్ కోర్టు న్యాయమూర్తి తీర్పిచ్చారని, ఆ వెంటనే తనకు అప్పీలు చేసుకునే అవకాశం లభించినా, తాను దాన్ని వాడుకోలేదని అన్నారు. హోం శాఖ కార్యదర్శి నిర్ణయం ఇప్పుడు వెలువడిందని గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అప్పీలు ప్రక్రియను ప్రారంభించనున్నానని తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు. కాగా, ఇండియాలో బ్యాంకులకు రూ. 9 వేల కోట్లను ఎగ్గొట్టి విదేశాలకు చెక్కేసిన విజయ్ మాల్యాను ఎలాగైనా ఇండియాకు రప్పించాలని ఈడీ, సీబీఐ వంటి సంస్థలు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే.

సుభాష్ చంద్ర హామీతో సంక్షోభానికి విరామం

ముంబై: జీ గ్రూప్ ఛైర్మన్ సుభాష్ చంద్రతో కంపెనీ రుణదాతలు చెల్లింవులకు సంబంధించి బేషరతుగా వ్యక్తిగత పూచికత్తు కోరినట్లు సమాచారం. దీనికి సంబంధించి రుణదాతల బృందానికి , జీ సంస్థకు మధ్య ఒక ఒప్పందం కూడా జరిగింది. దీని ప్రకారం రుణదాతల బృందానికి జీపై అపరిమిత అధికారాలు సంక్రమించాయి. రుణదాతలకు జీ గ్రూప్ దాదావు రూ.13,500 కోట్లు చెల్లించాల్సి ఉంది. దీనికి గాను జీ ఎంటర్‌టైన్‌మెంట్, డిష్‌టీవీల్లో వాటాలను హామీగా ఇచ్చారు. దీనిపై జీ సంస్థ స్పందిస్తూ ఆదివారం చెప్పినట్లుగానే మా రుణదాతలు దివాల ప్రక్రియను ప్రారంభించారు. ఎస్సెల్ గ్రూప్ కోలుకొని వ్యూహాత్మక వాటాలను విక్రయించేందుకు తగిన సమయం ఇస్తారు. దీనివల్ల ఎస్సెల్ గ్రూప్ వాటాలను తక్కువకు విక్రయించాల్సిన అవసరం రాదు. గోప్యత దృష్ట్యా ఈ ఒప్పంద వివరాలను వెల్లడించలేము. అని పేర్కొంది. ఇటవల వార్తల్లో వచ్చిన ఒప్పంద వివరాల ప్రకారం వ్యూహాత్మక వాటాల విక్రయం నుంచి రుణదాతలకు లాభాన్ని ఇవ్వడంతోపాటు వారి సొమ్ముకు వ్యక్తిగత పూచికత్తు ఇచ్చినట్లు స్పష్టమైంది. దీనిని సెబీ, అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్ ఇండియా(ఏఎంఎఫ్ఐ)లు కూడా పరిశీలించాయి. జీ వాటాదారుల పెట్టుబడులపై ప్రభావం చూపకుండా ఈ ప్రక్రియ పూర్తికావాలని సెబీ సూచించింది. తనఖాలో షేర్లను విక్రయిస్తే అసలుకే ఎసరు..జీ రుణదాతల్లో ప్రధానంగా మ్యూచువల్ ఫండ్ సంస్థలు ఉన్నాయి. వీటిల్లో ఆదిత్య బిర్లా సన్‌లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ, ఫ్రాంక్లిన్ టెంవుల్టన్, ఐసీఐసీఐ ప్రెడెన్షియల్ వంటి సంస్థలు ఉన్నాయి.

ఫరెవర్ మార్క్ ట్రిబ్యూట్ కలెక్షన్



ముంబై: ఫరెవర్ మార్క్ తన నూతన కలెక్షన్ ఫరెవర్ మార్క్ ట్రిబ్యూట్ తో మహిళల విశిష్ట గుణగణాలకు ధన్యవాదాలు తెలియజేస్తోంది. స్వీయ వ్యక్తిత్వాన్ని ప్రకటించేదిగా ఇది ఉంటుంది. ఈ మల్టీ డైమండ్ డిజైన్లు వాటిని ధరించిన వారి సొంత విలక్షణ గుణగణాలను ప్రతిఫలిస్తాయి. ఒక్కో ఆభరణంలోని ప్రతీ ఒక్క ఫరెవర్ మార్క్ డైమండ్ కూడా దాన్ని ధరంచిన వ్యక్తి తరహాలోనే ఎంతో విశిష్టమైంది. ఫరెవర్ మార్క్ ట్రిబ్యూట్ కలెక్షన్ అనేది 22 ఉంగరాలతో కూడుకొని ఉంటుంది. వివిధ ఆకారాల్లోని ఫరెవర్ మార్క్ వజ్రాలు వీటిలో ఉంటాయి. తెలుపు, పసువు లేదా రోజ్ గోల్డ్ రంగుల్లో ఈ వజ్రాలుంటాయి. వీటిలో ప్రతి ఒక్కటి కూడా పగలు లేదా రాత్రి పూట అద్భుతంగా కనిపించేలా ప్రియతములకు బహుమతిగా ఇచ్చేందుకు వీలుగా తీర్చిదిద్దినట్లు సంస్థ తెలిపింది.

తల్లిని తుపాకితో కాల్చిన చిన్నారి

వాషింగ్టన్ : గర్భవతి అయిన తల్లిని నాలుగేళ్ల చిన్నారి తుపాకీతో కాల్చిన షాకింగ్ ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీటెల్‌కు చెందిన 8 నెలల గర్భిణి తన ప్రియుడితో కలిసి టీవీ చూస్తోంది. ఆ సమయంలో పక్క గదిలో ఆడుకుంటున్న వారి కొడుకుకు బెడ్ కింద తుపాకీ దొరికింది. ఆడుకుంటూ తల్లి వద్దకు వచ్చిన చిన్నారి వెనుక నుంచి ఆమె తలపై కాల్పులు జరిపాడు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ చిన్నారి తండ్రి ఆమెను ఆస్పత్రికి తరలించాడు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని, అయితే ఈ కేసులో చిన్నారి తండ్రి విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని కింగ్స్ కంట్రీ షెరిఫ్ ఆఫీస్ ప్రతినిధి రియాన్ అబాట్ తెలిపారు. కాగా తమ వద్ద ఉన్న తుపాకీని భద్రపరచని పక్షంలో ఎవరైనా దానిని ఉపయోగించినట్లైతే.. తుపాకీ యజమానే శిక్ష అనుభవించాల్సి ఉంటుందనే తీర్మానంపై వాషింగ్టన్ ఓటర్లు సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ కారణంగా బాలుడి తండ్రి ఈ కేసులో విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని రియాన్ తెలిపారు. అయితే ఆ గన్ తన స్నేహితుడిది అని అతడు చెప్పాడని.. ఈ క్రమంలో అతడిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

గన్‌కల్చర్‌ను రూపుమాపే క్రమంలో ఇటువంటి కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది కాబట్టి ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



మమత వర్సెస్ సీబీఐ

- బీజేపీ ఆడియో టేపుల కలకలం
- కేంద్ర ప్రభుత్వం అధికారులను బదిలీ చేయాలి
- బిజెపినేతల నడుమ సంభాషణ వెలుగులోకి
- అధికారులను మార్చాలన్న చిట్ కుంభ కోణంలో ప్రధాన నిందితుడు రాయ్
- ఎవరిని పంపాలో సూచించాలన్న వర్గియా

న్యూఢిల్లీ: కోల్‌కతా సీపీ రాజీవ్ కుమార్ విషయమై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి, సీబీఐకి మధ్య వివాదం రగులుతుండగానే... సీబీఐపై బీజేపీ నేతల మధ్య జరిగినట్టు చెబుతున్న ఓ సంభాషణ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. సీబీఐ స్వతంత్ర ప్రతిపత్తిపై సందేహాలు లేవనెత్తుతూ గతేడాది అక్టోబర్‌లో సోషల్ మీడియాలో వైరల్ అయిన ఈ ఆడియో టేపులు తాజాగా తెరమీదికి వచ్చాయి. సీనియర్ బీజేపీ నేతలు కైలాష్ విజయ్ వర్గియా, ముకుల్ రాయ్ మాట్లాడుకున్న ఈ ఆడియో టేపులను బెంగాలీ పత్రిక ఆనంద బజార్ పత్రిక గతేడాది అక్టోబర్‌లో తొలిసారి ప్రచురించింది. నలుగురు ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకునేందుకు ఇద్దరు కేంద్ర ప్రభుత్వ అధికారులను బెంగాల్‌కి బదిలీ చేయాలంటూ బీజేపీ బెంగాల్ ఇంచార్జి కైలాస్ విజయవర్గియాతో ముకుల్ రాయ్ చెబుతున్నట్టు ఈ టేపుల్లో రికార్డయ్యింది.

హిందీలో మాట్లాడుకున్న ఈ సంభాషణ తాలూకు వివరాలు ఇలా ఉన్నాయి. బెంగాల్‌లోని మటువా వర్గాన్ని ఆకట్టుకోగల కొత్త నాయకులు ఎవరైనా ఉన్నారా అని విజయ్‌వర్గియా అడుగుతున్నట్టు తొలుత వినిపిస్తుంది. తర్వాత తాను



అధ్యక్షుడు పార్టీ అధ్యక్షుడు (అమిత్ షా)ని కలవబోతున్నాననీ... ఏమైనా చెప్పాల్సింది ఉందా అని విజయ్‌వర్గియా అడిగారు. దీంతో రాష్ట్రంలోని నలుగురు ఐపీఎస్ అధికారులపై కన్నేసే విధంగా ఇద్దరు సీబీఐ అధికారులను రాష్ట్రానికి పంపాలంటూ ముకుల్ రాయ్ కోరారు. కాగా గతేడాది ఈ ఆడియో టేపులు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.... రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తమ ఫోన్లు ట్యాపింగ్ చేస్తోందంటూ ముకుల్ రాయ్ ఆరోపించారు. ప్రస్తుతం సీబీఐ విచారణ జరువుతున్న చిట్‌ఫండ్ కుంభకోణం కేసులో ముకుల్ రాయ్ కూడా ప్రధాని నిందితుడిగా ఉండడం గమనార్హం. తృణమూల్ కాంగ్రెస్ నేతగా ఆయన గత యూపీఏ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. అయితే 2017లో బీజేపీలో చేరిన రాయ్... ప్రస్తుతం ఆ పార్టీ ఎన్నికల వ్యూహకర్తగా పనిచేస్తున్నారు.

ఈ ఆడియో టేపుల్లో రికార్డయిన సంభాషణ యథాతథంగా....

విజయ్‌వర్గియా: నేను అధ్యక్షుడి ఇంటికి వెళ్తున్నాను. ఏమైనా చెప్పే విషయాలు ఉన్నాయా?

రాయ్: ఇప్పుడు, నలుగురు ఐపీఎస్ అధికారులపై ఓ కన్ను వేయాల్సిఉంది. వాళ్లను కనిపెట్టే బాధ్యత సీబీఐకి అప్పగిస్తే... రాష్ట్రంలోని ఐపీఎస్ అధికారులందరికీ భయం మొదలవుతుంది. అలాగే ఇద్దరు అధికారులను ఆదాయపన్ను శాఖలోకి బదిలీ చేయమని చెప్పండి. ఒకరిని డైరెక్టర్‌గా (ఇన్వెస్టిగేషన్స్) మరొకరిని అదనవు డైరెక్టర్‌గా పంపమని చెప్పండి. నా మనసులో రెండు పేర్లు ఉన్నాయి. వారి వివరాలు మీకు ఇస్తాను. ఒకసారి పరిశీలించండి. నేను సంజయ్ సింగ్‌తో టచ్‌లో ఉన్నాను.

విజయ్‌వర్గియా: ఎవరా సంజయ్ సింగ్?

రాయ్: సంజయ్, మిమ్మల్ని కలవబోతున్నది ఆ సీఏనే..

విజయ్‌వర్గియా: సరే. ఆ రెండు పేర్లు, వారు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో నాకు ఎస్ఎమ్ఎస్ పెట్టండి. ఏ పదవులతో వారిని రాష్ట్రానికి పంపాలో కూడా చెప్పండి. కాగా ఈ ఆడియో టేపులు అధికారికమా కాదా అన్నది ఇంకా తేలనప్పటికీ... ఇప్పటికే పరువుపోగొట్టుకున్నట్టు కనిపిస్తున్న సీబీఐ... ఆడియో టేపుల వ్యవహారంతో మరింత అప్రదిష్టపాలవుతోంది.

సీబీఐపై బీజేపీ నేరుగా పెత్తనం చెలాయిస్తున్నట్టు ఈ ఆడియో టేపులను బట్టి అర్థమవుతోంది. సీబీఐ ముసుగులో కేంద్ర ప్రభుత్వం తమపై కక్ష సాధింవునకు దిగుతోందంటూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కోల్‌కతా వేదికగా ధర్నా చేపట్టిన సంగతి తెలిసిందే.

దేవుడి దయతోనే పారికర్ ఇంకా బతికున్నారు



గోవా: గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, చికిత్స తీసుకుంటూనే విధులకు హాజరవుతున్న గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ పై ఆ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ మైఖేల్ లోబో సంచలన వ్యాఖ్యలు చేశారు. పారికర్ ఆరోగ్యం అసలు బాగాలేదని, ఆయనకు వ్యాధి నయం కాలేదని అన్నారు. దేవుని దయతోనే ఆయన ప్రాణాలతో ఉండి ముఖ్యమంత్రిగా విధుల్లో ఉన్నారని అన్నారు. ఆయన పద వికి రాజీనామా చేసినా, మరణించినా గోవాలో రాజకీయ సంక్షోభం తప్పదని అన్నారు. కాగా, 63 ఏళ్ల పారికర్ ప్రస్తుతం పాంక్రియాటిక్ క్యాన్సర్ కు చికిత్స తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

ఆ మధ్య అమెరికాలో చికిత్సకు వెళ్లి వచ్చిన ఆయన, ప్రస్తుతం ఢిల్లీ ఎయిమ్స్ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతు న్నారు. గతంలో పారికర్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన మైఖేల్ లోబో, ఇప్పుడాయన గురించి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

డబ్బు కోసమే జయరాం హత్య

మీడియా ఎదుట నిందితులు



నందిగామ: పారిశ్రామికవేత్త చిగురు పాటి జయరాం హత్యకేసుకు సంబం, దించి ఇద్దరు నిందితులను ఇవాళ పోలీసుల మీడియా ఎదుట ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా కేసు వివరా లను కృష్ణాజిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి వివరించారు. జయరాం హత్యకేసులో రాకేశ్‌రెడ్డితో పాటు అతని డ్రైవర్ శ్రీనివాసును నిందితులుగా గుర్తించి అరెస్టు చేశామని తెలిపారు. డబ్బుల కోసమే పథకం ప్రకారం జయరాంను హత్య చేశారని తమ దరాప్తులో వెల్లడైందని ఎస్పీ వివరించారు. రాకేశ్‌రెడ్డి హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం చేసేవారు. కుత్బుల్లాపూర్‌లోని జయరాం కంపెనీలో లాకౌట్ సమస్య వచ్చింది. ఈ సమస్య పరిష్కారం కోసం అమెరికా నుంచి జయరాం రాకేశ్‌డ్డికి ఫోన్ చేశారు. సమస్య పరిష్కారానికి శిఖా చౌదరికి సహకరించాలని రాకేశ్ కోరారు. అలా వారి మధ్య కొన్నాళ్లు పరిచయం కొనసాగింది. ఆ తర్వాత జయరాం అమెరికా నుంచి రాగానే.. మహిళ పేరుతో సిమ్‌కార్డు తీసుకుని ఆయనతో చాటింగ్ చేశారు. గత నెల 30న జూబ్లీహిల్స్‌లో రాకేశ్‌రెడ్డి ఇంటికి రప్పించారు. జయరాంను బంధించి డబ్బుల కోసం రాకేశ్ వేధించాడు. తన వద్ద తీసుకున్న రూ.6కోట్లు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశాడు. డబ్బుల కోసం జయరాంతో అతని స్నేహితులకు ఫోన్ చేయించారు. జయరాం కేవలం రూ.6లక్షలు మాత్రమే తెప్పించగలిగాడు. గత నెల 31న ఉదయం వరకూ డబ్బుల కోసం వేచి చూశారు. డబ్బులు తీసుకురాకపోవడంతో జయరాంపై రాకేశ్‌రెడ్డి దాడి చేశాడు. జయరాం ముఖంపై రాకేశ్ బలంగా దాడి చేశాడు. రాకేశ్‌రెడ్డి కొట్టడంతో జయరాం సోఫాపై నుంచి కిందపడిపోయారు. సోఫాకు ముఖం అదిమిపెట్టి ఊపిరాడకుండా చేసి హత్యచేశారు. వాచ్‌మెన్ సహాయంతో కారులో జయరాం మృతదేహం పెట్టారు. కారులో తీసుకొచ్చి నందిగామ వద్ద వదిలి వెళ్లిపోయారు. ఈ కేసులో ఇంకెవరి ప్రమేయమైనా ఉందా? లేదా? అనే విషయం దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నుంచి బయట పడేందుకు రాకేశ్‌రెడ్డి కొందరు పోలీసుల అధికారుల సహాయం తీసుకున్నట్లు తెలుస్తోంది ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తామని ఎస్పీ వివరించారు.

అడవులను రక్షించాలే

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అడవులు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో కఠినంగా వ్యవహ రించే నిబద్ధత, అంకితభావం కలిగిన అధికా రులను నియమించాలనే ముఖ్యమంత్రి ఆదే శాల మేరకు అటవీశాఖ భారీ బదిలీలకు శ్రీకా రం చుట్టింది. దాదాపు 200 మంది అధికా రులను బదిలీ చేసింది. అడవుల సంరక్షణ విషయంలో, అటవీ భూముల్లో చెట్ల పెంపకంపై చిత్తశుద్ధి చూపించే అధికారులను ముఖ్యమైన ప్రాంతాల్లో నియమించింది. జంగిల్ బచావో జంగిల్ బడావో నినాదంతో అడవుల సంర క్షణకు, అటవీ భూముల్లో అడవి పునరు ద్ధరణకు చర్యలు చేపట్టాలని ఇటీవలే ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశించారు. అడవిని రక్షించే బాధ్యతను అంకితభావం కలిగిన అధికారులకు అప్పగించాలని స్పష్టంగా చెప్పారు. ఎక్కువ మంది అధికారులు హైదరాబాద్‌లో ఉండడం కాకుండా, క్షేత్రస్థాయిలో పనిచేయాలని కూడా సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అటవీశాఖ సంస్కరణలు ప్రారంభించింది. ముఖ్యమైన ప్రాంతాల్లో మంచి అధికారులను నియమించడం, స్మగ్లర్లకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారికి మెమోలు ఇవ్వడం లాంటి చర్యలు చేపట్టింది.

200 మంది బదిలీ...

అడవులను సంరక్షించడంలో మంచి పేరున్న, నిజాయితీగల అధికారులను ముఖ్యమైన ప్రాంతాల్లో నియమించింది. దీంతో చీఫ్ కన్సర్వేటర్ నుంచి బీట్ ఆఫీసర్ వరకు దాదాపు 200 మంది బదిలీ అయ్యారు. ఈ బదిలీల ఫైలుపై ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం సంతకం చేశారు. జిల్లా అటవీ అధికారులుగా పనిచేస్తున్న చీఫ్ కన్సర్వేటర్లు, కన్సర్వేటర్లు, డిఎఫ్ఓ స్థాయి కలిగిన 21 మందికి ముఖ్యమైన జిల్లాల బాధ్యతలు అప్పగించారు. చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎకె సిన్హాకు అచ్చంపేట బాధ్యతలు, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ హోదా కలిగిన శర్వానంద్, వినోద్ కుమార్ లకు మెదక్, కవ్వాల్ బాధ్యతలు అప్పగించారు. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జనగామ, భూపాలపల్లి, ఖమ్మం, మంచిర్యాల, పాల్వంచ, కిన్నెర సాని, వరంగల్, ఖానాపూర్, నిజామాబాద్, అమ్రాబాద్, బాన్సువాడ, ఇల్లందు, కాగజ్ నగర్, ఇచ్చోడకు కొత్త డి.ఎఫ్.ఓ.లను నియమించారు. 19 మంది రేంజ్ ఆఫీసర్లను మార్చారు. మహబూబాబాద్, గూడూరు, గంగారం, బయ్యారం, ఆజంనగర్, పెద్దపల్లి, నర్సంపేట, మంచిర్యాల, డోర్నకల్, కరీంనగర్, కొత్తగూడెం, కెరమెరి, బెల్లంపల్లి, తిర్యాని, గాంధారి, బాన్సువాడ, పిట్లం, నాగిరెడ్డిపేట, దూలపల్లికి కొత్త రేంజ్ అధికారులను నియమించారు. ఫారెస్టర్లు, బీట్ ఆఫీసర్లు కలిపి 160



మందిని బదిలీ చేశారు.

11 మందిపై సస్పెన్షన్ వేటు, పలువురికి మెమోలు

అడవులను రక్షించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, స్మగ్లర్లకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇటీవల ముఖ్యమంత్రి ఆదేశించారు.

దీంతో అటవీశాఖ అధికారులు స్మగ్లర్లకు సహకరిస్తున్నారనే అభియోగాలతో ఇటీవల కాలంలో 11 మందిని అటవీశాఖ సస్పెండ్ చేసింది. సస్పెండైన వారిలో ఫారెస్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ స్థాయి నుంచి గార్డుల వరకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి మెమోలు జారీ చేశారు.

మొదటి పేజీ తరువాయి

సంక్షేమ పద్దు

లేకుండా జరిగిన విభజన వల్ల నష్టపోయామని అన్నారు. చారిత్రాత్మకమైన రాజధాని నగరం మన అమరావతి అని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అరకొర సాయం వల్ల సమస్యలు మరింత జఠిలమయ్యాయని మంత్రి యనమల పేర్కొన్నారు. బీసీ కార్పోరేషన్లకు ఈ బడ్జెట్ లో: రూ.3,000కోట్లు ప్రతిపాదించారు. కావుల సంక్షేమానికి :రూ.1000కోట్లు,

బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.100కోట్లు, ఆర్యవైశ్యుల సంక్షేమానికి రూ.50కోట్లు, క్షత్రియుల సంక్షేమానికి రూ.50కోట్లు, 71లక్షల మందికి ఉపకార వేతనాలు ఇస్తున్నామన్నారు. అందులో 14.5లక్షల ఎస్సీలు,2.8లక్షల ఎస్టీలు,36.9లక్షల బీసిలు, 11.5లక్షలు ఈబిసిలు, కావులు, 5.4లక్షల మైనారిటిలు, 2666మంది దివ్యాంగులకు ఉపకార వేతనాలు, ఉపకార వేతనాలపై రూ.2,833కోట్ల ఖర్చు చేస్తున్నామని, విదేశీ విద్య కింద 4528 విద్యార్థులకు లబ్ధి, ఎన్టీఆర్ విద్యాదరణ కింద రూ.143కోట్ల ఖర్చు. 9524మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుందన్నారు. నాలుగున్నరేళ్లలో 2,66,740మంది ఎస్సీలకు జీవనోపాధులు, జీవనోపాధులకు రూ.3795కోట్ల వ్యయం అయ్యిందన్నారు. ఎస్టీల జీవనోపాధులకు రూ.622కోట్ల వ్యయం. 5,42,333 మంది ఎస్టీలకు జీవనోపాధులు. 5ఏళ్లలో కార్పోరేషన్లు,ఫెడరేషన్ల ద్వారా రూ 4823కోట్లు వ్యయం అయ్యిందన్నారు. ఈ బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి రూ.1,304.43కోట్లు, ఈ బడ్జెట్ లో దివ్యాంగుల సంక్షేమానికి రూ.70కోట్లు, ఎస్సీ కాంపోనెంట్ లో కమ్యూనిటీ సౌకర్యాలకు రూ.600.56కోట్లు, 308కావు భవనాల నిర్మాణానికి రూ.123కోట్లు మంజూరు, ఎస్సీ సబ్ ప్లాన్‌కు రూ.14,367కోట్లు(28 శాతం వద్ధి), ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రూ.5385కోట్లు(29శాతం వద్ధి), బీసి సబ్‌ప్లాన్‌కు రూ.16,226కోట్లు(33 శాతం వద్ధి).



కొత్తగా డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటు : డ్రైవర్ల సాధికార సంస్థకు రూ 150కోట్ల కేటాయింవు, డ్రైవర్ల సామాజిక ఆర్థిక శ్రేయస్సే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద 50.11లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామన్నారు. 4ఏళ్లలో పింఛన్లపై రూ.24,618కోట్ల వ్యయమన్నారు. పెద్దకొడుకుగా ప్రతిఇంటి బాధ్యత ముఖ్యమంత్రి భుజాలపై వేసుకున్నారన్నారు.

అందుకే పించన్లను 5ఏళ్లలో 10రెట్లు పెంచారని, చంద్రన్న బీమా బడ్జెట్ రెండున్నర రెట్లు పెంచినట్లు వివరించారు. చంద్రన్న బీమాకు: రూ. 354కోట్ల కేటాయింవు వైద్య ఆరోగ్య రంగానికి రూ.10,032కోట్ల బడ్జెట్ కేటాయించామన్నారు. గత బడ్జెట్ కన్నా 18.53శాతం వద్ధి చెందిందన్నారు. మందుల కొనుగోళ్లకు రూ.402కోట్లు(గత బడ్జెట్‌లో రూ.300కోట్లు) పెంచినట్లు వివరించారు. ఎన్టీఆర్ వైద్యసేవ రూ.2.5లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచడంతోపాటు, ఎన్టీఆర్ వైద్యసేవ బడ్జెట్‌కు రూ.1,200కోట్లకు పెంవు (గత ఏడాది రూ.1,000కోట్లు), మానవ వనరుల విభాగానికి రూ.29,955కోట్లు (మొత్తం బడ్జెట్‌లో 11.5శాతం), ఎంఎస్ ఎంఈ రంగానికి రూ.1,000కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ఏడాది కన్నా వాణిజ్య పన్నులలో 14.61 వద్ధి చెందినట్లు తెలిపారు. అక్రమ మైనింగ్ నిరోధించి ఆదాయం పెంచామన్నారు. ఆధార్ ద్వారా సివిల్ సప్లయిస్‌లో రూ 2,585కోట్ల ఆదా అయినట్లు తెలిపారు. ప్రత్యేక హోదా రాష్ట్రాలలో అభివద్ధిపై ఖర్చు 61.5 శాతం కాగా అదే మన రాష్ట్రంలో అభివద్ధిపై ఖర్చు 72.4 శాతం అన్నారు. దేశంలోనే అత్యున్నతంగా సంక్షేమానికి 51.1 శాతం వ్యయం కాగా 2014-15లో జిఎస్ డిపిలో అప్పుల శాతం 28.33 శాతం, 2017-18లో జిఎస్ డిపిలో అప్పుల శాతం 27.83 శాతం, అప్పులు రూ.1,48,744కోట్ల నుంచి రూ 2,23,706కోట్లకు పెరిగాయన్నారు. భారత దేశం వద్దిరేటు 7.3 శాతం కాగా. ఏపిలో వద్దిరేటు 10.66 శాతం వుందన్నారు. దేశంలో వ్యవసాయం వద్ధి 2.4శాతం, ఏపిలో వ్యవసాయం వద్ధి 11శాతం, దేశంలో పారిశ్రామిక రంగం వద్ధి 7.1శాతం, ఏపిలో పరిశ్రమల వద్ధి 9.52 శాతం, దేశంలో సేవారంగం వద్దిరేటు 8.8శాతం, ఏపిలో సేవారంగం వద్ధి 9.57శాతం వృద్ధి చెందిందన్నారు.

లవర్ తిట్టిందని ఆటోలోనే.. పెట్రోల్ పోసుకుని కాల్చుకున్న ప్రియుడు



న్యూఢిల్లీ : ప్రియురాలితో ఫోన్‌లో గొడవపడి ప్రయాణిస్తున్న ఆటోలోనే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు ఓ 24 ఏళ్ల యువకుడు. అతనితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు కూడా ఈ ప్రమాదానికి గురయ్యారు. ప్రసుతం యువకుడి పరిస్థితి విషమంగా ఉండగా, మిగతా ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత ఆదివారం రాత్రి ఉత్తర ఢిల్లీలోని ఘాజియాబాద్‌కు చెందిన శివమ్(24), దగ్గరి బంధువైన అర్జున్‌తో కలిసి ఆటోలో తమ సోదరుడి ఇంటికి వెళ్తున్నాడు. మార్గమధ్యలో భగవాన్ సింగ్(60) అనే మరో వ్యక్తి ఆటో ఎక్కాడు. ఆటోలో ప్రయాణిస్తున్న శివమ్, కోల్‌కతాలో ఉన్న తన ప్రియురాలికి ఫోన్ చేశాడు. ఆమెతో మాట్లాడుతూ.. ఇద్దరు గొడవ పడ్డారు. మనస్థాపం చెందిన శివమ్ వెంటనే తన బ్యాగులో ఉన్న పెట్రోల్ బాటిల్‌ను తీసి ఒంటిపై పోసుకొని లైటర్‌తో నిప్పంటించుకున్నాడు. దీంతో ఆటోలో ఉన్న మరో ఇద్దరికి కూడా ఆ మంటలు తాకాయి. అప్రమత్తమైన ఆటో డ్రైవర్ ఆటో నిలిపి బయటకు దూకాడు. మంటలు ఆర్పి స్థానికుల సహాయంతో వారిని ఆస్పత్రికి తరలించారు. కాగ శివమ్ శరీరం 70 శాతం మేర కాలిపోయిందని, అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పారు.

మిగతా ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. శివమ్‌పై ఆత్మహత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

అరెస్ట్ వద్దు - విచారణ తప్పదు

సుప్రీంతో తీర్పుపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ స్పందించారు. ఇది ప్రజాస్వామ్య విజయమని ఆమె హర్షం వ్యక్తం చేశారు. వివాదం వివరాల్లోకి వెళ్తే... శారదా, రోజ్ వ్యాలీ చిట్ ఫండ్ స్కాంలపై రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక టీమ్ గతంలో విచారణ జరిపింది. అయితే సంబంధిత కంపెనీలను రాజీవ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ కాపాడిందని, నిందితులపై ఎలాం టి చర్యలు తీసుకోలేదని... ఆరోపణలు ఎదుర్కొ ంటున్న కంపెనీలతో పోలీసులు కుమ్మక్కయ్యారని సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. ఈ మేరకు సుప్రీంకు అఫిడవిట్ దాఖలు చేసింది. పూర్తి ఆధారాలను తమకు అందజేయలేదని, ఆధారాలను తారుమారు చేశారని రాజీవ్ కుమార్ పై అఫిడవిట్ లో ఆరోపించింది. ఈ నేపథ్యంలో, గత ఆదివారం రాజీవ్ కుమార్ నివాసం వద్దకు వెళ్లిన సీబీఐ అధికారులను కోల్ కతా పోలీసులు అదువులోకి తీసుకుని, కొన్ని గంటల పాటు నిర్బంధించిన సంగతి తెలిసిందే. దీంతో, సీబీఐ ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఆదివారం సాయంత్రం నుంచి ధర్నాకు దిగారు. కోల్ కతా పోలీస్ చీఫ్ పై తీసుకుంటున్న చర్యలు రాజ్యాంగాన్ని నీరుగార్చడమేనని ఆమె మండిపడ్డారు. సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ సందర్భంగా... సీబీఐకి రాజీవ్ కుమార్ నేతృత్వలోని సిట్ ఇచ్చిన డేటాలో పూర్తి వివరాలు లేవని సీబీఐ తరవున వాదించిన అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ తెలిపారు. మిస్ అయిన డాక్యుమెంట్లపై ప్రశ్నించాలని సీబీఐ యత్నించిందని... గత రెండేళ్లుగా పలుమార్లు సమన్లు పంపినా రాజీవ్ కుమార్ స్పందించలేదని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఈసీ నిర్వహించిన సమావే శానికి కూడా ఆయన హాజరు కాలేదని తెలిపారు. ఇదే సమయంలో, ఆయన పరారీలో ఉన్నారనే వార్తలు కూడా వినిపించాయని చెప్పారు. ఈ వాదలన్నీ విన్న తర్వాత సీబీఐ కీలక ఆదేశాలను జారీ చేసింది. రాజీవ్ కుమార్ ను సీబీఐ అరెస్ట్ చేయరాదని... ఇదే సమయంలో సీబీఐ విచారణకు ఆయన సహకరించాలని ఆదేశించింది.

ఏపీలో లోటు బడ్జెట్ తెలంగాణ మిగులు?



(అసెంబ్లీ,పార్లమెంట్)కు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం మంగళవారంనాడు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికల బడ్జెట్‌గానే చెప్పుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019-20 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆ రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌ను రూ. 2,26,177.53 కోట్ల మేర అంచనా వేశారు. గతేడాది కంటే ఈ ఏడాది బడ్జెట్ 18.38 శాతం పెరిగింది. మొత్తం బడ్జెట్ రూ. 2.26 లక్షల కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ. 1,80,369.33 కోట్లు(20.03 శాతం పెంపు), మూలధన వ్యయం రూ. 29,596.33 కోట్లు(20.03 శాతం పెంపు), రెవెన్యూ మిగులు రూ. 2099.47 కోట్లు(అంచనా), ఆర్థిక లోటు రూ. 32,390.68 కోట్లు(అంచనా)గా పేర్కొన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలు వర్గాలకు తాయిలాలు ప్రకటించారు.

తెలంగాణాలో హామీల అమలు బడ్జెట్?

ఈనెలలో తెలంగాణాలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదించేందుకు సర్కార్ నిర్ణయించింది. అయితే ఇక్కడ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు భారీ ఎత్తున బడ్జెట్ కేటాయించేందుకు ప్రభుత్వం ఇప్పటికే తీవ్రస్థాయిలో కసరత్తు ప్రారంభించింది. ఏపీకన్నా మిన్నగా బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ముఖ్యంగా గత ఎన్నికల్లో సంక్షేమ పథకాల అమలుతోనే తిరిగి రెండోసారి అధికారంలోకి వచ్చినందున ఈ సారి ఎన్నికల్లో ముఖ్యంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం కేసీఆర్ బడ్జెట్ రూపకల్పనకు దిశనిర్దేశించిన విషయం తెలిసిందే. ఈసారి కూడా తెలంగాణాలో మిగులు బడ్జెట్ ఉండే సూచనలు కనిపిస్తున్నారు. గత ఏడాది తెలమగాణాలో పూర్తి స్థాయి బ డ్జెట్ ఇలా ఉంది. రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.1,74,453 కోట్లు. రెవెన్యూ వ్యయం రూ. 1,25,454 కోట్లు. రాష్ట్ర ఆదాయం రూ. 73,751 కోట్లు. కేంద్ర వాటా రూ. 29,041 కోట్లు. రెవెన్యూ మిగులు అంచనా రూ. 5,520 కోట్లు. ద్రవ్య లోటు అంచనా రూ. 29,077 కోట్లు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు రూ. 2,643 కోట్లు. నీటిపారుదల రంగానికి రూ. 25 వేల కోట్లు. పంటల పెట్టుబడి మద్దతు పథకానికి రూ. 12 వేల కోట్లు. రైతు బీమా పథకానికి రూ.500 కోట్లు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 522 కోట్లు. బిందు తుంపర సేద్యం రూ. 127 కోట్లు. పౌరసరఫరాల శాఖకు రూ. 2946 కోట్లతో పాటు ఇతర రంగాలకు భారీగా కేటాయించారు. అయితే ఈ సారి వృద్దాప్య పెన్షన్‌ను భారీగా పెంచడం, అలాగే లబ్ధిదారుల అర్హత వయస్సు 57గా నిర్ణయించడంతో పెన్షన్ లబ్ధిదారుల పెరుగుదలను అనుసరించి బడ్జెట్ కేటాయించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, నిరుద్యోగ భృతి, కేసీఆర్‌కిట్స్, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాలు, ఆ వర్గాలకు కేటాయింపులు సైతం భారీగానే పెరగనున్నాయి.

ముఖ్యంగా ఇరిగేషన్ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న సీఎం కేసీఆర్ ఇందుకు భారీ బడ్జెట్ కేటాయింపులు నెరపాలని ఇప్పటికే ఆర్థికశాఖ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే!. దీనితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సైతం భారీ ఎత్తున కేటాయింపులుంటాయిని ఆర్థికశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

ఈ రాజకీయం దుర్మార్గం

చూసి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కోల్‌కతా పోలీసులు తన ధర్నాలో కూర్చున్నారని చెబుతున్నారని, కానీ వారు కూర్చోలేదన్నారు. కమిషనర్ ధర్నాలో ఉన్నారని కేంద్రం ఎలా చెబుతుందని ఎలా అంటారని ప్రశ్నించారు. నరేంద్ర మోడీని గద్దెదించి గుజరాత్‌కు పంపిస్తామని చెప్పారు. ఈ కేసుపై తాను ఢిల్లీలో పోరాడుతానని చెప్పారు. సుప్రీం కోర్టు తమకు అనుకూల తీర్పు ఇచ్చిందన్నారు.

అన్ని వ్యవస్థలను చేతిలో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏపీ, బెంగాల్, ఢిల్లీల అభివృద్ధిని బీజేపీ అడ్డుకుంటోందని ఆరోపించారు.



ఏపీ, తెలంగాణలకు ఎన్టీపీసీ పవర్ కట్ ?

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు గడువులోపు బకాయిలు చెల్లించకపోతే విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఎన్‌టీపీసీ హెచ్చిరించింది. ఫిబ్రవరి 9ని తుదిగడువుగా నోటీసుల్లో పేర్కొంది. ఈ మేరకు విద్యుత్ సరఫరా నియంత్రణ నోటీసులను ఎన్టీపీసీ ఆయా రాష్ట్రాలకు జారీ చేసింది. గత రెండు నెలల పైబడి బకాయిలు చెల్లించకపోవటం వల్లే వీటిని జారీ చేసినట్లు ఎన్టీపీసీ తెలిపింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి రూ. 7,859కోట్ల బకాయిలు పెండింగ్‌లు ఉన్నాయని ఎన్టీపీసీ వెల్లడించింది. ఇందులో అగ్ర భాగం రూ. 4,890 కోట్లు బకాయిలు కేవలం ఈ మూడు రాష్ట్రాల నుంచే రావాల్సి ఉందని కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు తెలిపారు. ఈ జాబితాలో ఉత్తర్రపదేశ్ తర్వాతి స్థానంలో ఉందన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ పోర్టల్‌లో పేర్కొన్న సమాచారం మేరకు.. ఎన్టీపీసీకే కాకుండా ఇతర విద్యుత్ సరఫరా కంపెనీలకు ఉత్తర్రపదేశ్ రూ. 6,127 కోట్లు బకాయి పడింది. రాజస్థాన్ రూ. 2404 కోట్లు, పంజాబ్ రూ. 1,041 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది.

నేడు మాస్టర్ ట్రైయినర్స్‌తో సీఎం సమావేశం

- కొత్త సర్పంచ్‌లకు ప్రత్యేక శిక్షణ
- ప్రగతిభవన్‌లో సమావేశం
- సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చే ట్రైయినర్‌లకు సీఎం మార్గనిర్దేశం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్‌లకు అవగాహన కల్పించేందుకు పంచాయతీరాజ్ శాఖలోని ట్రెయినర్‌లతో నెల 6వ తేదీన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమావేశం కానున్నారు. ప్రగతి భవన్‌లో జరిగే ఈ సమావేశానికి సుమారు 350 మంది పంచాయతీరాజ్ ఉద్యోగులు హాజరయ్యే అవకాశం ఉంది. కొత్తగా ఎన్నికలైన సర్పంచ్‌లకు గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం తదితర అంశాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన నూతన పంచాయతీరాజ్ చట్టం, ప్రభుత్వ లక్ష్యాలు, ప్రాధాన్యతా క్రమం తదితరాలపై అవగాహన కలిగించేందుకు ట్రెయినర్‌లకు తొలుత మార్గనిర్దేశనం చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. కేంద్రం నుంచి ఏయే పథకానికి ఎంత మేరకు నిధులు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు వాటాగా జమ చేసి విడుదల చేస్తుండడం, వాటిని పంచాయతీ అభివృాఎద్ధి పనులకు ఖర్చు చేస్తుండడం తదితరాలన్నింటిపై సర్పంచ్‌లకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ట్రెయినర్‌లతో సిఎం ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఇక్కడ అవగాహన చేసుకున్న అంశాలను వారు జిల్లాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమంలో వివరిస్తారు. పంచాయతీలు కొలువుదీరిన తర్వాత వారితో రాష్ట్ర స్థాయిలో ఒక సదస్సును నిర్వహించనున్నట్లు, దానికి స్వయంగా తాను హాజరుకానున్నట్లు గతంలోనే ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్నారు. దీనికి తోడు కొత్తగా సర్పంచ్‌లు అయినవారికి కొత్త పంచాయితీరాజ్ చట్టంతో పాటు ప్రభుత్వ ఆలోచనలపై విడతలవారీగా శిక్షణ ఇవ్వనున్నట్లు కూడా పేర్కొన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పారిశుద్ధం, కనీస సౌకర్యాలు తదితర అంశాలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతపై పంచాయతీరాజ్ అధికారులు ఈ శిక్షణా శిబిరాల్లో కొత్త సర్పంచ్‌లకు వివరిస్తారని కూడా పేర్కొన్నారు. ఆ ప్రకారం బుధవారం ప్రగతిభవన్‌లో సర్పంచ్‌లతో పాటు సుమారు 350 మంది పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది పాల్గొననున్నట్లు సమాచారం.


రాష్ట్ర పాలనలో పంచాయతీల పాత్ర, గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వం నుంచి, సర్పంచ్‌ల నుంచి ఏం ఆశిస్తున్నారు, జనాభా తక్కువగా ఉన్న గ్రామాలను సైతం ఎందుకు పంచాయతీలుగా ఏర్పాటు చేయాల్సి వచ్చింది, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, ఆశయాలను ఎలా సాధించాలి, పాలనలో ఎలాంటి మెలుకవలు నేర్చుకోవాలి, ప్రజలకు కావాల్సిన కనీస సౌకర్యాలకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వాలి, కొత్త పంచాయతీరాజ్ చట్టం ఏం చెబుతోంది, వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తదితర అంశాలపై కెసిఆర్ కూలంకషంగా వివరించనున్నట్లు సమాచారం.

ఏసీపీ మల్లారెడ్డిపై బదిలీ వేటు



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధిః తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన కోస్టల్ బ్యాంక్ డైరెక్టర్, ప్రముఖ వ్యాపారవేత్త, ఎన్నారై చిగురుపాటి జయరామ్ హత్య కేసు కీలక మలుపు తిరిగింది. జయరాం హత్య కేసులో నిందితుడిగా భావిస్తున్న రాకేష్‌రెడ్డితో సంబందం ఉన్నట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డిపై బదిలీ వేటు పడింది. ఈ విషయం గురించి రాచకొండ సీపీ మహేష్ భగవత్ మంగళవారం విలేరులతో మాట్లాడుతూ... నిందితుడు రాకేష్ రెడ్డి.. ఏసీపీ మల్లారెడ్డితో ఫోన్‌లో టచ్‌లో ఉన్నట్లుగా సమాచారం ఉందన్నారు. ఓ కేసు సందర్భంగా వీరిద్దరికి పరిచయం ఏర్పడిందని.. ఆ క్రమంలోనే నిందితుడు.. మల్లారెడ్డితో సంబంధాలు పెంచుకున్నాడని తెలిపారు. ఈ నేపథ్యంలో అంబర్‌పేట్ కార్ హెడ్ క్వార్టర్స్‌కు మల్లారెడ్డిని అటాచ్ చేసినట్లు సీపీ పేర్కొన్నారు. ఈ విషయమై లోతుగా విచారణ జరుపుతున్నామన్నారు. ఇక ఇబ్రహీంపట్నం ఏసీపీగా వనస్థలిపురం ఏసీపీ గాంధీ నారాయణకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌ను హైదరాబాద్ కమిషనర్ బదిలీ చేశారు.

జీవితరాజశేఖర్‌పై కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతి నిధిః జూబ్లీహిల్స్‌లో కారుపార్కింగ్ వివాదంపై కాంగ్రెస్ నేత కౌశిక్‌రెడ్డి స్పందించారు. తనపై జీవితారాజ శేఖర్ సోదరుడు గుణశేఖర్ చేయి చేసుకున్నాడని తెలిపారు. ఆ తర్వా తే తాను నెట్టేశానని చెప్పారు. తాను ముందు కొట్టినట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని ప్రకటించారు. గుణశేఖర్ తనను దూషిం చాడని ఆరోపించారు. అంతేకాకుం డా నా వ్యక్తిగత మర్యాదకు భంగం కలిగించిన జీవితారాజశేఖర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశానని వెల్లడించారు. కులం పేరుతో దూషించినందుకే మా కారు డ్రైవర్ అట్రాసిటి కేసు పెట్టాడని కాంగ్రెస్ నేత కౌశిక్ రెడ్డి స్పష్టంచేశారు.

కుల సంఘాల్లో కేసీఆర్ చిచ్చుపెడుతున్నారు : వీహెచ్



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతి నిధిః ప్రధాని మోదీ బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ నేత వీహెచ్ విజ్ఞప్తి చేశారు. కుల సంఘాల్లో కేసీఆర్ చిచ్చుపెడుతున్నారని ఆయన ఆరోపించారు. మా కుల సంఘాల్లో కేసీఆర్ రాజకీయం చేస్తే వాళ్ల కులసంఘాల్లో మేము కూడా రాజకీయం చేస్తామని హెచ్చరించారు.

30 అంశాల్లో రైతుల నుంచి సమాచార సేకరణ

- ఆన్‌లైన్‌లో అన్నదాతల వివరాలు నమోదు
- పంటకాలనీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు
- రైతును రాజును చేయాలనుకుంటున్న సీఎం కేసీఆర్
- ఆదిశగా ఒకొక్క అడుగు ముందుకు ...





హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఫిబ్రవరి నుంచి మార్చి నెల చివరి వరకు ప్రతీ రైతు సమాచారాన్ని ప్రత్యేక సర్వే ద్వారా సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతుల భూముల పూర్తి వివరాలతో పాటు, మొత్తం 30 అంశాల మీద రైతు సర్వే జరగనుంది. సర్వే తర్వాత వచ్చిన రిపోర్టు ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ క్రమంలో రైతుల వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరచనున్నారు. రైతును రాజుగా చూడాలన్నదే తన ఆశయమంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఆదిశగా ఒక్కో అడుగు వేస్తున్నారు. ఒకవైపు బంజరు భూముల్లో సిరులు పండించేందుకు ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతూనే, మరోవైపు నుంచి సాగులోకి వచ్చే భూముల్లో ఎలాంటి పంటలు పండుతాయో వ్యవసాయ శాస్త్రవేత్తలతో పరిశోధనలు చేయిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులతో సీఎం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. పంట కాలనీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలపై వారితో చర్చించారు. రాష్ట్రంలో మెజారిటీ భాగం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనంసాగిస్తారు. వర్షాలు కురిస్తేనే పంటలు పండే పరిస్థితి. పంటలు పండిస్తేనే చాలా మందికి కూలీ దొరికేది. లేదంటే ఉపాధి కోసం పరాయి రాష్ట్రాలకు, గల్ఫ్ దేశాలకు వలసపోవడం తప్ప మరో దారిలేదు. తెలంగాణలో ఇలాంటి దుస్థితిని లేకుండా చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కంకణం కట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణిగా మార్చాలనే కసితో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. బంజరు భూములను సాగులోకి తేవడం తెచ్చి వ్యవసాయాన్ని పండగ చేయాలని తపన పడుతున్నారు. నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ తీరు, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. అందుకోసం రైతుల పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, భూసారం, నీటివనరులు, పంటల సాగు, మార్కెటింగ్ వివరాలు మొత్తం అందుబాటులోకి వస్తాయని, తద్వారా ద్వారా అసలు రైతులకు ఏం అవసరమో తేలిపోతుందనే ఆలోచనకు వచ్చారు. ఇందులో భాగంగానే ఇటీవల రాష్ట్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతోపాటు, డీఆర్‌డీఏ, సెర్ప్, పరిశ్రమలు, మార్కెటింగ్ అధికారులతోపాటు అన్ని జిల్లాల వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించి రైతు సమగ్ర సర్వే అవసరం, ఆవశ్యకతను వివరించారు. ఇందుకుసంబంధించిన ప్రొఫార్మను తయారు చేసి అందచేశారు.

సూర్యాపేట-కోదాడ మీదుగా రైలుమార్గం ఏర్పాటు చేయాలి

సీఎస్‌కు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ వినతి



సూర్యాపేట: నడికుడి, బీబీనగర్ రైలు మార్గం నుంచి నకిరేకల్, సూర్యాపేట, కోదాడ మీదుగా జగ్గయ్యపేట వరకు నూతన రైలు మార్గం ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ కోరారు. హైద్రాబాద్‌లో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీఎస్ ఎస్‌కె. జోషికి అందజేసిన అనంతరం మాట్లాడారు. నూతన రైలు మార్గం వలన హైద్రాబాద్, విజయవాడ ప్రాంతాలకు వెళ్లే వారికి ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. నూతన రైలు మార్గంతో ప్రమాదాలు కూడా తగ్గుముఖం పడుతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా సూర్యాపేట, కోదాడ, నకిరేకల్ ప్రాంతాలు అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందుతాయని వివరించారు. ఈ విషయమై ఇప్పటికే కేంద్ర రైల్వేమంత్ర పీయూష్ గోయల్, మాజీ రైల్వే జీఎం వినోద్‌కుమార్‌కు విన్నవించినట్లు తెలిపారు.


ఎంపీ కవితకు మరో అరుదైన గౌరవం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః జాతీయ స్థాయిలోని పలు విశ్వవిద్యాలయాల విద్యార్థులతో కేరళ అసెంబ్లీ నిర్వహిస్తున్న సదస్సులో ప్రసంగించాల్సిందిగా నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవితకు ఆహ్వానం అందింది. ఇటీవల ఉత్తమ పార్లమెంటరీయన్‌గా అవార్డు అందుకున్న కవిత, కేరళ అసెంబ్లీ వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందడం మరో అరుదైన గౌరవం కిందే భావించాలి. ఈ కార్యక్రమంలో కవితను పాల్గొనాలని ఆహ్వానిస్తూ, కేరళ అసెంబ్లీ స్పీకర్ పి శ్రీరామకృష్ణన్ , ఆహ్వాన లేఖ పంపారు. కేరళ అసెంబ్లీ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహిస్తున్న ఈ సదస్సును ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించనున్నారు. తొలిరోజు మధ్యాహ్నం జరిగే సదస్సులో క్యాస్ట్ అండ్ ఇట్స్ డిస్కంటెంట్స్ అనే అంశంపై కవిత ప్రసంగించనున్నారు. కేరళ సీఎంతో పాటు దేశం లోని వివిధ రాష్ట్రాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మె ల్యేలు కూడా సదస్సుకు హాజరుకానున్నారు. సామాజికంగా, రాజకీయంగా క్రియాశీలకంగా ఉండే సుమారు రెండు వేల మంది విద్యార్థులను ఈ సద స్సుకు హాజరుకానున్నారు. కేరళ అసెంబ్లీ డైమండ్ జూబ్లీ ఉత్సవాలను గత ఏడాది ఆగస్టులో రాష్ట్రపతి రాంనాథ్‌కోవింద్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉత్సవాల్లో భాగంగా అనేక సెమినార్లు నిర్వహించనున్నారు. మొదటి సెమినార్ గత ఏడాది ఆగస్టు 6,7,8 తేదీల్లో ఎస్సీ,ఎస్టీల సాధికారత సవాళ్లు అనే అంశంపై జరిగింది. ఇప్పుడు రెండో సెమినార్ ఈనెల 23 నుంచి 25 వరకు జరగనుంది. యువతలో ప్రజాస్వామిక విలు వలు, జీవన విధానం, ప్రజాస్వామిక ఆలోచనా ధృక్పథాన్నిపెంపొం దించే లక్ష్యం వంటి అంశాలపై ఈ సెమి నార్‌లో చర్చిస్తారు. కేరళ అసెంబ్లీ, ఆ రాష్ట్ర ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు సం యుక్తంగా ఎంఐటీవరల్డ్ పీస్ యూనివర్శిటీ, పూణే సాంకేతిక సహకారంతో ప్రజాస్వామ్యంపై ఉత్సవాలను నిర్వహిస్తున్నాయి.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే వినయ్


సోదరుడి కూతురి వివాహానికి ఆహ్వానం



హైదరాబాద్, సూర్యపరధాన ప్రతి నిధిః వరంగల్ పశ్చిమ ఎమ్మె ల్యే దాస్యం వినయభాస్కర్ ముఖ్య మంత్రి కే. చంద్రశేఖర్‌రావును కలిశారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రిని కలిసిన వినయభాస్కర్ తన సోదరుడు, దివంగత నేత ప్రణయభాస్కర్ కూతురు వివాహానికి ఆహ్వానిం చారు. ఈనెల 14న ప్రముఖ కాంట్రాక్టర్‌సత్యమూర్తి కుమారుడు రంజిత్, ప్రణయభాస్కర్ కూతురు అపూర్వ వివాహం హైదరాబాద్‌లో జరుగనుంది. ఈ వివాహానికి హాజరు కావాల్సిందిగా వినయ్ భాస్కర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందించారు.

చంద్రబాబు, కుమారస్వామికి గుణపాఠం

కేంద్రమాజీ మంత్రి దత్తాత్రేయ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః శారదా, రోజ్‌వ్యాలీ చిట్‌ఫండ్ కుంభకోణాలకు సంబంధించి కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను విచారించేందుకు అనుమతించాలంటూ సీబీఐ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారించిన సంగతి తెలిసిందే. సీబీఐ ఎదుట కోల్‌కతా కమిషనర్ హాజరు కావాల్సిందేనని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సుప్రీం తీర్పుపై కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ దత్తాత్రేయ స్పందించారు. ఇది ప్రజాస్వామ్య విజయం. అంతర్యుద్ధానికి, రాజ్యాంగ సంక్షోభానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ యత్నించారు. బెంగాల్ ఒక దేశమన్నట్లు వ్యవహరించరాదు అని హితవు పలికారు. బెంగాల్ సీఎం, డీజీపీ, కోల్‌కత పోలీస్ కమీషనర్ కలిసి దీక్ష పేరుతో నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. శారదా చిట్‌ఫండ్ కుంభకోణంలో శిక్ష తప్పించుకోవడానికే సీబీఐ అధికారులపట్ల దారుణంగా వ్యవహరించారు. నేరస్తులవలె లాక్కెళ్లారు. కానీ, అసలు నేరస్తులకు మాత్రం రక్షణ కల్పించారు. చివరకు సత్యమే జయించింది. మమతా బెనర్జీకి ఇక ముఖం చెల్లదు. వినశకాలే విపరీత బుద్ధి అని వ్యాఖ్యానించారు. సుప్రీం తీర్పు ప్రకారం రాజీవ్ కుమార్ విచారిస్తే నిజం నిరూపణ అవుతుందన్నారు.

ఏపీ సీఎం చంద్రబాబు, అఖిలేష్ యాదవ్, కుమారస్వామి, దేవేగౌడకు ఇదొక గుణ పాఠం. ఈ తీర్పు వారికి చెంపపెట్టు అని దత్తాత్రేయ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పాలనా వైఫల్యాలనుంచి దృష్టి మళ్లించడానికే చంద్రబాబు కేంద్రం ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని ఆరోపించారు. మమతకు మద్దతు తెలుతున్నారేతప్పా... అంతకుమించి ఏమీ లేదు అని దత్తాత్రేయ ఒక ప్రకటలో తెలిపారు.

రైతుబంధు అమలుపై కేంద్రం ఆరా

సీఎస్‌తో కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి భేటీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషితో కేంద్ర వ్యవసాయ శాఖ అదనపు కార్యదర్శి వసుధా మిశ్రా ఇవాళ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అమలు విషయంపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని ఎలా అమలు చేశారు? అనే విషయాలతో పాటు ఇతర విషయాలను వసుధా మిశ్రా.. ఎస్‌కే జోషిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతులకు ప్రత్యేక ఆర్థిక సాయం చేయనున్నట్లు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. 2 హెక్టార్లలోపు (ఐదు ఎకరాలు) ఉన్న ప్రతి రైతుకు ఏటా రూ. 6 వేలు ఆర్థిక సాయం చేయనున్నారు. ప్రత్యక్షంగా రైతుల బ్యాంకు ఖాతా ల్లోకి నగదు బదిలీ కానుంది. రూ. 2 వేల చొప్పున మూడు వాయిదాల్లో చెల్లిం వు చేస్తామని పేర్కొన్నారు. పేదలైన 12 కోట్ల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండా మూడు విడుతల్లో నేరుగా నగదును జమ చేయనున్నారు. డిసెంబర్ 1, 2018 నుంచి ఈ పథకం అమలు కానుంది. అయితే 2019-20 ఆర్థిక సంవత్సరానికి రూ. 75 వేల కోట్లు, 2018-19 సంవత్సరానికి రూ. 20 వేల కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే!..

సమగ్ర నివేదిక రూపొందించండి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో పర్యటిం చనున్న 15 వ ఆర్థిక సంఘానికి సమర్పించడానికి వివిధ శాఖల అధికారులు తగు నివేదికలు రూపొందించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణా రావు కోరారు. మంగళవారం సచివాలయంలో 15 వ ఆర్థిక సంఘానికి సమర్పించ వలసిన నివేదికపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి అజయ్ మిశ్రా, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజే శ్వర్ తివారి, డి.జి.పి. యం.మహేందర్ రెడ్డి, జి.ఎ.డి. ముఖ్య కార్యదర్శి అధర్ సిన్హా, వాణిజ్య శాఖ ముఖ్య కార్యదర్శి సోమేశ్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి శాంతి కుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, రహదా రులు భవనాల శాఖ ముఖ్య కార్య దర్శి సునీల్ శర్మ, కార్యదర్శులు బి.వెంక టేశం, నవీన్ మిత్తల్, బెనహర్ మహేశ్ దత్ ఎక్కా, పి.సి. సి.ఎఫ్, పి.కె.ఝా తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ ముఖ్య కార్య దర్శి మాట్లాడుతూ ఎన్.కె.సింగ్ నేతృత్వంలోని 15 వ ఆర్థిక సంఘం ఈ నెల 18 నుండి 20 వరకు పర్యటిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా 19 సీఎం కె.చంద్రశేఖర్ రావు సమక్షంలో వివి ధ శాఖల అధి కారులతో సమా వేశం అవుతారని తెలిపారు. 20 న ఆర్థిక నిపుణులతో సమావేశమైన అనంతరం క్షేత్ర పర్యటన చేస్తారని తెలిపారు.



నేటి నుంచి శిల్పారామంలో ఉమెన్ ఆఫ్ ఇండియా ఆర్గానిక్ ఫెస్టివల్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నగరంలో ఉమెన్ ఆఫ్ ఇండియా ఆర్గానిక్ ఫెస్టివల్ జరుగనుంది. ఐదు రోజులపాటు నిర్వహించ నున్నారు. ఫిబ్రవరి 6 నుంచి 10త తేదీ వరకు శిల్పారామంలో ఉమెన్ ఆఫ్ ఇండియా ఆర్గానిక్ ఫెస్టివల్ ను నిర్వహించేందుకు కేంద్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ చర్యలు చేపట్టింది. ఈ ఫెస్టివల్ ను ప్రతి సంవత్సరం ఢిల్లీలో నిర్వహించేవారు. అయితే ఈసారి హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.జగదీశ్వర్ తెలిపారు. ఉమెన్ ఆఫ్ ఇండియా ఆర్గానిక్ ఫెస్టివల్ ఏర్పాట్ల గురించి సంచాలకులు బోయ విజయేందిరతో కలసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సేంద్రియ పద్ధతుల్ని ప్రోత్సహించి ఆరోగ్య భారతాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 150 మంది మహిళా ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని పేర్కొన్నారు. సేంద్రియ రంగంలో కృషి చేస్తున్న మహిళలు ఇక్కడ ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేసి.. సేంద్రియ సాగు ఉత్పత్తులు, విత్తనాలు, బేకరీ ఉత్పత్తులు, తినుబండారాలను ఇక్కడ ప్రదర్శిస్తారని తెలిపారు. 5 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఉదయం 10 నుంచి రాత్రి10 గంటల వరకు స్టాళ్లు తెరిచి ఉంటాయని చెప్పారు.

చంద్రబాబు జీవితం మోసపూరితం :బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ' కన్నా '



రాజాం,మేజర్‌న్యూస్ : చంద్రబాబు జీవితం అవినీతిమయం, కుట్రపూరితం,మోసపూరితమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు.మంగళవారం ' ప్రజా చైతన్య బస్సు యాత్ర 'లో భాగంగా ఆయన శ్రీకాకుళం జిల్లా రాజాంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన చంద్రబాబునాయుడుపై తీవ్ర విమర్శలు చేశారు. మోదీ సహకారంతో 2014లో గద్దెనెక్కిన చంద్రబాబు రాష్ట్రాన్ని పూర్తిగా అవినీతిమయం చేశారని మండిపడ్డారు. ఇసుక మాఫీ, గనుల మాఫీయాలతో రాష్ట్రాన్ని జన్మభూమి కమిటీలు దోచుకుతింటున్నాయని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల నిధులు రాష్ట్రానికి కేటాయిస్తున్నా చంద్రబాబు మాత్రం కేంద్రం నుంచి నిధులు రావడంలేదని అసత్యప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రానికి ఇంతవరకు కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు ఇవ్వని నిధులు మోదీ ప్రభుత్వం ఇచ్చిందని, వాటిని చంద్రబాబు దారి మళ్లించి దోచుకుతింటున్నారని విమర్శించారు.పోలవరం నిర్మాణంతో పాటు నేషనల్ హైవేల నిర్మాణం, ఏయిర్‌పోర్టులు కేంద్రం నిర్మిస్తుండగా అవి తామే నిర్మిస్తున్నామని రాష్ట్ర ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని అన్నారు.ప్రధాన మంత్రి నిస్వార్థంగా రాష్ట్రానికి 10 సంవత్సరాల్లో ఇవ్వాల్సిన నిధులను 5 సంవత్సరాల్లోనే కేటాయించారని తెలిపారు. రాష్ట్రాన్ని చంద్రబాబు ఆయన కుమారుడు నిధులను దారి మళ్లిస్తున్నా రని ధ్వజమెత్తారు.

అమరావతి సిగలో మరో రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు

- మాలక్ష్మి నేతత్వంలో అంతర్జాతీయ విద్యాసంస్థ, ఐదు నక్షత్రాల హొటల్
- ప్రముఖుల సమక్షంలో నేడు భూమి పూజ
- సామాజిక బాధ్యత మేరకు సేవా కార్యక్రమాలు
- స్టార్ హొటల్ కోసం హిల్టన్‌తో ఒప్పందం
- గ్లెండేల్ భాగస్వామ్యంతో బోర్డింగ్ స్కూల్



విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతి రాజధాని సిగలో మరో రెండు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు చేరబోతున్నాయి. మాలక్ష్మి గ్రూవు నేతత్వంలో అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థతో పాటు ఐదు నక్షత్రాల హోటల్ సైతం నవ్యాంధ్రలో ఏర్పడనున్నాయి. పెట్టుబడుల ఆకర్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్థలకు భూములు కేటాయించగా, మాలక్ష్మి గ్రూప్ తనదైన శైలిలో వేగంగా ముందడుగు వేసింది. నిర్ణీత కాలంలోనే ప్రతిష్టాత్మక సంస్థలను ఏర్పాటు చేసేలా యుద్ధ ప్రాతిపదికన కార్యక్రమాలను వూర్తి చేస్తోంది. ప్రతిష్టాత్మక సంస్థలకు సంబంధించిన భూమి వూజ బుధవారం జరగనుంది. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో మాలక్ష్మి డబుల్ ట్రీ బై హిల్టన్ పేరిట ఏదు నక్షత్రాల హోటల్ రూవుదిద్దుకోనుందని ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు వై. హరిశ్చంద్ర ప్రసాద్ తెలిపారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక హంగులతో మాలక్ష్మి డబుల్ ట్రీ అమరావతికే ప్రతిష్టాత్మకంగా అవతరించనుందన్నారు. 2000 మంది ఏకకాలంలో వీక్షించగలిగేలా కన్వేన్షన్ సెంటర్, వరల్డ్ క్లాస్ స్విమ్మింగ్ వూల్, సర్వీస్ అపార్ట్ మెంట్స్ సైతం ఈ నిర్మాణంలో అంతర్భాగంగా ఉంటాయన్నారు. నిజానికి రాష్ట్రాధినేత చంద్రబాబు నాయిడు పలు సంస్థలకు భూములు కేటాయించినప్పటికీ వివిధ ఒప్పందాల తదుపరి తాము తొలిగా భూమివూజకు రాగలగటం ఆనందాన్ని ఇస్తుందని హరిశ్చంద్ర ప్రసాద్ పేర్కోన్నారు. మా లక్ష్మి ముఖ్య కార్యనిర్వహణ అధికారి సందీప్ మండవ మాట్లాడుతూ ఐదు నక్షత్రాల హోటల్ రంగంలో అగ్రగామి బ్రాండ్గా పేరు గాంచిన హిల్టన్‌తో తాము భాగస్వామ్యం అయ్యామన్నారు. మరోవైవు ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో మాలక్ష్మి గ్లెండేల్ పేరిట నిర్మించనున్న అంతర్జాతీయ విద్యాసంస్థను రానున్న విద్యాసంవత్సరం నాటికే అమరావతి వాసులకు అందుబాటులోకి తీసుకురావాలన్న ధ్యేయంతో వేగంగా ముందడుగు వేస్తున్నామని మండవ పేర్కోన్నారు. ఇందుకోసం రూ 80 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. గ్లెండేల్ విద్యాసంస్థల డైరెక్టర్ అంజుమ్ బాబూఖాన్ మాట్లాడుతూ ఇక్కడ కేంబ్రిడ్జ సిలబస్‌ను చిన్నారులకు బోధించటం జరుగుతుందని, విద్యార్థి ఉపాధ్యాయిల నిష్పత్తి పరంగానూ తాము నూతన అధ్యాయానికి నాంది పలుకుతున్నామని తెలిపారు. సాధారణ బోర్డింగ్ విధానానికి భిన్నంగా చిన్నారులు తమ తల్లిదండ్రులకు దగ్గరగా ఉండేలా డే బోర్డింగ్, వీక్ బోర్డింగ్ వంటి సేవలను అందుబాటులో ఉంటాయన్నారు.






డే బోర్డింగ్‌లో మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తామని, వీక్ బోర్డింగ్ సోమవారం ఉదయం ప్రారంభమై శుక్రవారం సాయంత్రం ముగుస్తుం దని అంజుమ్ బాబూఖాన్ తెలిపారు. సీడ్ల యాక్సిస్ రోడ్డులో తిరుమల తిరుపతి దేవస్థానముల నేత త్వంలో నిర్మాణం జరువుకుంటున్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ఎదురుగా ఫిబ్రవరి ఆరవ తేదీన బుధవారం భూమివూజ చేపట్టనున్నామని హరిశ్చంద్రప్రసాద్ వివరించారు. ఈ వెంచర్ల ద్వారా అద్భుత అమరావతి నిర్మాణంలో తాము భాగస్వాములం అవుతున్నందుకు సంతోషంగా ఉందని, తమకు నిరంతర సహకారం అందిస్తూ అమరావతి నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమి స్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు, పంచా యితీరాజ్ శాఖ మంత్రి లోకేష్‌లకు ఈ సందర్భంగా క తజతలు తెలువుతున్నామన్నారు. సిఎంకు చేదోడుగా వ్యవహరిస్తున్న మంత్రి నారాయణ, సిఆర్‌డిఎ కమీషనర్ శ్రీధర్, ఇతర అధికారుల సేవలు కూడా మరువలే మన్నారు. మరో వైపు సామాజిక బాధ్యతను గుర్తెరిగి మాలక్ష్మి, గ్లెండేల్ సంస్థలు అమరావతి ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని నిర్ణయిం చాయి. ఈ క్రమంలో తొలుత తుళ్ళూరు మండలంలోని పాఠశాలను ఎంపిక చేసుకోగా, దశలవారీగా ఈ సంఖ్యను పెంచాలని నిర్ణయించారు. మరోవైపు రాజధాని పరిధిలోని మూడు మండలాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలోని 100 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేలు ఉపకార వేతనంగా ఇవ్వాలని నిర్ణయించామని గ్లెండేల్ విద్యాసంస్థల అధినేత సల్మాన్ బాబూఖాన్ తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ఐదుగురు మెరిట్ విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు.

కార్పొరేషన్లు లేని బీసీ సామాజిక వర్గాలకు ఆర్థిక చేయూతలో ప్రాధాన్యం

అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



అమరావతి, సూర్య ప్రతినిధి : కొత్తగా ఏర్పాటైన బీసీ కార్పొరేషన్ల పరిధిలోకి రాని, కార్పొరేషన్లు లేని బీసీలకు ప్రభుత్వ ఆర్థిక పథకాల అమలులో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను మంగళవారం ఆదేశించారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని సీఎం భరోసా ఇచ్చారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం చేస్తున్న బీసీ కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్న ఆర్థిక చేయూత కార్యక్రమాలలో బీసీ కార్పొరేషన్ల పరిధిలోకి ఇంకా తీసుకురాని బీసీ సామాజిక వర్గాలయిన సూర్యబలిజ, కూరాకుల, అచ్చుకట్లవాండ్ల, జక్కల సామాజిక వర్గాలకు ఎక్కువ ప్రాముఖ్యతనివ్వాలని సీఎం చంద్రబాబు కోరారు. ఆయా సామాజిక వర్గాల నుంచి వచ్చిన అభ్యర్థనలు, ప్రతిపాదనల మేరకు ముఖ్యమంత్రి తక్షణం స్పందించారు. బీసీ ఫెడరేషన్లను బీసీ సామాజిక వర్గాల కార్పొరేషన్లుగా ఉన్నతీకరణ చేసిన తమ ప్రభుత్వం పథకాల ఫలాలు అందరికీ అందాలన్న ఆకాంక్షతో పనిచేస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు.

అంగన్‌వాడీలకు సకల సౌకర్యాలు



మంత్రి పరిటాల సునీత

వెలగవూడి, సూర్య ప్రతినిధి : శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు పోతుల సునీత అంగన్ వాడీ కేంద్రాలలో సౌకర్యాలపై అడిగిన ప్రశ్నకు మంత్రి పరిటాల సునీత సమాధానమిచ్చారు. మన రాష్ట్రంలో 55 వేల, 607 అంగన్వాడీ కేంద్రాలు వున్నాయని, అందులో 53 వేల, 347 కేంద్రాలలో టాయిలెట్లను ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. అలానే 54 వేల,951 కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, 54 వేల, 784 కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని, మిగిలిన 2 వేల, 260 కేంద్రాలలో టాయిలెట్లను, 656 కేంద్రాలలో త్రాగునీరు మరియు 823 కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ కేంద్రాలలో పనులు జరుగుతున్నాయని, అద్దె భవనాలలో వుండే అంగన్వాడీ కేంద్రాల యొక్క అద్దెను ఆలస్యం కాకుండా చెల్లించడానికి ప్రధాన కార్యాలయం నుండి నేరుగా భవన యజమానుల బ్యాంకు ఖాతాలకు నవంబర్ నెల నుండి చెల్లించడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

నేను నిజాయితీగా పనిచేస్తున్నా

డీజీపీ ఠాకూర్



విజయవాడ, సూర్య బ్యూరో : తన కులం ఇక్కడ ఎక్కడా లేదని, నిజాయితీగా పనిచేస్తు న్నానని, డీజీగా ఉన్నప్పటి నుంచి అందరికీ తెలుసునని ఏపీ డీజీపీ ఠాకూర్ అన్నారు. మంగళవారం తిరుపతిలో ఆరు రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారుల సమావేశం జరిగిం ది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, చత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికల భద్రత విషయంపై చర్చలు జరిపినట్లుగా సమాచారం. మావోయిస్టుల కదలికలు, పోలీస్ సిబ్బంది తరలింపుపై చర్చలు జరిపినట్లు తెలియవచ్చింది. ఈ సందర్భంగా ఏపీ డీజీపీ మాట్లాడుతూ పోలీసులకు కులం లేదని, తమది ఖాకీ కులం అని అన్నారు. డ్యూటీలో చేరిన రోజే కులాన్ని పక్కన పెడుతామని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు నిర్దేశం ప్రకారమే ప్రమోషన్ల విషయంలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమోషన్లపై జ్యుడీషియల్ స్క్రూటినీ ఉంటుం దని, ఈసీ నుంచి రాతపూర్వకంగా వస్తే రిప్లే ఇస్తామని డీజీపీ స్పష్టంచేశారు. ఒక సామాజికవర్గానికి చెందిన, 35మంది సీఐలకు డీఎస్పీలుగా ప్రమోషన్ ఇచ్చారని సోమవారం ఢిల్లీలో జగన్ ఆరోపించిన విషయం తెలిసిందే. డీజీపీ ఠాకూర్ పోలీసు యంత్రాంగాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శిం చారు. ఏపీలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలంటే, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఏడీజీని బాధ్యతల నుంచి తప్పించాలని ఎన్నికల సంఘాన్ని జగన్ డిమాండ్ చేసిన విషయం విధితమే

కృష్ణాజలాల లిఫ్ట్ నిర్మాణంపై పురోగతి



ఉపముఖ్యమంత్రి కే.ఈ క్రిష్ణమూర్తి

వెలగవూడి, సూర్య బ్యూరో : పత్తికొండ, డోన్, కోడుమూరు,ఆలూరు పరిధిలోని 68 చెరువులకు హెచ్‌ఎన్ఎస్ఎస్ ద్వారా క్రిష్ణా జలాలు నింపే లిఫ్ట్ నిర్మాణ వురోగతి పై ఉపముఖ్యమంత్రి కే.ఈ క్రిష్ణమూర్తి, ఇరిగేషన్ శాఖ మంత్రి దేవినేను ఉమామహేశ్వరావు సమీక్ష నిర్వహించారు. సచివాలయం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శశిభూషన్ కుమార్, కర్నూలు ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టర్ కోయా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. మార్చి చివరి నాటికి లిఫ్ట్ నిర్మాణం వూర్తి చేసి క్రిష్ణా జలాలను గ్రావిటీ ద్వారా చెరువులకు నింపే కార్యక్రమాన్ని ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు ఉపముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖామాత్యులు దేవినేని ఉమామహేశ్వరావు లక్ష్యాన్ని విధించారు. డెలివరీ ట్యాంక్‌తో పాటు కెనాల్, పైప్ లైన్‌వర్క్‌ను యుద్ధ ప్రాతిపదికన వూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. డెలివరీ ట్యాంక్ నిర్మాణానికి భూసేకరణ సమస్య వుందని కాంట్రాక్టర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యకు రెండు రోజుల్లో అధికారులు పరిష్కరిస్తామన్నారు. ఇందుకు అవసరమైన 78 లక్షలను వెంటనే విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశిం చిన గడువులోగా ప్రాజెక్టు వూర్తి చేస్తానని ప్రభుత్వానికి కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు. కర్నూలు పశ్చిమ ప్రాంతానికి సాగు మరియు త్రాగు నీరు అందిం చడానికి ఈ ప్రాజెక్టు నిర్మాణం చాలా కీలకమని కే.ఈ. క్రిష్ణమూర్తి అన్నారు.

12న ఎస్టీ సాధనకోసం వాల్మీకి, బోయల ఛలో ఢిల్లీ

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి సత్వరం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లతో ఈనెల 12వ తేదీన ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తామని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన చేశారు. అత్యంత ప్రాచీన గిరిజన తెగగా ఎప్పటి నుంచో ఆధారాలున్నా, వాల్మీకి, బోయలు నేటికీ గిరిజనులుగా గుర్తింపు పొందకపోవడం విచారకమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని వాల్మీకి, బోయల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీచేత అధ్యయనం చేయించిందన్నారు. వాటి ఆధారంగా రాష్ట్ర కేబినెట్‌లో ఈ సమస్యను చర్చించి సానుకూల నిర్ణయం సానుకూల నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ రాష్ట్ర శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మకమన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 12వ తేదీ ఢిల్లీలో ధర్నా నిర్వహించడానికి వాల్మీకి సంఘాల నాయకులు నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి, బోయలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని మంత్రి కాలవ శ్రీనివాసులు పిలువునిచ్చారు.

లబ్దదారులకు డీకేటీ పట్టాలు పంపిణీ: సోమిరెడ్డి



నెల్లూరు, సూర్య ప్రతినిధి : మనుబోలులో లబ్ధిదారులకు డీకేటీ పట్టాలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లా డుతూ సీజేఎఫ్ఎస్ రద్దు చేసి జిల్లాలో 65 వేల మందికి పైగా పేదలకు 69 వేలకు పైగా ఎకరాలపై భూయాజమాన్య హక్కులు కల్పించామన్నారు. బోగోలులో జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సభలోనే పట్టాతో పాటు ఎలక్ట్రానిక్ పాస్ బుక్, భూమికి సంబంధించిన స్కెచ్ అందజేశామన్నారు. మనుబోలు మండలంలోని కొన్ని గ్రామాలకు సంబంధించి మిగిలిన 360 పట్టాలను మంగళవారం పంపిణీ చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 7,600 ఎకరాలకు పైగా భూములకు సంబంధించి డీకేటీ పట్టాలు మంజూరు చేశామన్నారు. డీకేటీ పట్టాల పంపిణీ రెండో విడతకు సంబంధించి ప్రక్రియ త్వరితగతిన జరుగుతోందన్నారు. మూడు రోజుల పాటు సర్వేపల్లి నియోజకవర్గంలో 52 వేల మంది ఆడపడుచులకు రూ.52 కోట్ల పసువు-కుంకుమ కానుక చెక్కులు పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.10 కోట్లు పంపిణీ చేశామన్నారు. పింఛన్లు, పసువు-కుంకుమ కానుక పంపిణీ కార్యక్రమం పండగలా సాగిందన్నారు. బండేపల్లి కాలువ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ వూర్తయింది.త్వరలో పనులు ప్రారంభమ వుతున్నాయన్నారు. రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. జిల్లాతో పాటు పెన్నా పరివాహక ప్రాంతంలో వర్షాలు లేకపోయినా శ్రీశైలం నుంచి 48.5 టీఎంసీల క ష్ణా జలాలు సోమశిలకు తీసుకొచ్చానన్నారు. ఆ నీటితోనే ఇవ్వుడు మనుబోలు మండలం లో పంటలు పండించుకుంటున్నామన్నారు. ప్రజలకు ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇవన్నీ చూసి ఎమ్మెల్యేకి నిద్ర పట్టడం లేదన్నారు. మేము ప్రజల కోసం పనిచేసుకుంటూ పోతుంటే, ఎమ్మెల్యే మాత్రం నన్ను, నా కుమారుడ్ని తిట్టుకుంటూ గడిపే స్తున్నారన్నారు.

వాస్తవాలు తెలుసుకుని మాట్లాడు



ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి ఫైర్

అమరావతి, సూర్య ప్రతినిధి : పోలీసుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ మాట్లాడడం తగదని, ఆయనకు, వైఎస్ కు కుల పిచ్చి ఎక్కువని, టీడీపీతోనే అన్ని పార్టీలకు న్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐ ప్రమోషన్లలో ఒకే కులానికి చెందిన అధిక ప్రాధాన్యత ఇచ్చారంటూ ఎన్నికల కమిషన్ కు జగన్ ఫిర్యాదు చేయడం విచారకరమన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ల ప్రకారం సీఐల పదోన్నతుల్లో అన్ని కూలాల వారికీ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కమ్మ వర్గానికి చెందినవారు ఇద్దరు, రెడ్డి కులస్తులు 7గురు ఉన్నారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం జగన్ మూర?త్వమని విమర్శించారు. నిజాయితీగా విధులు నిర్వర్తించే డీజీపీ ఆర్.పి.ఠాకూర్ పైనా వ్యక్తిగతంగా విమర్శలు సరికాదన్నారు. నిరాధార ఆరోపణలు చేయడంలో జగన్ దిట్ట అని మండిపడ్డారు. పోలీసుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ మాట్లాడడం క్షమార్హమని, తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టీడీపీ ఆవిర్భావానికి ముందు అధికారమంతా అగ్రవర్ణాల చేతుల్లోనే ఉందన్నారు. ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు హయాంలో చేపట్టిన తరవాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఇలా అన్ని వర్గాల ప్రజలూ పాలనలో భాగస్వాములవుతున్నారన్నారు. టీడీపీతోనే సామాజిక న్యాయం సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. జగన్ కు, వైఎస్ కు కుల పిచ్చి ఎక్కువని విమర్శించారు. కాని, ఇతరులపై జగన్ బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైఎస్ కు రెడ్డి కులస్తుల పిచ్చి అంటూ 2007లో ఒక వార్తా దినపత్రికలో ప్రచురితమైన ప్రస్తుత వైసీపీ నేత తమ్మినేని సీతారాం విమర్శలను సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి ప్రదర్శించారు. రూ.లక్ష కోట్లు దోచుకుని, 16 నెలలు జైల్లో ఉన్న జగన్ తమకు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ అన్ని కులాల పార్టీ అని, రాష్ట్రంలో అన్ని కులాలకు, మతాలకు, వర్గాలకు న్యాయం చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని అన్నారు. ఆధార రహిత ఆరోపణలు చేస్తే జగన్ చర్రి హీనుడిగా మిగిలిపోవడం ఖాయమని, వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం కావడం తథ్యమని హెచ్చరించారు.

ఏపీ నిరుద్యోగులకు శుభవార్త

విజయవాడ, సూర్య బ్యూరో : ఏపీలోని నిరుద్యోగులకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. నిరుద్యోగ భ తిని పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఏపీ అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి యనమల రామక ష్ణుడు నిరుద్యోగ భ తిని రూ.1000 నుంచి రూ.2000లకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

అన్ని వర్గాల కోసమే ఫెడరేషన్లు

- జగన్, కేసీఆర్ తప్ప అంతా ఖండించారు
- కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :బెంగాల్‌లో కేంద్రం చర్యను జగన్, కేసీఆర్ తప్ప అంతా ఖం డించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. మంగళవారం పార్టీ నేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అభి వద్ధిపై మాట్లాడలేకే జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సామాజిక న్యాయం కోసం పాటుపడే ఏకైక పార్టీ తెలుగు దేశమని స్పష్టం చేశారు. అన్ని వర్గాల బాగుకోసమే ఫెడరేషన్లు పెట్టి ప్రోత్సహిస్తున్నామన్నారు. జగన్ మోదీ పక్షాన ఉండటం చూసి మైనార్టీలు జగన్‌కు దూరమయ్యారని, అందుకే కులాల మధ్య చిచ్చుకు తెరలేపారని సీఎం విమర్శించారు. జగన్‌కు ఉన్న కుల పిచ్చి ఏమిటో అందరికీ తెలుసన్నారు. తన చిన్నతనం నుంచే సామాజిక న్యాయం కోసమే పోరాడానని చెవ్పుకొచ్చారు. ఫెడరల్ ఫ్రంట్ అని తిరిగిన కేసీఆర్ ఎందుకు నోరుమెదపలేదని ప్రశ్నించారు. పలాస సభలో ప్రజలు లేక బీజేపీ నేతలు దిక్కులు చూశారని చంద్రబాబు అన్నారు.

కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం...

పశ్చిమ బెంగాల్‌లో కేంద్రం చర్యను వైసీపీ అధ్యక్షుడు జగన్, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తప్ప అంతా ఖండించారని ఏపీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. అభివద్ధి గురించి మాట్లాడలేకే కులాల మధ్య జగన్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. సామాజిక న్యాయం కోసం పాటు పడే ఏకైక పార్టీ టీడీపీనేనని సీఎం స్పష్టంచేశారు. అన్ని వర్గాల బాగుకోసమే ఫెడరేషన్లు పెట్టి ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు చెప్పారు. మోదీ పక్షాన జగన్ ఉండటం చూసి మైనార్టీలు ఆయనకు దూరం అయ్యారన్నారు. జగన్‌కు ఉన్న కుల పిచ్చి ఏమిటో అందరికీ తెలుసని చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్నతనం నుంచే సామాజిక న్యాయం కోసమే తాను పోరాడానన్నారు. ఫెడరల్ ఫ్రంట్ అని తిరిగిన కేసీఆర్ నిన్న ఎందుకు నోరు మెదపలేదని సీఎం ప్రశ్నించారు. అమిత్‌షా తలువులు మూసేశానని మాట్లాడుతున్నారని, బీజేపీ తలువులను ప్రజలు ఎప్పుడో మూసేశారని చంద్రబాబు ఎద్దేవాచేశారు. నిన్నటి పలాస సభలో ప్రజలు లేక బీజేపీ నేతలు దిక్కులు చూశారని సీఎం అన్నారు.

మత్స్య, సముద్ర విశ్వవిద్యాలయ ఏర్పాటుకు అనుమతి



మంత్రి ఆదినారాయణ రెడ్డి

అమరావతి, సూర్య బ్యూరో : రానున్న విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ-ప్రయివేట్ భాగస్వామ్యంతో మత్స్య, సముద్ర విశ్వవిద్యాలయ ఏర్పాటుకు అనుమతి ఇస్తూ లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేసినట్లు రాష్ట్ర మార్కెటింగ్, గిడ్డంగులు, పశుగణాభివద్ధి, పాడిపరిశ్రమ, మత్స్యశాఖ, సహకారశాఖల మంత్రి ఆదినారాయణ రెడ్డి తెలిపారు. ఈమేరకు ఉత్తర్వులను మంత్రి ప్రయివేట్ యాజమాన్యం ప్రతినిధికి మంగళవారం సచివాలయంలో అందచేశారు. ప.గో జిల్లా భీమవరం సమీపం లోసరిలో 150 ఎకరాల్లో రూ. 300 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న ఈ విశ్వవిద్యాలయం దేశంలో మూడోది. తమిళనాడు, కేరళలలో తర్వాత రాష్ట్రంలోనే ఈ తరహా విశ్వవిద్యాలయం ఏర్పాటవుతోంది. వచ్చే జూన్ నుంచి తరగతులు ప్రారంభం కానున్న ఈ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులతో పాటు పి.హెచ్.డి,ఎం.బి.ఏ, మైరయన్ లా కోర్సులు కూడా ఉంటాయి. గ్రాడ్యుయేషన్, పి.జి కోర్సులకు ఎంసెట్ ద్వారా ప్రవేశాలు చేపడతామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంలో ఏర్పాటవుతున్న ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు 51 శాతం వాటాతో ఉద్దరాజు ఆనందరాజు ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ముందుకు వచ్చిందని ప్రభుత్వ వాటా 49 శాతం ఇందులో ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. మత్స్య విజ్ఞాన శాస్త్ర గ్రాడ్యుయేషన్ లో బ్యాచిలర్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, బి.టెక్ లో పోర్టు, హర్బర్ ఇంజనీరింగ్, వుడ్ ప్రాసెసింగ్ జనీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్ , ఎన్విరాన్ మెంటల్ కోర్సులుంటాయని మంత్రి వివరించారు. పోస్ట్ గ్రాడ్యేయేషన్ లో అక్వాకల్చర్,-ఫిష్ బ్రీడింగ్, ఫిష్ పథాలజీ-అక్వా హెల్త్ మేనేజ్ మెంట్, జెనటిక్స్-బయోటెక్నాలజీ తదితర కోర్సులుంటాయి. ఓషన్ సైన్స్ పి.జి కోర్సుల్లో మెరైన్ కెమిస్ట్రీ, మెరైన్ జియో ఇన్ పాటిక్స్ తదితర కోర్సులుంటాయి.వీటితో పాటు మత్స్యశాఖ అధికారులకు, రైతులకు శిక్షణ కార్యక్రమాలు కూడా చేపడతామని మంత్రి వివరించారు. మంత్రి నుంచి ఆనంద్ గ్రూప్ ఛైర్మన్ ఉద్దరాజు కాశీవిశ్వనాథ రాజు లెటర్ ఆఫ్ ఇండెంట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దమయంతి హాజరయ్యారు.

మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు


పోలీసు కమిషనర్ ద్వారకా తిరుమలరావు



విజయవాడ, సూర్య బ్యూరో : క్షణం పాటు నిర్లక్ష్యం నిండు కుటుంబాన్ని బలి కుంటుందని, రోడ్డు ప్రమాదాల్లో అమాయకులు బలైపోతున్నారని విజయవాడ పోలీసు కమిషనర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. ది కష్ణా డిస్టిక్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ నందు జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జరిగిన 30వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా రెండోవ రోజైన మంగళవారంనాడు "రోడ్డు భద్రత" పై డ్రైవర్లతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమిషనర్ ద్వారకా తిరుమలరావు హాజరైనారు. మొదటిగా జ్యోతి ప్రజ్వలనచేసి రోడ్డుభద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోలీస్ కమిషనర్ తిరుమలరావు మాట్లాడుతూ దూరప్రాంతాలకు వెళ్లే వాహనాలలో రెండవ డ్రైవర్ తప్పక ఉండాలని,అలా లేకపోతే డ్రైవర్ వాహనంనడువుతూనే నిద్రా వ్యవస్థలోకి జారుకుని ప్రమాదం ఉందని అలాంటవ్వుడే రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఎక్కువ ఎవు డ్రైవింగ్ చేసేవాళ్ళు కొంతసేవు అయిన విశ్రాం తి తీసుకున్నకే మ రల వాహనాలు నడపాలని ఆయన సూచించారు. నగరంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్, సీటుబెల్టు పెట్టుకోకపోవడం వలన, కదులుతున్న బస్సుల నుండి కిందకి దిగబోయి పడిపోవటం వలన అక్కడికక్కడే చనిపోయారని ఆయన చెప్పారు. అటువంటి రోడ్డు ప్రమాదాలకు మనం గురికా వద్దని ఆయన కోరారు. ఆటోలలో జీవులలో బస్సు లలో వేలాడేటట్లు ప్రయాణికులను తీసుపోవద్దని డ్రైవర్లకు తగు సూచనలు ఇచ్చారు. సమావేశం లోని కొంతమంది ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు దశ్య ఎక్కువ మంది ప్రయా ణికులను ఆటోలో ఎక్కించు కోవాల్సిన పరిస్థితులు వచ్చాయని వాపోయారు. డి టీసీ ఇ మీరాప్రసాద్ మాట్లాడుతూ రవాణా తరగతి లైసెన్సును పొందా లంటే ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణలై ఉండాలనే నిబంధనను తప్పనిసరి చేస్తూ 2007లో ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో దానిని తొలగించడం జరిగిందని డిటీసీ తెలిపారు. తేలిక రకవు మోటారు వాహనం (కారు) కలిగి ఉంటే పబ్లిక్ వాహనాలు (ట్రాన్స్‌పోర్ట్) కూడా నడువుకోవచ్చని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆటో డ్రైవర్లను దష్టిలో ఉంచుకొని ఆటోల కట్టాల్సిన పనులకు మిన హాయింవు ఇవ్వడం జరిగిందని దీని ద్వారా రాష్ట్రం లో లక్షలాదిమంది ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా మేలు జరిగిందని ఆయన చెప్పారు. ఆటోలకే కాకుండా వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్ ట్రైలర్ వాహనాలకు కూడా పన్ను మిన హాయింవు ఇచ్చారని ఆయన తెలిపారు. రహదారి భద్రత నియమాలు అందరూ పాటించాలని, అవ్వు డే రోడ్డు ప్రమాదాలను అరికట్టగలమని ఆయన తెలిపారు. జిల్లాలోని రవాణాశాఖ పరిధిలో ఉన్న గ్రామస్తాయిలలో కూడా రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపి వెంకట అప్పలనాయుడు ఐపిఎస్, డిసిపి ట్రా ఫిక్ విజయవాడ రవిశంకర్ రెడ్డి, ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్, రాష్ట్రజనరల్ సెక్రెటరీ- వై ఈశ్వ రరావు, ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసి యేషన్, ప్రెసిడెంట్- కోనేరు రామారావు, ఆర్టీఓలు డిఎస్ ఎన్ మూర్తి, ఎస్ వెంకటేశ్వరరావు, టి రామ్మో హన రావు, వాహన తనిఖీ అధికారులు వి శ్రీనివాస్, వెం కటేశ్వరరావు, రవికుమార్, బాలేంద్రశేఖర్, కాశీ, రవి గోపాల్, కార్యాలయ పరిపాలన అధికారులు మాణిక్యాలరావు, ధనలక్ష్మి, రవాణాశాఖ అధికా రులు ఉద్యోగులు డ్రైవర్లు పాల్గొన్నారు.

27 డిగ్రీలు అందుకున్నా... ఆయన నిరంతర విద్యార్థి

మానసిక వైద్యునిగానూ సేవలు



తూర్పుగోదావరి జిల్లాలో కర్రి రామారెడ్డి పేరు ఎవరినడిగినా ఇట్టే చెప్పేస్తారు... ఆయన ప్రముఖ మానసిక వైద్య నిపుణుడుగానే కాదు, విద్యావేత్తగా కూడా సుప్రసిద్ధుడు. తను డాక్టర్‌గా ఎంత బిజీగా ఉన్నా, నిరంత విద్యార్థిగా చదువును కొనసాగిస్తునే వస్తున్నారాయన. ఇప్పటికీ ఆయన విభిన్న అంశాలలో అధ్యయనం చేస్తూ, డిస్టింక్షన్, ఫస్ట్ క్లాసులలో పాసవుతూ, 27 డిగ్రీలు అందుకుని లిమ్కాబుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్నారు. అటు మానసిక వైద్యునిగా కూడా లక్షలాది మందికి తన సేవలందించడంతో పాటు ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో కూడా తనదైన ముద్రవేసిన రామారెడ్డి ప్రతిష్ఠాత్మక డాక్టర్ బి.సి.రాయ్ జాతీయ పురస్కారాన్ని, ఒప్రెషన్ అవార్డుని సైతం అందుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండి దానవాయిపేటలోలోకి వెళితే చాలా మంది మానసిక రోగులు మనకి తారస పడతారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా ఇక్కడ కనిపిస్తారు. ఇంతమంది ప్రత్యేకంగా ఇక్కడికి రావటం ఏటని ఆరా తీస్తే... ఇక్కడి వైద్యుడు డాక్టర్ కర్రి రామారెడ్డి చేతిచలువ, తమ బిడ్డకు, భర్తకు, నాన్నకు భార్యకు చెల్లికి ఇలా తమ వారందరికీ బాగయి, నిజజీవితాన్ని తమతో కలసి ఆనందంగా అనుభవిస్తారన్న నమ్మకం కనిపిస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా మానసిక సమస్యలున్నవాళ్లు చికిత్స తీసుకోకుండా ఉన్న వాళ్లలో మూడొంతుల మంది ఇండియా, చైనా దేశాల్లోనే ఉన్నారని అధ్య యనాలు తేల్చిన విషయం. మానసిక వైద్యం కోసం తగినంత బడ్జెట్ లేకపోవడం, మానసిక వైద్య నిపుణులు చాలా తక్కువ సంఖ్యలో ఉండడంతో పాటు ముఖ్యంగా గ్రామాల్లో మానసిక సేవలు లభించకపోవడం లాంటి కారణాలు ఒక ఎత్తయితే, మానసిక వైద్యం పట్ల ఉన్న అనేక రకాల అపోహలు ఈ పరిస్థితికి మరో కారణంగా గుర్తించిన డాక్టర్ రామారెడ్డి 1980లో మానస హాస్పిటల్ ప్రారంభించి కోస్తా జిల్లాల్లో తొలి ప్రైవేటు మానసిక వైద్య నిపుణులుగా సేవలందించడం ఆరంభించారు.



గత 38ఏళ్ళుగా సేవలు

గత 38ఏళ్ళుగా లక్షన్నర మంది మానసిక రోగులకు చికిత్స అందించిన ఆయ న దగ్గరకి నిత్యం వంద కేసులు వస్తాయి. వీటిలో 10కొత్త కేసులకు చికి త్స ఆరంభించి, 90పాత కేసులు చూస్తున్నామని, చాలా మంది తమదైన జీవితాన్ని అందుకునేందుకు ఆస్కారం కలిపిస్తున్నారంటారు ఈ ప్రాంత వాసులు.



శరీ రానికి వైద్యం ఎంత అవసరమో, మానసికమైన సమ స్య లకు కూడా వైద్యసహాయం అంతే ముఖ్యమని దీనిని జనం అర్థం చేసుకునేలా ప్రచారం జరిగిన నాడు మానసిక వ్యాధులతో బాధ పడే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతుందని అంటారు డాక్టర్ రామారెడ్డి.

విద్యార్జనే లక్ష్యంగా

కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ (ఆంధ్ర యూనివర్సిటీ) నుంచి ఎం.బి.బి.ఎస్. 64.2% మార్కులతో యూనివర్సిటీ టాపర్ గా ఉత్తీర్ణులయ్యారు.. డాక్టర్ పేరి శాస్త్రి ప్రైజ్ (సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్) పొందారు. అలాగే శ్రీమతి బుర్రా బాపనమ్మ గోల్డ్ మెడల్ (గైనికాలజీ అండ్ మిడ్వైఫరీ) అందుకున్నారు. డాక్టర్ ఎస్వీ రమణయ్య ప్రైజ్ (మిడ్వైఫరీ) , డిస్టింక్షన్ ఇన్ ఫార్మకాలజీ కూడా పొందారు. ఆతర్వాత ఎం.డి.సైకలాజికల్ మెడిసిన్ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన జాతీయ మానసిక నర విజ్ఞాన సంస్థ, నిమ్ హాన్స్ లో అభ్యసించారు.

వరుస డిగ్రీలు

ఓవైపు వైద్య సేవలందిస్తునే మరోవైపు ఇతర కోర్సులపై దృష్టి సారించిన ఆయన తదేక దీక్షతో నిరంతరం కొంగ్రొత్త విషయాలు తెలుసుకుంటూ వాటిలో డిగ్రీలు చేయాటం ఆరంభించారు. ఈ క్రమంలోనే ఆయన ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి ఎం.బి.ఏ, మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఎం.సి.ఏ. , అలాహాబాద్ అగ్రికల్చరల్ ఇనిస్టిట్యూట్-డీమ్డ్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ప్రాధాన్యతగా ఎం.టెక్, త్రిపుర ఇక్ఫాయ్ యూనివర్సిటీ నుంచి మాస్టర్ అఫ్ జర్నలిజం,మదురై కామరాజ్ యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. (పొలిటికల్ సైన్స్), నాగార్జున యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. (ఇంగ్లీష్ లిటరేచర్) పాసయ్యారు. అలాగే చిత్తూరు బిహేవియర్ అండ్ మానెజ్మెంట్ సైన్సెస్ నుంచి మాస్టర్ అఫ్ సైన్స్ (సైకోథెరపీ అండ్ కౌన్సిలింగ్), ఆంధ్ర యూనివర్సిటీ శ్రీ జి.ఎస్.కె.ఎం. లా కాలేజీ నుంచి ఎల్.ఎల్.బి. పాసయ్యారు. బెస్ట్ అవుట్గోయింగ్ స్టూడెంటుగా 24 మెడల్స్, సబ్జెక్ట్ ప్రైజెస్ సంపాయించారు. ఐదు ఎల్.ఎల్.ఎం.డిగ్రీలు సాధించారు. వీటిలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి ఎల్.ఎల్.ఎం (టోర్ట్స్ అండ్ క్రైమ్స్) ; ఎల్.ఎల్.ఎం (కానిస్టి ట్యూషనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ లా) ఎల్.ఎల్.ఎం. (లేబర్ లాస్) ; ఎల్.ఎల్.ఎం (కార్పొరేట్ అండ్ సెక్యూరిటీస్ లా) ; డెహ్రాడూన్ ఇక్ఫాయ్ యూనివర్సిటీ నుంచి ఎల్.ఎల్.ఎం (సైబర్ లా అండ్ ఇంటెలెక్టుల్ ప్రాపర్టీ రైట్స్) కూడా ఉండటం విశేషం.

అలాగే ఆంధ్ర యూనివర్సిటీ బెన్నయ క్రిస్టియన్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ నుంచి ఎం.ఈడీ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి లైబ్రరీ సైన్స్ డిగ్రీలో యూనివర్సిటీ టాపర్‌గా ఎపి పబ్లిక్ లైబ్రరీస్ రిటైర్డ్ డైరెక్టర్ రాఘవరెడ్డి గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ నుంచి డిప్లొమా ఇన్ ఫంక్షనల్ ఇంగ్లీష్ పిజి, ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిప్లొమా ఇన్ క్రియేటివ్ రైటింగ్ ఇన్ ఇంగ్లీష్, డిప్లొమా ఇన్ ఫైనాన్సియల్ మేనెజ్మెంట్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కాకినాడ ఆదిత్య కాలేజీ ద్వారా మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ పూర్తిచేశారు. ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) నుంచి మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎం ఎస్ డబ్ల్యు) ఆదికవి నన్నయ యూనివర్సిటీ నుంచి సర్టిఫికెట్ కోర్స్ ఇన్ యోగా (సిసివై) చేసారు. ఇంతకీ విషయమేమంటే ఏ కొత్త డిగ్రీ చేసినా వెంటనే మీడియా సమావేశం పెట్టి , తన ఆనందాన్ని పంచుకుంటా రాయన .

రచయితగా

డాక్టర్ రామారెడ్డి వైద్య నిపుణుడుగానే కాదు రచయితగానూ ప్రశిద్ధి చెందారు ఎన్నో పుస్తకాల్లో రచనలు చేసారు. మానసిక సమస్యలు, వర్తమాన రాజకీయాలు, సామాజిక అంశాలు ఇలా ఎన్నో విభిన్న ఘటనలకు సంబంధించి ఈయన రాసిన ఆర్టికల్స్, వ్యంగ్య రచనలు ధారావాహికంగా స్థానిక పత్రికలతో పాటు ,జాతీయ - అంతర్జాతీయ పత్రికలలో ప్రచురణమవుతున్నాయి. రామారెడ్డి రచించిన పావులర్ సైకాలజీ పుస్తకం 'మనిషి -మనసు'ను తెలుగు అకాడెమీ ప్రచురిం చింది. సైకాలజీ /సైకియాట్రీ 'మనలో ఒకరు' 'మనలో మనం' పేరిట పలు పుస్తకాలను మానసిక ఇబ్బందులపై విపులనాత్మక కథనాలు అందించారు. సోషల్ అండ్ పొలిటికల్ అంశాలపైన ఆయన రచనా వ్యాసాం గాలు సాగించారు. 'మనసు పాడింది పేరిట శ్రీ సాయి సంధ్య గురించి భక్తిరసాన్ని పాఠకులకు అందించారు.'సైకో ఫిక్షన్ పేరిట సైకాలజీ టుడే ఎత్రికలో కాలమ్ నిర్వహిస్తున్నారాయన. అలాగే పలు టీవి ఛానళ్లలోనూ మానసిక వైద్యంపై సలహాలను అందిస్తున్న ఆయన అటు సమాజ సేవలోనూ తన వంతు భూమిక పోషిస్తు యువతని ఉత్సాహపరుస్తు సహాయాన్ని అందిస్తున్నారాయన.



రామారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకుని , కొంతమంది లేటు వయస్సులో కూడా చదువు పూర్తి చేస్తున్నారంటే ఆశ్చర్యం కలగక మానదు.నిజమే చదువుపై మక్కువ ఉంటే చాలదు. ఆ లక్ష్యాన్నిఅందుకోవటంలోనే అసలైన కిక్కుంటుంది. ఈ విషయంలో రామిరెడ్డికి హేట్సాఫ్ .

- ఎం.వి.ఎస్. లక్ష్మి,
హైదరాబాద్



డాక్టర్ కర్రి రామారెడ్డికి ఇటీవల అందిన మరో అత్యున్నత పురస్కారం ఒప్రెషన్ అవార్డు, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఇచ్చే అత్యున్నత అవార్డు ఇది. 7 వేల మంది మానసిక వైద్య నిపుణులు సభ్యులు ఉన్న ఈ సంస్థ డాక్టర్ కర్రి రామారెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించింది. ఈ అవార్డుని డాక్టర్ డి.ఎల్.ఎస మూర్తి రావు అందజేసారు.

వ్యంగ్య రచనల సంచలనం

భమిడిపాటి రామగోపాలం


నేడు జయంతి




భరాగోగా సుప్రసిద్ధులైన ప్రముఖ రచయిత భమిడిపాటి రామగోపాలంవిజయనగరం జిల్లా వుప్పగిరిలో 1932 ఫిబ్రవరి 6 న వుట్టారు. నాన్న సూర్యనారాయణ ఎలిమెంటరీ స్కూల్ టీచర్. అమ్మ సూరమ్మ. ఇద్దరు తమ్ముళ్లు. నాన్న ఉద్యోగ రీత్యా వివిధ ఊళ్లు తిరిగారు. విజయనగరంలో స్థిరపడ్డారు. ఐదో తరగతి వరకు నాన్న ఇంటి దగ్గరే చదువు. అలమండ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లో ఆరో తరగతి. 1951లో బీ.ఏ. భాగల్పూర్ యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. (ఇంగ్లిషు), ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.ఏ. (తెలుగు) చేశారు. విజయనగరం సత్రంలో ఉచిత భోజనం చేస్తూ, పిల్లలకు ట్యూషన్లు చెప్పి డబ్బు సంపాదించి, అది ఇంటికి ఇస్తూ చదువుకున్నారు. 1951 లోనే విజయనగరంలోనే సెన్సస్ ఆఫీసులోచెకర్‌గా ఉద్యోగ జీవితం మొదలైంది. అప్పటి మద్రాసు సర్వే విభాగంలో గుమస్తాగా, సర్వేయర్‌గ్గా, హెడ్ సర్వేయర్‌గా పనిచేశాను. వివిధ ప్రదేశాలు తిరిగారు. 1967లో నర్సరావుపేటలో ఉద్యోగం చేశారు.

అప్పటికే రచనా వ్యాసంగంలో ఉండటం, రేడియో స్టేషన్‌కు వెళుతుండటం వంటి వ్యాపకాల వల్ల తరచూ విజయవాడలో ఉండేవారు. నిజామాబాద్ జిల్లా బోధన్ బదిలీ అయ్యారు. కాఫీ అన్నా, ఆంధ్రపత్రికన్నా, రేడియో అన్నా ప్రాణం. బోధన్లో అవి ఉండవని, ఉద్యోగానికి సెలవు పెట్టి బెజవాడ వీధుల్లో తిరుగుతూ నార్ల వెంకటేశ్వరరావుగారి కంటబడి, ఆయనకు అక్కడిక్కడే ఉద్యోగం ఇచ్చి ఆంధ్రజ్యోతిలో ఎడిటర్ వురాణం సుబ్రహ్మణ్యశర్మ గారికి అసిస్టెంట్‌గా నియమించారు. 1967 నుంచి 68 వరకు అక్కడ పనిచేశారు. 1985-86 మధ్య మద్రాసు నుంచి వెలువడే ఉదయ భారతి పత్రిక ఎడిటర్‌గా చేశారు. 1974లో విశాఖ పోర్టులో చేరి, 1990లో ఉద్యోగ విరమణ చేశారు. 1974-78 మధ్య 'ఈనాడు' కల్చరల్ రిపోర్టర్‌గా పనిచేశారు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లకూ కొన్నాళ్లు పనిచేశారు. 78వ పడిలో రెండు కాళ్లు వేళ్లూ పడిపోయినా సహా యకులకు మౌఖికంగా చెబుతూ సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఆస్టియో ఆర్థ్రైటిస్ వల్ల రెండు కాళ్లు పనిచేయడం లేదు. 2004 నుంచీ కాలి వేళ్లు, చేతి వేళ్లకు తిమ్మిరి. ఇంటా, బయటా చక్రాల కుర్చీలోనే. అయినా సాహితీ వ్యాసంగాన్ని మానలేదు. ఆరు కథా సంపుటాలు, మూడు నవలలు వెలువరించారు. తన ఆత్మకథను ఆరామ గోపాలమ్ పేరుతో సచిత్రంగా ప్రచురించారు. ప్రముఖ వ్యక్తులు, సంస్థలపై 17 సావనీర్లు రూపొందించారు.

మిత్రుడి జ్ఞాపకార్థం నెలకొల్పిన జ్యేష్ఠ లిటరరీ ట్రస్ట్ తరవున అనేక వుస్తకాలు ప్రచురించారు. 'వంటొచ్చిన మగాడు', 'వెన్నల నీడ', 'కథన కుతూహలం', 'ఇట్లు మీ విధేయుడు' కథల సంకలనం వెలువరించారు. ఇట్లు మీ విధేయుడు ప్రముఖ హాస్య రచయిత, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత భమిడిపాటి రామగోపాలం వ్రాసిన కథా సంకలనం. ఈ సంకలనం రచనకు గాను భమిడి పాటి రామగోపాలంకు సాహిత్య అకాడెమీ వురస్కారం లభించింది. ఇట్లు మీ విధేయుడు వుస్తకంలో ప్రధా నంగా హాస్యభరితమైన కథలు, మధ్యతరగతి జీవితా లను ఆధారం చేసుకున్న కథలు ఉన్నాయి.వ్యంగ వ్యాసాంగాలు రాయటం లో ఆయన దిట్ట, చివరకి భార్య చనిపోతే నాతో 49 ఏళ్లపాటు సహజీవనం చేసిన సత్యభామ చనిపోయిందంటూతనమీద సెటైర్ పేల్చుకున్నారు. అనారోగ్యం వల్ల శరీరం సహకరించకపోవడంతో రెండో పెళ్ళి చేసుకున్నా రు. వుస్తకాలు ప్రచురించటంలో భరాగో దిట్ట. చాలా మంచి సంపాదకుడు. జ్యేష్ట ఫౌండేషన్ పేర చాలా కార్యక్రమాలు నిర్వహించి, చాలా వుస్తకాలు ప్రచురించారు. ఉత్తరాంధ్రలోఎవరు సావెనీరు వేయాలన్నా ముందు ఆయనదగ్గరకే వెళ్ళేవారని అనిపించేది. సావెనీర్లే కాదు; స్మారణ సంచికలూ, ఆత్మకథలు, కథలు, నవలలు వగైరా ఏవైనా ఆఖరికి తంజనగరం వసుచరిత్ర కొత్త ఎడిషన్‌తో హా ఆయన చేయిపడితే అందంగా, అచ్చుతప్పులు లేకుండా, అవసరమైన ఫొటోలు, బొమ్మలు, వివరాలు విపులంగా నింవుకొని సొంవుగా బయటకు వచ్చేవి. గత రెండు దశాబ్దాల్లో వచ్చిన చాలాతెలుగు వుస్తకాల వెనుక భరాగోగారి చేయి ఉంది.అని చెప్పాలి. ఏప్రిల్ 7, 2010 న భమిడిపాటి విశాఖలోనితనన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు.






మెరుగులు దిద్దుకుంటున్న మహానాయకుడు



ఎన్టీఆర్ బయోపిక్‌లోని రెండో భాగం మహానాయకుడు విడుదలకు రంగం సిద్ధం అవుతోంది. నిజానికి ఈ చిత్రాన్ని ఫిబ్రవరి ప్రథమార్ధంలోనే విడుదల చేయాల్సి ఉన్నా.. అనివార్యకారణాల వల్ల వాయిదా వేసి, అత్యంత ప్రతిష్టాత్మకంగా మెరుగులు దిద్దుతున్నారు. కారణాంతరాల వల్ల కథానాయకుడు ప్రేక్షకుల్ని అలరించడంలో ఆశించిన స్థాయిలో సఫలం కాకపోవడంతో.. మహానాయకుడు విషయంలో చిత్రబృందం మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. తాజా సమాచారం ప్రకారం బాలయ్య నటిస్తూ, నిర్మాణంలోనూ పాలుపంచుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు రానుంది!!

మన్నించమంటున్న మెగాపవర్‌స్టార్



తమ సినిమాలు ప్రేక్షకుల్ని అలరించడంలో విఫలమైన పక్షంలో క్షమాపణలు కోరడం ఇటీవలకాలంలో మన భారతీయ హీరోలకు ఆనవాయితీగా మారింది. తెలుగులో ఈ ట్రెండ్‌కి విజయ్ దేవరకొండ శ్రీకారం చుట్టాడు. పెళ్లిచూపులు అనంతరం విడుదలైన ద్వారక చిత్రం గురించి, అర్జున్‌రెడ్డి తర్వాత వచ్చిన ఏ మంత్రం వేశావే గురించి, గీతా గోవిందం అనంతరం విడుదలై నిరాశపరిచిన నోటా గురించి దేవరకొండ ట్వీట్ చేశాడు. ఆమధ్య థగ్స్ ఆఫ్ హిందుస్థాన్ అంచనాలను అందుకోలేకపోవడం గురించి అమీర్‌ఖాన్ ఏకంగా ఒక లెటర్ రిలీజ్ చేశాడు.
ఇప్పుడు తాజాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కూడా అదే పని చేశాడు. తన తాజా చిత్రం వినయ విధేయ రామ ప్రేక్షకుల్ని అలరించకపోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశాడు. అబిమానులకు, ప్రేక్షకులకు సారీ చెప్పాడు. తమ వంతు ప్రయత్నం చేసినప్పటికీ.. స్క్రిప్ట్‌గా అనుకున్నది సినిమాగా ట్రాన్స్‌లేట్ అవ్వలేదని, తన తదుపరి చిత్రం విషయంలో ఇటువంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని రామ్‌చరణ్ చెప్పుకొచ్చాడు. ఈమేరకు రామ్‌చరణ్ తెలుగు, ఇంగ్లీషులో పత్రికా ప్రకటన విడుదల చేశాడు!!

అచ్చం అనుష్కలానే ఉంది





మనిషిని పోలిన మనుషులు ప్రపంచంలో ఏడుగురుంటారని చిన్నప్పటి నుంచి వింటూనే ఉన్నాం. తాజాగా ఈ విషయం బాలీవుడ్ హీరోయిన్ అనుష్కకు నిజంగానే వాస్తవంలోకి వచ్చింది. అచ్చం ఆమెలానే ఉన్న మహిళ వెలుగులోకి వచ్చింది. నిజానికి ఈమె కూడా అమెరికాలో పాపులరే. కాకపోతే వీరిద్దరి మధ్య గల పోలికలు ఇప్పటివరకు ఎవరూ గుర్తించలేదంతే. జూలియా మైఖేల్ అనే వర్ధమాన పాప్ సింగర్ మరియు సాంగ్ రైటర్ అచ్చం అనుష్క శర్మలానే ఉండడాన్ని అనుష్క అభిమాని ఒకరు గుర్తించారు. దాంతో వీరిద్దరిని పక్కపక్కనే పెట్టి డిజైన్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి!!

4 లెటర్స్ విక్టరీ సాధించాలని



ఓం శ్రీ చక్ర క్రియేషన్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం. 1గా రూపొందుతోన్న చిత్రం 4 లెటర్స్. 'కుర్రాళ్ళకి అర్ధమవుతుందిలే' అన్నది ఉప శీర్షిక. ఈశ్వర్, టువ చక్రవర్తి, అంకిత మహారాణా హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని ఆర్.రఘురాజ్ దర్శకత్వంలో దొమ్మ రాజు హేమలత, దొమ్మరాజు ఉదయ్‌కుమార్ నిర్మిస్తున్నారు. విక్టరీ వెంకటేష్ ట్రైలర్‌ను చూసి చిత్ర కథానాయకుడు, దర్శక, నిర్మాతలను అభినందించి, చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

నిర్మాతలు దొమ్మరాజు హేమలత, దొమ్మరాజు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. మా బ్యానర్‌లో నిర్మిస్తోన్న తొలి చిత్రం 4 లెటర్స్. ఈ చిత్రం ద్వారా ఈశ్వర్‌ను హీరోగా పరిచయం చేయడం ఆనందంగా ఉంది. ఈశ్వర్ ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. ఫిబ్రవరి 22న విడుదల చేస్తున్నాం.. అన్నారు.

హీరో ఈశ్వర్ మాట్లాడుతూ.. విక్టరీ వెంకటేష్‌గారి ఆశీస్సులు అందుకోవటం ఎంతో ఆనందంగా ఉంది. చిత్రం కూడా ప్రేక్షకాదరణకు నోచుకుంటుందనే నమ్మకం ఉందని అన్నారు. దర్శకుడు ఆర్.రఘురాజ్ మాట్లాడుతూ.. 4 లెటర్స్ నేటితరం ప్రేమకథాచిత్రం. ప్రేమ, పెళ్లి విషయాలలో నేటితరం యువత ఆలోచనలు, అభిప్రాయాలు, వాస్తవాలు ఏమిటన్న విషయాలను వాస్తవానికి దగ్గరగా ఉండేలా చిత్రీకరించటం జరిగింది... అన్నారు!!

కుర్చీ కోసం కొట్లాట



రజనీ రాజకీయ ప్రకటన చేసి చాలా రోజులవుతోంది. పార్టీ పెడతానని ప్రకటించడానికి ముందు నింపాదిగా సినిమాలు చేసుకుంటూ వచ్చిన రజనీ.. రాజకీయాల్లోకి వస్తానని చెప్పిన తరువాత నుంచి సినిమాలు చేయడంలో స్పీడు పెంచేశారు. కాగా.. మురుగదాస్ దర్శకత్వంలో రజనీ నటించే చిత్రానికి కుర్చీ అనే టైటిల్ ఖరారు చేయడం మళీ రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది!!

చెర్రీ చెలియ ఆలియా?



బాలీవుడ్ నుంచి కథానాయికల దిగుమతి కొనసాగుతూనే ఉంది. విద్యాబాలన్, కియారా అడ్వాణీ లాంటి భామలు తెలుగులోనూ హవా చూపిస్తున్నారు. ఇప్పుడు ఆలియాభట్ కూడా తెలుగులో అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్ కథానాయకులుగా ఓ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఇందులో ముగ్గురు కథానాయికలుంటారు. వాళ్లెవరో చిత్ర బృందం అధికారికంగా ప్రకటించలేదు. కానీ పలువురు నాయికల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. అందులో అలియాభట్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రామ్‌చరణ్ సరసన ఆలియా కనిపించనుందని సమాచారం. ఎన్టీఆర్‌తో నటించే నాయికగా పరిణితి చోప్రా పేరు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎన్టీఆర్, చరణ్‌లపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. డి.వి.వి దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు!!

మహా మొండిఘటం



లేడీ సూపర్ స్టార్ నయనతార నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా ఇమైక్క నోడిగల్. ఈ చిత్రాన్ని తెలుగులో అంజలి సిబిఐ ఆఫీసర్ పేరుతో అనువదిస్తున్నారు. ఆర్ అజయ్ జ్ఞానముత్తు ఈ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కించారు. నయనతార సిబిఐ ఆఫీసర్‌గా టైటిల్ రోల్‌లో నటించింది. ఈ చిత్రంలో అథర్వ, రాశీఖన్నా కీలక పాత్రల్లో నటించగా.. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రతినాయకుడిగా నటించారు. ప్రముఖ హీరో విజయ్ సేతుపతి అతిథి పాత్రలో నటించారు. హిప్ హాప్ తమిళన్ సంగీతం, ఆర్ డి రాజశేఖర్ సినిమాటోగ్రఫీ అందించారు. తెలుగు అనువాద కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. విశ్వశాంతి క్రియేషన్స్ బ్యానర్‌పై తెలుగు హక్కులను దక్కించుకున్నారు నిర్మాతలు సిహెచ్ రాంబాబు, ఆచంట గోపీనాథ్. ఫిబ్రవరి 22న అంజలి సిబిఐ ఆఫీసర్ విడుదల కానుంది!!

మనం సైతం తాజా యజ్ఞం



వరుస సేవా కార్యక్రమాలతో పేదల పక్షాన సేవా సమరం చేస్తోంది మనం సైతం. ప్రముఖ నటులు కాదంబరి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సేవా సంస్థ క్రమం తప్పకుండా అవసరార్ధులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. సోమవారం హైదరాబాద్ ఫిలిం చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో పది మంది పేదలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా లక్ష్మారెడ్డి, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ రామ్మోహన్ రావు, దర్శకులు దశరథ్, న్యూస్ రీడర్ దీప్తి వాజ్ పేయి, పాత్రికేయులు సాయి, మనం సైతం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు చెక్‌లు అందజేశారు.

అనంతరం కాదంబరి కిరణ్ మాట్లాడుతూ.. పరిశ్రమలో సుదీర్ఘ అనుభవాన్ని చూశాను. టీవీ కార్యక్రమాల నిర్వహణలో ఆర్థికంగా నష్టపోయాను. నేను ఎదుర్కొన్న బాధల తాలూకు కోపం, కసి, ప్రతీకారం, ఆవేదనకు మరో కోణంలో మొదలైందే మనం సైతం. మా బృందం ఏడుగురితో మొదలైన మనం సైతం ఇవాళ లక్షా డైబ్బై వేల మంది సభ్యులను సంపాదించుకుంది. ఈ సంస్థ పేదల గుండెల్లోకి ఎంతగా వెళ్లిందంటే, మంత్రి గారు లక్ష్మారెడ్డి నియోజకవర్గం జడ్చర్లకు వెళ్తే...అక్కడ దాదాపు 70 మంది యువత వచ్చి మనం సైతం జడ్చర్ల శాఖ పెడతాం అన్నారు. అంతకంటే గర్వం ఇంకేం కావాలి. అన్నారు.

ఎఫ్ డీసీ ఛైర్మన్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. ఇంత గొప్ప సేవా కార్యక్రమం చేస్తున్న కాదంబరి కిరణ్‌కు అభినందనలు. చిత్ర పరిశ్రమలో కొన్ని విభాగాల కార్మికులకు ఆరోగ్య బీమా సౌకర్యం లేదు. అలాంటి శాఖల కార్మికులకు తెలంగాణ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ నుంచి సగం ఖర్చు మినహాయింపుతో ఆరోగ్య బీమా అందజేస్తామని ఈ సందర్భంగా చెబుతున్నాను. అలాగే చిత్రపురి కాలనీలో ఒక వైద్యశాల నిర్మించే ప్రయత్నం చేస్తున్నాం. పేద సినీ కార్మికులకు వైద్యం అందజేసేందుకు కృషి చేస్తాం. అన్నారు.

శ్వేతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మనం సైతం కార్యక్రమానికి వచ్చాక మానవత్వం ఇంకా మిగిలి ఉందని అనిపిస్తోంది. చాలా మంచి కార్యక్రమం చేస్తున్నారు. ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తున్నా.. అందరికీ చేరువ కావడం కష్టం. అలాంటి సందర్భంలో మనం సైతం లాంటి సంస్థల అవసరం ఎంతైనా ఉంది. యుద్ధ ప్రాతిపదికన ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలి. కాదంబరిగారికి నా తరవున ప్రశంసలు తెలియజేస్తున్నాను.. అన్నారు!!

జోరుగా హుషారుగా



తేజస్ కంచర్ల, తేజ్ కూరపాటి, అభినవ్ మంచు, దినేష్ తేజ్, దక్ష నగార్కర్, ప్రియా వడ్లమాని, హేమ ఇంగ్లే ప్రధాన తారాగణంగా బెక్కెం వేణుగోపాల్, రియాజ్ నిర్మాతలుగా రూపొందించిన చిత్రం 'హుషారు'. శ్రీహర్ష కొనుగంటి దర్శకుడు. ఈ సినిమా డిసెంబర్ 14న విడుదలై 50 రోజులను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో 50 డేస్‌ను సెలబ్రేట్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ.. మా హుషారు సినిమాను ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. సినిమా ఇంత పెద్ద విజయాన్ని సాధిస్తుందని నేను ఊహించలేదు. శ్రీహర్ష చాలా ఓపికగా, ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేశాడు.. అన్నారు.

దిల్‌రాజు మాట్లాడుతూ.. సినిమా ఫస్ట్ సాంగ్ రిలీజ్ రోజునే సినిమా బాగా ఉందని, ఆడేలా ఉందని చెప్పాను. నిజంగానే సినిమాను ప్రేక్షకులు ఆదరించారు. ఈరోజుల్లో సినిమా ఆడేదే కష్టం. అలాంటిది 50 రోజులు పూర్తి చేసుకోవడం అంటే సాధారణ విషయం కాదు. ఎంటైర్ యూనిట్‌కు అభినందనలు.. అన్నారు.

శ్రీహర్ష కొనుగంటి మాట్లాడుతూ.. నా లైఫ్‌లో ఈ సినిమాకు పనిచేసిన ప్రతిరోజూ బెస్ట్ మెమొరీ. ప్రేక్షకులు సినిమాను రిపీటెడ్‌గా చూసి ఇంత పెద్ద హిట్ ఇచ్చారు. నేను చెప్పిన 5 నిమిషాల కథ విని.. ఎగ్జయిట్ అయ్యి సినిమాను చేయడానికి నాతో ట్రావెల్ చేశారు. ఈ సినిమాకు పనిచేసిన టెక్నీషియన్స్‌కు మా కంటే ఎక్స్‌పీరియెన్స్ ఉన్నా.. మాతో ఫ్రెండ్స్‌లా కలిసిపోయి సినిమా చేశారు. అందరికీ థాంక్స్.. అన్నారు!!

ఎంతవారలైనా శిక్షార్హులే



రామదూత ఆర్ట్స్ పతాకంపై గురు చిందేపల్లి దర్శకత్వంలో జి.సీతారెడ్డి నిర్మిస్తున్న థ్రిల్లింగ్ హారర్ మూవీ 'ఎంతవారలైనా'. ఈ చిత్రంలో అద్వైత్, జహీదా శ్యామ్, అలోక్ జైన్, సీతారెడ్డి ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ తుది దశకు చేరుకుంది. దర్శకుడు గురు చిందేపల్లి మాట్లాడుతూ.. ఎంతవారలైనా కాంత దాసులు కావచ్చు, కనకదాసులు కావచ్చు. కానీ, తప్పు చేసినప్పుడు ఎంతవారలైనా కూడా కచ్చితంగా శిక్షార్హులే.. అనే పాయింట్ మీద చేస్తున్న థ్రిల్లర్ హారర్ మూవీ. షూటింగ్ దాదాపు పూర్తయింది.. అన్నారు.

నిర్మాత జి.సీతారెడ్డి మాట్లాడుతూ.. సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో నిర్మాతనయ్యాను. అలాగే నటన మీద ఉన్న ఆసక్తితోనే డైరెక్టర్ ప్రోత్సాహంతో ఈ సినిమాలో ఒక క్యారెక్టర్ కూడా చేశాను. హైదరాబాద్, మైసూర్, బెంగళూరు, చిక్‌మంగళూరులలో దాదాపు 60 రోజుల పాటు షెడ్యూల్ చేశాం. త్వరలోనే ఫస్ట్ లుక్ రిలీజ్ చేస్తాం.. అన్నారు!!



విషమించిన అన్నా హజారే ఆరోగ్యం

ఐదు కిలోలు తగ్గటంతో ఆందోళనకరం

రాలేగావ్ సిద్ధి: కేంద్రంలో లోక్‌పాల్, రాష్ట్రాల్లో లోకాయుక్త ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారంతో ఏడవ రోజుకు చేరుకుంది. ఐదు కిలోల బరువు తగ్గడంతో ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. 'అన్నాజీ ఇంతవరకూ 5.5 కిలోల బరువు కోల్పోయారు. ఆయన ఆరోగ్యం ఆందోళనకరంగా ఉంది. ఈ విషయం ఆయనకు తెలిపాం. షుగర్ లెవల్ తగ్గిపోయింది. సాధ్యమైనంత త్వరగా నిరాహార దీక్ష విరమించాలని కోరాం' అని డాక్టర్ ధనంజయ్ పోతే తెలిపారు. సెలైన్ లేదా ఓఆర్ఎస్ తీసుకోవాలని తాము సూచించినప్పటికీ ఆయన నిరాకరిస్తున్నారని, ఇదేవిధంగా నిరాహార దీక్ష సాగిస్తే మూత్రపిండాలు, మెదడు దెబ్బతినే ప్రమాదం ఎంతైనా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 81 ఏళ్ల అన్నా హజారే జనవరి 30 నుంచి నిరాహార దీక్ష సాగిస్తున్నారు. కాగా, గ్రామంలో ఏ ఒక్కరూ ఇంట్లో వంట చేసుకోకుండా హజారే దీక్షలో పాల్గొన్నారని రాలేగావ్ సిద్ధి డిప్యూటీ సర్పంచ్ లంకేష్ తెలిపారు. అన్నాజీ డిమాండ్లు నెరవేరకుంటే గ్రామమంతా ఆత్మాహుతి చేసుకుంటుందన్నారు. ఏట్టి పరిస్థితుల్లోనూ ఆయనను దీక్ష విరమించేలా చేయాలని, ఇందుకు తమ గ్రామస్థులంతా సిద్ధమని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరఫున రక్షణ శాఖ సహాయ మంత్రి సుభాష్ భమ్రే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున గిరీష్ మహాజన్‌లు సోమవారంనాడు అన్నా హజారేను కలిసి నిరాహార దీక్ష విరమింపజేసే ప్రయత్నాలు చేశారు. అయితే ప్రభుత్వ ప్రతిపాదనల్లో ఎలాంటి బలమైన నిర్ణయాలు లేవని, ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని, తమ దీక్ష కొనసాగుతుందని హజారే తెగేసి చెప్పారు.



సుప్రీం కోర్టులో విజయం మాదంటే మాదే!

- సుప్రీంకు ధన్యవాదాలు తెలిపిన బెంగాల్ సీఎం మమత
- మోడీ, షాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకారులని విమర్శలు
- విపక్షనేతలతో చర్చించాకే దీక్ష విరమణ
- మమతపై ప్రశంసలు కురిపించిన బిజెపి ఎంపి శత్రుఘ్నసిన్హా
- దీదీకి షాక్ తగిలిందంటున్న కమలనాధులు

న్యూఢిల్లీ : కేంద్రం, బెంగాల్ గవర్నమెంట్ల మధ్య మొదలైన పంచాయతీ సుప్రీం కోర్టుకు చేరిన సంగతి తెలిసిందే. శారదా, రోజ్‌వ్యాలీ చిట్‌ఫండ్ కుంభకోణాలకు సంబంధించి కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను అదుపులోకి తీసుకోవాలనుకున్న సీబీఐని బెంగాల్ పోలీసులు ఆదివారం అడ్డుకున్నారు. కోర్టు అనుమతి లేకుండా సీబీఐ దౌర్జన్యం చేస్తోందని ఆరోపిస్తూ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో సీఎం మమతా బెనర్జీ నిరసన దీక్ష కూడా చేస్తున్నారు. రాజీవ్ కుమార్‌ను విచారించేందుకు అనుమతించాలంటూ సీబీఐ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టును మంగళవారం విచారించింది. సీబీఐ ఎదుట కోల్‌కతా కమిషనర్ హాజరు కావాల్సిందేనని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 20కి వాయిదా వేసింది. (బెంగాల్ యుద్ధం) ఈ తీర్పుతో దీదీకి గట్టి షాక్ తగిలింది. విజయం మాదే అని ఎన్డీయే పక్షాలు వ్యాఖ్యానిస్తుండగా.. దీదీ మాత్రం నైతిక విజయం మాదేనంటూ సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు తెలువుతున్నారు. సీబీఐ విచారణను తామెప్పుడూ అడ్డుకోలేదని.. అది వ్యవహరించిన తీరును మాత్రమే వ్యతిరేకించామని చెప్తున్నారు. ప్రధాని మోదీ, బీజేపీ చీఫ్ అమిత్ షా ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారారని విమర్శలు గుప్పిస్తున్నారు. మోదీ ప్రభుత్వంపైనే తమ యుద్ధమని ఉద్ఘాటించారు. విపక్ష నేతలతో చర్చించాకే దీక్ష విరమణపై నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు.

యోగిజీ..ముందు యూపీని చక్కదిద్దండి:

పశ్చిమ బెంగాల్‌లో పార్టీ ప్రచార ర్యాలీలో పాల్గొనేందుకు సంసిద్ధమైన యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్‌పై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. ఇతర రాష్ట్రాలపై వ్యాఖ్యలు చేసే ముందు ఆయన తన రాష్ట్రాన్ని చక్కదిద్దుకోవాలని ఆమె హితవు పలికారు. రాష్ట్రంలో యోగి హెలికాప్టర్ ల్యాండయ్యేందుకు అనుమతి నిరాకరించడంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ముందుగా యూపీపై దృష్టిపెట్టమని యోగిని కోరండంటూ మండిపడ్డారు.

యూపీలో ఎంతో మంది అమాయకులను చంపేశారు, పోలీసులనూ హత్య చేశారు. ఎంతో మందిని ఊచకోత కోశారు. సొంత రాష్ట్రంలో ముఖం చెల్లని యోగి బెంగాల్ చుట్టూ తిరుగుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. మరోవైపు యోగి ఆదిత్యానాథ్ ర్యాలీలకు బెంగాల్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో మంగళవారం ఆయన టెలిఫోన్ ద్వారానే ఆయా వేదికల వద్ద పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాగా కోల్‌కతా పోలీస్ కమిషనర్ నివాసంపై సీబీఐ బృఎందం దాడులు చేపట్టడాన్ని నిరసిస్తూ ఆమె తన దీక్షను కొనసాగిస్తున్నారు.

ఆమె ఉక్కు మహిళ:

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీతో జాగ్రత్తగా వ్యవహరించాలని బీజేపీ నాయకత్వానికి ఆ పార్టీ ఎంపీ శత్రుఘ్న సిన్హా సూచించారు. ప్రభుత్వాన్ని, పార్టీని తన వ్యాఖ్యలతో తరచూ ఇరకాటంలోకి నెట్టే సిన్హా మమతా వర్సెస్ సీబీఐ వ్యవహారంలోనూ తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతా పోలీస్ కమిషనర్ నివాసంపై సీబీఐ దాడుల నేపథ్యంలో మమతా సర్కార్, కేంద్ర ప్రభుత్వం మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. మమతా బెనర్జీ ఐరన్ లేడీ అని ఆమెను జాగ్రత్తగా హ్యాండిల్ చేయకుంటే ప్రమాదమని పార్టీని హెచ్చరించారు. ఏమైనా సమయం మించిపోతుంది జాగ్రత్త అంటూ సిన్హా నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తూ ట్వీట్ చేశారు. శత్రుఘ్న సిన్హా గతంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ కేంద్ర నాయకత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. నోట్ల రద్దు, జీఎస్టీ సహా మోదీ సర్కార్ చేపట్టిన పలు విధాన నిర్ణయాలతో ఆయన పలుమార్లు విభేదించారు.



ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా గూండాలే



లక్నో: బడ్జెట్ సమావేశాల తొలిరోజైన మంగళవారంనాడు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి అంతరాయం కలిగిస్తూ విపక్షాలు అనుసరించిన తీరుపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యేలను గూండాలతో పోల్చారు. యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎస్పీ, బహుజన్ సమాజ్ పార్టీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో గలభా సృష్టించడంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఇవాళ వాడివేడిగా ప్రారంభమయ్యాయి. ఉభయ సభలనూ ఉద్దేశించి గవర్నర్ రామ్ నాయక్ ప్రసంగిస్తుండగా, విపక్ష నేతలు పేపర్ ఉండలను ఆయనపై విసిరారు. దీనిపై సభానంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఎస్పీ, బీఎస్‌పీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తన అప్రజాస్వామికమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఇలాంటి ప్రవర్తన వల్ల ప్రజాస్వామ్య బలహీనపడటంతో పాటు వ్యవస్థల ప్రతిష్ట దిగజారుతుందని అన్నారు. 'సమాజ్ వాదీ పార్టీ సభ్యులు సభలో గూండాగిరి చేశారు. గవర్నర్ ప్రసంగిస్తుండగా ఆయనపై పేపర్ బాల్స్ విసిరారు. వారిది గూండాల పార్టీ. ఇప్పటికీ వాళ్లు తమ గూండాగిరి విడిచిపెట్టడం లేదు' అని ఆదిత్యనాథ్ మండిపడ్డారు. కాగా, ఈనెల 7న యోగి సర్కార్ 2019–20 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ సమర్పించనుంది. ఈనెల 12 నుంచి నాలుగు రోజుల పాటు బడ్జెట్‌పై చర్చ జరుగుతుంది.

బెంగాల్ ఘటనపై పెదవి విప్పని టీఆర్ఎస్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో మోదీ వర్సెస్ దీదీలా మారిన రాజకీయ పరిణామాలు దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. వివిధ రాజకీయ పార్టీలన్నీ ఈ ఘటనపై స్పందిస్తుండగా తెలంగాణలోని అధికార పార్టీ టీఆర్ఎస్, ఒడిశాలోని బీజేడీ, తమిళనాడులోని అన్నాడీఎంకేలు పెదవి విప్పకపోవడంపై జాతీయ మీడియాలో విస్తృత కథనాలు వస్తున్నాయి. మమత బెనర్జీ ధర్నాపై ఈ మూడు పార్టీలు పెదవి విప్పకపోవడం వెనక రాజకీయ కారణాలు ఉన్నాయని, ఎన్నికల అనంతర రాజకీయానికి ఇది సంకేతమని అంటున్నాయి. ఫెడరల్ ఫ్రంట్ కోసం తీవ్రంగా కృషి చేస్తున్న టీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. అందులో భాగంగా తొలుత కలిసింది మమతనేనని, కానీ ఇప్పుడామె బీజేపీపై పోరాడుతుంటే కేసీఆర్ మౌనం దాల్చారని పేర్కొన్నాయి. మరోవైపు ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ కూడా ముఖం చాటేశారు. బీజేపీతో రహస్య ఒప్పందం కారణంగానే ఆయన ఈ వివాదంపై స్పందించలేదని పేర్కొన్నాయి. తమిళనాడులోని ప్రతిపక్ష డీఎంకే మమతకు సంఘీభావం ప్రకటించడం వల్లే అన్నాడీఎంకే ఈ వివాదానికి దూరంగా ఉన్నట్టు జాతీయ మీడియా తమ కథనాల్లో పేర్కొంది.

సినిమా చాన్స్ ఇప్పిస్తానని బాలికపై లైంగికదాడి



చెన్నై: సినిమా చాన్సులు పేరిట మాయమాటలు చెప్పి బాలికపై లైంగికదాడికి పాల్పడిన చెన్నైకి చెందిన ఎంబీఏ పట్టభద్రుడిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై ముగప్పేర్‌కు చెందిన 17 ఏళ్ల బాలిక పదో తరగతితో చదువు ముగించి సినిమాల్లో వేషాలకోసం ప్రయత్నాలు సాగిస్తోంది. చెన్నై పెరియమేడులోని ఒక సినీ దర్శకుని వద్ద గత రెండు వారాలుగా నటనపై శిక్షణ పొందుతోంది. ఈనెల 2వ తేదీన శిక్షణకని ఇంటి నుంచి బయలుదేరిన బాలిక మరలా ఇంటికి చేరుకోలేదు. బాలిక తండ్రి దర్శకుని వద్దకు వచ్చి విచారించగా తన స్నేహితునితో మహాబలిపురంలో ఉన్నానని, తనను వెతకవద్దని పేర్కొంటూ బాలిక నుంచి ఎస్ఎంఎస్ వచ్చిన సంగతిని తెలిపాడు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మహాబలిపురంలోని ఒక లాడ్జిలో బాలిక ఒక యువకుడితో కలిసి ఉండగా పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. సినిమా చాన్స్‌ల కోసం టిక్‌టాక్ యాప్‌లో సదరు బాలిక కొన్ని సన్నివేశాల నటనను పొందుపరచింది. వాటిని చూసిన తిరువెర్కేడుకు చెందిన దయాళన్ (31) అనే యువకుడు సినిమా చాన్స్‌లు ఇప్పిస్తానని నమ్మబలికాడు. మహాబలివురం వస్తే ఒక సినిమా దర్శకుడిని పరిచయం చేస్తానని ఈనెల 2వ తేదీన పిలుచుకువెళ్లాడు. ఇదే అదనుగా బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక మైనర్ కావడంతో దయాళన్‌ను పోక్సో చట్టం కింద సోమవారం అరెస్ట్ చేశారు.

మరోసారి శబరిమల వెళ్లేందుకు అనుమతివ్వండి

- మళ్లీ సుప్రీం మెట్లెక్కిన బిందు, కనకదుర్గ
- అయ్యప్పను దర్శించుకున్నది 51 మంది మహిళలు కాదు ..ఇద్దరే!:
- కేరళ సర్కారు యూ-టర్న్
- గతంలో 51 మంది దర్శించుకున్నట్టు సర్కారు అఫిడవిట్
- ఇప్పుడు మాట మార్చి ఇద్దరేనంటున్న పినరయి ప్రభుత్వం
- ఏ వయసు మహిళైనా వెళ్లవచ్చని సుప్రీంకోర్టు తీర్పు



తిరువనంత పురం : శబరిమల ఆలయంలోకి ప్రవేశించిన ఇద్దరు మహిళలు బిందు, కనకదుర్గలు మరోసారి సుప్రీంకోర్టు తలువుతట్టారు. శబరిమల తీర్పు విషయంలో వేసిన రివ్యూ పిటిషన్లలో తమను వ్యాజ్యదారులుగా చేర్చుకోమని వాళ్లు కోరారు. అలాగే శబరిమల ఆలయ తలువులు మరోసారి తెరిచిన సమ యంలో తాము వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వాళ్లిద్దరూ ఈ పిటిషన్ వేశారు. దీనికి సంబంధించి సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టనుంది. శబరిమల ఆలయంలోకి ప్రవేశించినందుకు తమకు బెదిరింపులు వస్తున్నాయని, ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించాలని కోరుతూ ఇటీవల ఆ ఇద్దరు మహిళలు గత నెల సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం బిందు, కనకదుర్గలకు 24/7 రక్షణ కల్పించాలంటూ కేరళ ప్రభుత్వాన్ని ఆదేశించింది. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలు ప్రవేశించవచ్చని గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలోనే జనవరి 2వ తేదీన బిందు, కనకదుర్గలు ఆలయంలోకి వెళ్లారు. దీంతో పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగాయి. ఆలయంలోకి వెళ్లిన అనంతరం వారిద్దరూ కొన్ని రోజుల పాటు అజ్ఞాత ప్రదేశంలో తలదాచు కున్నారు. జనవరి 15న కనక దుర్గ తన ఇంటికి వెళ్లగా.. ఆమె అత్త కనకదుర్గపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే బిందు, కనకదుర్గలు తమకు రక్షణ కల్పించాలని సుప్రీం కోర్టును ఆశ్రయించిన విష యం విదితమే అయ్యప్పను దర్శించుకున్నది 51 మంది మహిళలు కాదు ..ఇద్దరే: కేరళ, శబరిమలలోని అయ్యప్ప ఆలయాన్ని 51 మంది మహిళలు సందర్శించారని గతంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసిన కేరళ ప్రభుత్వం యూ–టర్న్ తీసుకుంది. ఆలయంలోకి 51 మంది మహిళలు వెళ్లినట్టు తామిచ్చిన అఫిడవిట్ సరికాదని తేలిందని, ఇప్పటివరకూ ఇద్దరు మహిళలు మాత్రమే అయ్యప్పను దర్శించు కున్నట్టు స్పష్టంగా తెలుస్తోందని తాజాగా పేర్కొంది. మకరవిళక్కు సమయం లో బిందు అమ్మణ్ణి, కనకదుర్గలు పోలీసుల ఆలయంలోకి వెళ్లగా, ఆలయాన్ని మూసివేసి, తిరిగి శుద్ధి కార్యక్రమాల అనంతరం స్వామి దర్శనానికి భక్తులను అనుమతించిన సంగతి తెలిసిందే.

అయ్యప్ప ఆలయంలోకి ఏ వయసు మహి ళైనా వెళ్లవచ్చని, సుప్రీంకోర్టు గత సంవత్సరంలో తీర్పు ఇచ్చిన తరువాత, ఆల యాన్ని నాలుగుసార్లు తెరువగా, ఇద్దరు మహిళలు జనవరి తొలివారంలో స్వామి సన్నిధికి వెళ్లి చరిత్ర సృాఎష్టించారు. పలువురు మహిళలు ఇదే ప్రయ త్నం చేసినప్పటికీ భక్తుల నిరసనల కారణంగా స్వామిని చేరలేకపోయారు.

పారిస్‌లో భారీ అగ్నిప్రమాదం

నివాస భవనంలో మంటలు చెలరేగి ఏడుగురి మృతి



పారిస్: ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ 8 అంతస్తుల నివాస భవనంలో మంటలు చెలరేగి ఏడుగురు మృతి చెందారు. పారిస్‌లోని 16వ అరోన్ డిసెమెంట్‌లో గల రు ఎర్లాంగర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఎర్లాంగర్‌లోని ఓ నివాస భవనంలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే భవనమంతా మంటలు వ్యాపించాయి. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేసేందుకు యత్నించారు. మంటల్లో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే ఏడుగురు సజీవదహనమయ్యారు. మరో 28 మందిని రక్షించి బయటకు తీసుకొచ్చారు. ఇంకా కొందరు మంటల్లో చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. వారిని రక్షించేందుకు సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. దాదాపు 200 మంది అగ్నిమాపక సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. 7, 8వ అంతస్తులో మంటలు ఇంకా చెలరేగుతున్నాయి. మంటల తాకిడి ఎక్కువగా ఉండటంతో పక్కనే ఉన్న భవనాలను కూడా అధికారులు ఖాళీ చేయించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

ఫండింగ్ కోసం చిన్నారితో తండ్రి విన్యాసాలు




కౌలాలంపూర్ : ప్రపంచ పర్యటనకై డబ్బులు సేకరించేందుకు ఓ రష్యన్ జంట తమ చిన్నారి పట్ల క్రూరంగా ప్రవర్తించింది. వీధుల్లో నాలుగు నెలల పసికందుతో విన్యాసాలు చేస్తూ తమాషా చేసింది. దీంతో ఆగ్రహించిన మలేషియా పోలీసులు సోమవారం వారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. రష్యాకు చెందిన ఓ వ్యక్తి తన భార్యతో కలిసి ప్రపంచ పర్యటన చేయాలని భావించాడు. ఇందులో భాగంగా సోమవారం కౌలాలంపూర్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో పర్యటన ఖర్చుల నిమిత్తం డబ్బు సేకరించేందుకు సదరు వ్యక్తి తన కూతురిని గాల్లోకి ఎగురవేస్తూ వివిధ రకాల విన్యాసాలు చేశాడు. ఆమె ఏడుస్తున్నా పట్టించుకోకుండా తలకిందులుగా వేలాడదీస్తూ తన ఆటను కొనసాగించాడు. ఆ సమయంలో పక్కనే ఉన్న చిన్నారి తల్లి.. మేము ప్రపంచ పర్యటన చేస్తున్నాం అనే ప్లకార్డు పట్టుకుని కూర్చుని ఉంది.

ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. కాగా ఈ వీడియోపై మండిపడిన నెటిజన్లు.. స్టుపిడ్.. మీ సరదా కోసం చిన్నారిని ఇలా హింసిస్తారా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

ధీమా వెనుక కారణమిదే!

ఉత్తర్‌ప్రదేశ్ బీఎస్పీ, ఎస్పీ కూటమి

- రెండు పార్టీల కూటమితో బిజెపికి దెబ్బ
- యుపి ఫలితాలే కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు దిశానిర్దేశం
- ఓట్లు కాపాడుకునే ప్రయత్నాల్లో అన్ని పార్టీలు
- కమలాన్ని వికలం చేయాలని చూస్తున్న మాయా, అఖిలేష్‌లు
- గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయం



లక్నో: దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లో విజయం సాధిస్తే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం అవుతుందని అన్ని పార్టీలు భావిస్తాయి. ఈ రాష్ట్రంలోని 80 సీట్లు.. లోక్‌సభలో 15 శాతంగా ఉన్నాయి. దీంతో ఆ రాష్ట్రంలో ఎలాగైనా అత్యధిక స్థానాల్లో గెలవాలని ప్రధాన పార్టీలు శతవిధాలా ప్రయత్నిస్తాయి. దేశ రాజకీయాల్లో ఇంతగా ప్రభావం చూపే ఆ రాష్ట్రంలో మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), అఖిలేశ్ యాదవ్ ఆధ్వర్యంలోని సమాజ్ వాదీ పార్టీ (ఎస్పీ)కి గట్టి పట్టు ఉంది. ఈ రెండు పార్టీలు కూటమిని ఏర్పాటు చేసిన నేపథ్యంలో భాజపాకు గట్టి దెబ్బే తగులుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

గతంలో జరిగిన లోక్‌సభ, యూపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ విషయాన్నే స్పష్టం చేస్తున్నాయి. అయితే, గత ఎన్నికల్లో సాధించిన ఓట్ల శాతాన్ని ఈ పార్టీలు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఓట్ల శాతం భాజపా కన్నా ఎక్కువ..

2009 నుంచి ఇప్పటివరకు ఆ రాష్ట్రంలో రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అలాగే, అప్పటి నుంచి రెండుసార్లు లోక్‌సభ ఎన్నికలు (2009, 2014) జరిగాయి. 2009 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా ఆ రాష్ట్రంలో సాధించిన ఓట్ల శాతం 17.50గా ఉంది. ఆ ఎన్నికల్లో బీఎస్పీకి వచ్చిన ఓట్ల శాతం 27.42 కాగా, ఎస్పీకి 23.25 శాతం వచ్చాయి. అంటే ఈ ఇరు పార్టీలకు కలిపి ఆ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం 50.67గా ఉంది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో భాజపా ఏకంగా 71 సీట్లు సాధించింది. ఓట్ల శాతం 42.32గా వచ్చింది. ఈ ఎన్నికల్లో బీఎస్పీ, ఎస్పీలకు వరుసగా 19.62%, 22.18% ఓట్లు వచ్చాయి. ఈ రెండు పార్టీలకు వచ్చిన ఓట్ల శాతాన్ని కలిపితే 41.80గా ఉంది. భాజపాకు వచ్చిన దాంతో ఇది దాదావు సమానంగా ఉంది.

అలాగే, ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా పరిశీలిస్తే.. బీఎస్పీ–ఎస్పీ కలిస్తే భాజపాకు ముప్పేనని అర్థమవుతోంది. 2012 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు 15%, బీఎస్పీ, ఎస్పీలకు 11.70%, 29.10% ఓట్లు వచ్చాయి. ఈ ఇరు పార్టీలకు కలిపి మొత్తం వచ్చిన ఓట్ల శాతం 40.80గా ఉంది. అలాగే, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన భాజపాకు 39.67% ఓట్లు రాగా, బీఎస్పీ, ఎస్పీలకు 22.23%, 21.82% వచ్చాయి. ఈ రెండు పార్టీలకు కలిపి వచ్చిన ఓట్ల శాతం 44.05గా ఉంది. అంటే వీరి ఓట్ల శాతం.. భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన భాజపా రాబట్టిన ఓట్ల కన్నా ఎక్కువగా ఉంది. వీటిని బట్టి ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే భాజపాకు చిక్కులు తప్పవని తెలుస్తోంది.

మిత్రపక్షాల అభ్యర్థులకు ఓట్లు వేస్తారా?

అయితే, బీఎస్పీ ఓటర్లు.. ఎస్పీ అభ్యర్థులు పోటీ చేస్తున్న స్థానాల్లో వారికి ఓటు వేయాల్సి ఉంటుంది. అలాగే ఎస్పీ ఓటర్లు.. బీఎస్పీ నేతలు బరిలోకి దిగిన స్థానాల్లో వారికి ఓట్లు వేయాల్సి ఉంటుంది. 2014 లోక్‌సభ ఎన్నికల ఓట్ల షేరింగ్ ప్రకారం విశ్లేషిస్తే.. ఆ ఎన్నికల్లో ఈ ఇరు పార్టీలు కూటమి ఏర్పాటు చేసి పోటీ చేశారని అనుకుందాం. బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఎస్పీ ఓటర్లు, అలాగే, ఎస్పీ అభ్యర్థులు బరిలోకి దిగిన స్థానాల్లో బీఎస్పీ ఓటర్లు తమ మిత్రపక్షాలకి మద్దతు తెలిపి ఓట్లు వేస్తే.. వీరి కూటమికి మొత్తం 41 సీట్లు వచ్చేవి. భాజపా ఆధ్వర్యంలోని ఎన్డీఏకి 37 సీట్లు మాత్రమే వచ్చేవి. మరో రెండు సీట్లు కాంగ్రెస్‌కు దక్కేవి. ఓటర్లు ఆ పార్టీలకు ఇదే రీతిలో మద్దతు తెలిపితే రానున్న ఎన్నికల్లో ఈ ఫలితమే వచ్చే అవకాశం ఉంటుంది. ఒకవేళ 2014లో బీఎస్పీ–ఎస్పీకి వచ్చిన ఓట్ల శాతంలో ఈ సారి 20 శాతం ఓట్లను కోల్పోతే మాత్రం ఆ కూటమి దెబ్బతింటుంది. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏకి 60, బీఎస్పీ–ఎస్పీకి 18, కాంగ్రెస్‌కి 2 సీట్లు దక్కే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఈ కూటమి గత లోక్‌సభ ఎన్నికల్లో కంటే ఈ సారి 40 శాతం ఓట్లను కోల్పోతే ఎన్డీఏకి 72, బీఎస్పీ–ఎస్పీకి 6, కాంగ్రెస్‌కి 2 సీట్లు దక్కుతాయి. 2014 ఎన్నికల్లో తమకు దక్కిన ఓట్ల శాతం మళ్లీ ఈ సారి కూడా దక్కేట్లు బీఎస్పీ–ఎస్పీ జాగ్రత్త పడాల్సి ఉంటుంది. గతేడాది ఈ ఇరు పార్టీలు కలిసి ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉప ఎన్నికల్లో పోటీ చేసి భాజపాపై విజయం సాధించాయి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య.. ఎంపీ పదవులకు రాజీనామా చేయడంతో గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను సమాజ్‌వాదీ పార్టీ ఓడించింది. ఎస్పీ అభ్యర్థులకు బీఎస్పీ ఓటర్లు కూడా మద్దతు తెలిపారని చెప్పుకోవాలి. ఇదే విధంగా రానున్న ఎన్నికల్లోనూ తామే విజయం సాధిస్తామని ఆ ఇరు పార్టీలు భావిస్తున్నాయి. ఎస్పీ–బీఎస్పీకి గతంలో మద్దతు తెలిపిన ఓటర్లు.. ఆ పార్టీల పట్ల నమ్మకం కోల్పోకుండా మరోసారి విధేయతను చూపిస్తే ఈ కూటమి గెలుపు సాధ్యమే.

విదేశాల నుంచి వచ్చీరాగానే...

సోదరుడితో సమావేశమైన ప్రియాంకా గాంధీ!



న్యూఢిల్లీ : గత నెలలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన ప్రియాంకా గాంధీ, విదేశీ పర్యటనను ముగించుకుని రాగానే, తన సోదరుడు రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. సోమవారంనాడు న్యూఢిల్లీలో ల్యాండ్ అయిన ఆమె, ఆ వెంటనే నేరుగా తుగ్లక్ రోడ్డులో ఉన్న రాహుల్ నివాసానికి వెళ్లారు. ఆపై వీరిద్దరి మధ్యా ఉత్తర ప్రదేశ్ తూర్పు ప్రాంతంలో ఎన్నికల వ్యూహంపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఇదే సమావేశంలో పశ్చిమ యూపీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జ్యోతిరాదిత్య సింధియా కూడా పాల్గొన్నారు. కాగా, గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యుల కీలక సమావేశం జరుగనుండగా, ఈ సమావేశానికి కూడా ప్రియాంకా గాంధీ హాజరవుతారని తెలుస్తోంది. మరికొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో, ప్రాంతీయ పార్టీలతో పొత్తులపై ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఎన్నికలకు సిద్ధమయ్యే విషయమై, విపక్ష పార్టీలతో తరచూ చర్చిస్తున్న రాహుల్, గత నెలలో స్వయంగా ప్రియాంక రాజకీయ అరంగేట్రంపై ప్రకటన వెలువరించిన సంగతి విదితమే.

సూర్య స్పోర్ట్స్

అవన్నీ గాలి మాటలే : సర్ఫరాజ్



సెంచూరియన్ : దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ ఆండిల్ పెహ్లువాకియోపై వర్ణ వివక్ష వ్యాఖ్యలు చేయడంతో పాకిస్తాన్ క్రికెట్ జట్టు కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్‌పై నాలుగు మ్యాచ్‌ల నిషేధం పడిన సంగతి తెలిసిందే. సఫారీలతో రెండో వన్డే సందర్భంగా పెహ్లువాకియోపై అనుచిత వ్యాఖ్యలు చేసి సర్ఫరాజ్ నిషేధానికి గురయ్యాడు. ఈ క్రమంలోనే పాక్ వెటరన్ క్రికెటర్ షోయమ్ మాలిక్‌కు ఆ జట్టు పగ్గాలను అప్పుచెబుతూ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే మాలిక్‌తో సర్ఫరాజ్‌కు సఖ్యత లేదనే వార్తలు హల్ చేశాయి. వీరి మధ్య ఎప్పట్నుంచో విభేదాలు నెలకొన్నాయనే ఊహాగానాలు వినిపించాయి. ప్రధానంగా సర్ఫరాజ్ సారథ్యంలో మాలిక్ ఆడటానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది ఆ వార్తల సారాంశం. కాగా, దీన్ని తాజాగా సర్ఫరాజ్ ఖండించాడు. తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవంటూ చెప్పుకొచ్చాడు. అవన్నీ గాలి మాటలుగా పేర్కొన్న సర్ఫరాజ్.. తమ జట్టంతా కలిసి కట్టుగానే ఉందంటూ స్పష్టం చేశాడు. ప్రస్తుతం మా జట్టులో ఎటువంటి విభేదాలు లేవు. అందులో ఎటువంటి వాస్తవం లేదు. నా నాయకత్వంలో మాలిక్ ఆడటానికి అయిష్టంగా ఉన్నాడనే వార్తలు సత్య దూ రం. మేమంతా ఒకరికి ఒకరు సపోర్ట్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని సర్ఫరాజ్ తెలిపాడు.

రణ్‌వీర్‌తో సింధు సెల్ఫీ



ముంబయి : ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌ను కలిశారు. ముంబయిలో జరుగుతున్న లాక్మే ఫ్యాషన్ వీక్ కార్యక్రమంలో సోమవారం సింధు పాల్గొన్నారు. తెలుపు రంగు గౌను ధరించి ర్యాంప్ వాక్ చేశారు. ఈ వేడుకకు హాజరైన రణ్‌వీర్ సింగ్‌ను ఆమె కలిశారు. ఆయనతో కలిసి దిగిన సెల్ఫీను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. గల్లీ బాయ్‌తో సెల్ఫీ.. మిమ్మల్ని మళ్లీ కలిసినందుకు సంతోషంగా ఉంది. మీరెప్పుడూ ఇలాగే అందరినీ ఉత్సాహపరుస్తూ ఉండాలి. గల్లీబాయ్ సినిమాకు ఆల్ ది బెస్ట్ అని పేర్కొన్నారు. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో గల్లీ బాయ్ చిత్రం తెరకెక్కింది. ఫిబ్రవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందుకే సింధు.. రణ్‌వీర్‌ను గల్లీబాయ్ అని సంబోధించారు. సింధుతో పాటు సైనా నెహ్వాల్, ప్రముఖ రెజ్లర్ గీతా ఫొగాట్ కూడా ర్యాంప్ వాక్ చేసి ఆకట్టుకున్నారు. వీరు ముగ్గురూ వివిధ ఫ్యాషన్ డిజైనర్లకు షో స్టాపర్స్‌గా వ్యవహరించారు. 1999 నుంచి ఏటా ఐఎంజీ రిలయన్స్ లిమిటెడ్, లాక్మే సంస్థలు సంయుక్తంగా ఈ ఫ్యాషన్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఇది భారత్‌లో ప్రీమియర్ ఫ్యాషన్ ఈవెంట్. భారత్‌కు చెందిన ఫ్యాషన్ డిజైనర్లతో పాటు అంతర్జాతీయ డిజైనర్లు రూపొందించిన దుస్తులను ప్రదర్శిస్తారు. శీతకాలంలో, వేసవి కాలంలో ఈ వేడుకను నిర్వహిస్తుంటారు.

బుమ్రాతో జర జాగ్రత్త : సచిన్



న్యూఢిల్లీ : భారత క్రికెట్ జట్టులో ప్రధాన బౌలర్ పాత్ర పోషిస్తున్న జస్ప్రిత్ బుమ్రాపై దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. తన వైవిధ్యమైన బౌలింగ్‌తో ప్రపంచ టాప్ ఆటగాళ్లకు సైతం బుమ్రా చుక్కలు చూపిస్తున్నాడని సచిన్ కొనియాడాడు... రాబోవు వరల్డ్‌కప్‌లో మరింత ప్రమాదకర బౌలర్‌గా ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టించడం ఖాయమన్నాడు. ఈ ఏడాది జరుగనున్న వన్డే ప్రపంచకప్‌లో బుమ్రాతో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బందులు తప్పవని హెచ్చరించాడు. ఎప్పటికప్పుడు బౌలింగ్‌ను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగుతున్న బుమ్రా సక్సెస్ నాకేమీ ఆశ్చర్యం కల్గించడం లేదు. నేను అతనితో గడిపిన సమయాల్లో బూమ్రాలో ఒక నిజాయితీ చూశా. ప్రధానంగా బౌలింగ్‌లో పరిణితి సాధించడానికి ఎప్పుడూ కష్ట పడుతూనే ఉంటాడు. ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాళ్లను సైతం బుమ్రా తన బౌలింగ్‌తో బోల్తా కొట్టించడం ప్రశంసనీయం. అతనొక వైవిధ్యమైన బౌలర్. నిలకడగా వికెట్లు సాధించడం అతని కచ్చితమైన బౌలింగ్‌కు నిదర్శనం. అదే అతన్ని ప్రమాదకరమైన బౌలర్‌గా నిలబెట్టింది. ఏ ప్రణాళికలతో మైదానంలోకి దిగుతాడో దాన్ని అమలు చేయడంలో బుమ్రా దిట్ట. వరల్డ్‌కప్‌లో పాల్గొనబోయే భారత జట్టుకు బూమ్రా పెద్ద ఆస్తి. ప్రత్యర్థి జట్లకు బూమ్రా బౌలింగ్‌తో పెను ప్రమాదం పొంచి ఉంది అని సచిన్ విశ్లేషించాడు. మరొకవైపు యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌ను సచిన్ కొనియాడాడు. ఎటువంటి భయలేకుండా క్రికెట్ ఆడుతున్న పంత్‌కు తానొక అభిమానిగా పేర్కొన్నాడు. ఎంజాయ్ చేస్తూ క్రికెట్ ఆడే రిషభ్‌కు మంచి భవిష్యత్తు ఉందని తెలిపాడు.

భారత్-కివీస్ మధ్య నేడు

ఢీ20



- రోహిత్ సేనకు రిజర్వు పరీక్ష
- కుల్‌దీప్‌నే నమ్ముకున్న భారత్
- భారత్‌తో ఢీ కొట్టేందుకు ఆత్రుతగా ఉందంటున్న విలియమ్‌సన్
- మ్యాచ్ ఈరోజు మధ్యాహ్నం గం.12.30కి ఆరంభం కానుంది

వెల్లింగ్టన్ : ఇప్పటికే ఆస్ట్రేలియా గడ్డపై ఎదురులేని ఆటతీరును ప్రదర్శించిన టీమిండియా... అదే ఊపులో న్యూజిలాండ్ పర్యటనలోనూ దుమ్ము దులిపింది. ఐదు మ్యాచ్‌ల వన్డే సీరీస్‌ను 4-1 తేడాతో కైవసం చేసుకొని స్వదేశమైనా... పరాయి గడ్డపైన అయినా తమదే పైచేయి అని నిరూపించుకుంది భారత్. ఇప్పుడు అదే ఆత్మ విశ్వాసంతో టీ20 సీరీస్‌కు సిద్ధమైంది. నేడు వెల్లింగ్టన్ వేదికగా జరుగనున్న తొలి టీ20 మ్యాచ్‌కి భారత్ సిద్ధమైంది. ఇప్పటికే ఆఖరు వన్డేకు సారథ్యం వహించి రోహిత్ శర్మ మరోసారి భారత టీ20 జట్టుకు నేతృత్వం వహించనున్నాడు. మరో వైపు పటిష్టమైన భారత జట్టును ఎదుర్కొనడానికి టీ20 ఫార్మాట్‌కు ఫేవరైట్ అయిన న్యూజిలాండ్ సై అంటోంది. టీమిండియా లాంటి అగ్రశ్రేణి జట్టుపై తమ రిజర్వు ఆటగాళ్లను పరీక్షించేందుకు ఆత్రుతగా ఉన్నట్టు న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఉవ్విళ్లూరుతున్నాడు. ఆల్‌రౌండర్లు ఎక్కువ మంది ఉండటంతో జట్టును సమతూకంగా ఉంచడం అవసరమని వెల్లడించాడు. టీ20 సిరీస్‌లో ఆల్‌రౌండర్ డారిల్ మిచెల్, పేసర్ బ్లెయిర్ టిక్నెర్ అరంగేట్రం చేస్తున్నారు. తక్కువ మ్యాచ్‌లు ఆడిన ఆల్‌రౌండర్ స్కాట్ కగ్గిలిజెన్, టిమ్ సీఫెర్ట్‌ను తీసుకున్నారు. భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో కివీస్ 1-4తో ఓటమి పాలైన సంగతి తెలిసిందే. గాయంతో మార్టిన్ గప్టిల్ సిరీస్‌కు దూరమయ్యాడు. మా వద్ద కొత్త కుర్రాళ్లు ఉన్నారు. సిరీస్‌లో కొందరు అరంగేట్రం చేయడం ఆసక్తిగా ఉంది. అద్భుతమైన భారత జట్టుపై ఎక్కువ మంది కుర్రాళ్లకు అవకాశం రావడం సానుకూల అంశం. పిచ్‌ను పరిశీలించిన తర్వాత జట్టు సమతూకం గురించి ఆలోచిస్తాం. మా వద్ద చాలామంది ఆల్‌రౌండర్లు ఉన్నారు. కొలిన్ మన్రో టాప్-3లో ఉంటాడు. పవర్ హిట్టర్ల బ్యాటింగ్ ఆర్డర్ మారొచ్చు. టిమ్ సౌథీ చాలా క్రికెట్ ఆడాడు. ప్రపంచ కప్‌ను దృష్టిలో పెట్టుకొని అతడికి విశ్రాంతి ఇవ్వాలి. టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్లకు వెంటవెంటనే అలవాటు పడటం కష్టం. కొత్త జట్టుగా ఆడుతుండటంతో కాస్త ఆత్రుతగానే ఉంది అని విలియమ్సన్ అన్నాడు.

ప్రస్తుతం మా ప్రధాన స్పిన్నర్ కుల్‌దీప్ యాదవే

ప్రస్తుత భారత క్రికెట్ జట్టులో నంబర్ వన్ స్పిన్నర్ ఎవరైనా ఉన్నారంటే అది కుల్దీప్ యాదవేనని కోచ్ రవి శాస్త్రి స్పష్టం చేశాడు. ఇక్కడ రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాల కంటే కూడా కుల్దీప్‌కే తొలి ప్రాధాన్యత ఉంటుందన్నాడు. ప్రధానంగా విదేశాల్లో కుల్దీప్ రాణించడాన్ని రవిశాస్త్రి ప్రస్తావించాడు. గత కొంతకాలంగా విదేశీ పిచ్‌లపై కుల్దీప్ విశేషంగా రాణించడంతో అతను కీలక బౌలర్‌గా మారిపోయాడన్నాడు. ఒకవేళ విదేశాల్లో ఒక స్పిన్నర్‌తో బరిలోకి దిగాలనుకుంటే మాత్రం కుల్దీప్‌కే తొలి ప్రాధాన్యత ఇస్తామంటూ వివరించాడు. అయితే ప్రతీ ఒక్కరికీ సమయం కచ్చితంగా వస్తుందంటూ అశ్విన్‌ను ఉద్దేశించి మాట్లాడాడు. 2018లో ఫిట్‌నెస్ రికార్డు సరిగా లేకపోవడం వల్లే అతను జట్టుకు దూరమయ్యాడన్నాడు. సిడ్నీ టెస్టులో ఐదు వికెట్లతో కుల్దీప్ రాణించడం అతనిలోని ప్రతిభను మరింత వెలుగులోకి తీసుకొచ్చింది. ఆ ప్రదర్శనతో నేను చాలా ఇంప్రెస్ అయ్యా. విదేశీ పిచ్‌లపై మణికట్టు స్పిన్‌తో ఆకట్టుకోవడంలో కుల్దీప్ సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. కచ్చితంగా టెస్టుల్లో మా ఓవర్‌సీస్ ప్రధాన స్పిన్నర్ అతనే. ఒకవేళ మ్యాచ్‌కు ఒక స్పిన్నర్‌తో వెళ్లాలనే యోచన చేస్తే మాత్రం కుల్దీప్‌నే తుది జట్టులోకి తీసుకుంటాం అని రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు.

తొలిసారి బరిలో పాండ్యా బ్రదర్స్

టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, అతని సోదరుడు కృనాల్ పాండ్యాలు అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో తొలిసారి కలిసి బరిలోకి దిగనున్నారు. దీనికి న్యూజిలాండ్‌తో జరిగే మూడు టీ20ల సిరీస్ వేదిక కానుంది. పాండ్యా బ్రదర్స్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసినప్పటికి ఇప్పటి వరకు కలిసి ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌ల్లో పాండ్యా బద్రర్స్ బరిలోకి దిగే



అవకాశం ఉంది. ఇదే జరిగేతే పాండ్యా బ్రదర్స్.. అమర్‌నాథ్ బ్రదర్స్, పఠాన్ బ్రదర్స్‌ల సరసన చేరనున్నారు. భారత్ తరఫున తొలి టెస్ట్ సెంచరీ సాధించిన లాల్ అమర్‌నాథ్ కుమారులైన మహిందర్ అమర్‌నాథ్, సురీంధర్ అమర్‌నాథ్‌లు భారత్ తరవున బ్రదర్స్‌గా తొలిసారి బరిలోకి దిగారు. అనంతరం ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్‌లు భారత్‌కు ప్రాతినిధ్యం వహించి ఈ జాబితాలో చేరారు. పఠాన్ బ్రదర్స్ ఎన్నో కీలక మ్యాచ్‌ల్లో అదరగొట్టి భారత్‌కు చిరస్మరణీయ విజయాలందించారు. ఇందులో 2009లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 59 పరుగుల భాగస్వామ్యంతో అందించిన విజయం హైలెట్. కాకతాళీయమో కానీ బరోడాకే చెందిన పాండ్యా బ్రదర్స్ ఇప్పుడు భారత్ తరఫున బరిలోకి దిగుతున్నారు. అయితే ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ సందర్భంగానే ఈ ఆల్‌రౌండర్ బ్రదర్స్ కలిసి బరిలో దిగాల్సి ఉండగా.. కృఎనాల్‌కు తుది జట్టులో అవకాశం లభించలేదు. అనంతరం స్వదేశంలో వెస్టిండీస్ జరిగిన మ్యాచ్ ద్వారా కృఎనాల్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశారు. అయితే ఆ సమయంలో పాండ్యా గాయంతో జట్టుకు దూరమయ్యాడు. దీంతో ఇప్పటి వరకు వీరు కలిసి బరిలోకి దిగే అవకాశం రాలేదు. కివీస్‌తోనైనా కలిసి బరిలోకి దిగుతారా లేదో వేచి చూడాల్సిందే. ఇక ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరవున పాండ్యా బ్రదర్స్ అదరగొట్టిన విషయం తెలిసిందే.

రిషభ్‌ను ఆడించండి: గావస్కర్



న్యూఢిల్లీ : ఆస్ట్రేలియాతో జరుగనున్న వన్డే సిరీస్‌కు టీమిండియా యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు అవకాశం ఇవ్వాలని మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ సూచించాడు. ఈ క్రమంలోనే అతన్ని నాలుగు లేదా ఐదు స్థానాల్లో ఆడించాలని పేర్కొన్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో బీసీసీఐ సెలక్టర్లు పంత్‌కు అవకాశం ఇవ్వని సంగతి తెలిసిందే. నా వరకూ అయితే ఆస్ట్రేలియా సిరీస్‌లో రిషభ్ పంత్ ఉండాలనే చెబుతా. టాప్ ఆర్డర్‌లో అతడి ఎడమచేతి వాటం జట్టుకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఉపఖండంలో ఆస్ట్రేలియాతో జరిగే ఐదు వన్డేల సిరీస్‌లో అతడిని ఎంపిక చేయాలి. పంత్‌ను 4, 5 స్థానాల్లో బ్యాటింగ్‌కు దింపి అదనపు బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఆడుతున్నాడో తెలుస్తుంది. అని గావస్కర్ అన్నారు. ఇప్పటి వరకు కెరీర్‌లో మూడు వన్డేలు ఆడిన రిషభ్ పంత్ పెద్దగా రాణించలేదు. రెండు ఇన్నింగ్సుల్లో కేవలం 41 పరుగులు మాత్రమే చేశాడు. ఇక టెస్టుల్లో రెండు శతకాలు నమోదు చేశాడు. ఆస్ట్రేలియాతో సిడ్నీ టెస్టులో 159 పరుగులత అజేయంగా నిలిచి అందర్నీ ఆకట్టుకున్నాడు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి మార్చి 13 వరకూ భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరుగునుంది. ఇందులో రెండు టీ20ల సిరీస్‌తో పాటు ఐదు వన్డేల సిరీస్ జరుగనుంది.

రెండో ర్యాంక్‌కు భారత్-టాప్‌లోనే కోహ్లి, బుమ్రా



దుబాయ్ : న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను 41తో గెలుచుకున్న భారత జట్టు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ర్యాంకింగ్స్‌లో ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుంది. సోమవారం ప్రకటించిన ఈ ర్యాంక్‌ల్లో భారత్ మూడో స్థానం నుంచి రెండో స్థానానికి (122 పాయింట్లు) ఎగబాకింది. ఇంగ్లండ్ (126) అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. చివరి రెండు వన్డేలు ఆడకపోయినా వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లి (887 పాయింట్లు) అగ్రస్థానానికి ఢోకా లేకుండా పోయింది. రోహిత్ శర్మ (854) రెండో స్థానంలో ఉండగా, శిఖర్ ధావన్ 10వ స్థానానికి పడిపోయాడు. బౌలర్ల జాబి తాలో బుమ్రా (808 పాయింట్లు) నంబర్‌వన్‌గా ఉన్నాడు. ట్రెంట్ బౌల్ట్ 10 నుంచి 3వ ర్యాంక్‌కు చేరు కోవడం విశేషం. భారత్ నుంచి కుల్దీప్ యాదవ్ (4), చహల్ (5) టాప్10లో కొనసాగుతున్నారు.



*గుంటూరు : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశ నలుమూలల నుంచి **3000** మంది క్రీడాకారులు ఈ పోటీ ల్లో పాల్గొన్నారు. **45** సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఈ పోటీలకు హాజరయ్యారు. రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్నింగ్, షార్ట్‌పుట్, జావెలిన్‌త్రో, హైజంప్, లాంగ్ జంప్ విభా గాలలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ నెల **10**వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయని అధికారులు తెలిపారు.*

కాఫీ విత్ కరణ్ షో పాండ్యా చాలా డిస్టర్బ్ అయ్యాడు



ముంబై : కాఫీ విత్ కరణ్ షోలో తాను మాట్లాడిన మాటలు వివాదానికి దారితీయడంతో హార్దిక్‌పాండ్యా చాలా డిస్టర్బ్ అయ్యాడని అతడి మెంటర్, మాజీ సెలక్షన్ కమిటీ చైర్మన్ కిరణ్ మోరే తెలిపారు. ఆ షోలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుంటున్నాడని వివరించాడు. ప్రస్తుతం పాండ్యా టీమిండియా కోసం అహర్నిశలు కృఎషి చేస్తున్నాడని మోరే తెలిపాడు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న కిరణ్ మోరే మాట్లాడుతూ.. ఆ షోలో పాండ్యా కంట్రోల్ తప్పి ఏదేదో మాట్లాడాడు. కానీ పాండ్యా స్వభావం, వ్యక్తిత్వం అటువంటిది కాదు. పొరపాట్లనేవి ప్రతీ ఒక్కరి జీవితంలో సహజం. దీనిపై ఇప్పటికే బీసీసీఐకి, మహిళలకు క్షమాపణలు చెప్పాడు. ప్రస్తుతం అన్ని వివాదాలు తొలిగిపోయాయి. పాండ్యాకు ఇప్పుడు క్రికెట్ గురించి తప్ప వేరే ధ్యాసే లేదు. ప్రపంచకప్‌లో టీమిండియాకు పాండ్యా అదనపు బలం. కేఎల్ రాహుల్ కూడా తన పొరపాట్లను సరిదిద్దుకున్నాడు. జట్టులోకి త్వరలోనే తిరిగొస్తాడని భావిస్తున్నాడన్నాడు. ఇదిలా ఉంటే... ఇంగ్లండ్ వేల్స్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఐసీసీ ప్రపంచకప్‌లో టీమిండియానే ఫేవరేట్. అయితే భారత ప్రపంచకప్ జట్టులో పాండ్యా తప్పకుండా స్థానాన్ని సంపాదిస్తాడు. పాండ్యాతోనే టీమ్ బ్యాలెన్స్‌గా ఉంటుంది. డెత్ ఓవర్లలో బ్యాటింగ్ చేయడంలో పాండ్యా దిట్ట, అదేవిధంగా బౌలింగ్, ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతున్నాడు. దీంతో ప్రపంచకప్‌లో టీమిండియా ప్రధాన ఆటగాడు పాండ్యా అనడంలో ఎలాంటి సందేహం లేదు. అంటూ కిరణ్ మోరే పాండ్యా గురించి పలు విషయాలు వెల్లడించారు.

అసలేం జరిగిందంటే..

కాఫీ విత్ కరణ్ షోలో మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌లు వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఇద్దరి ఆటగాళ్లను ఆస్ట్రేలియా పర్యటన నుంచి మొదట్లో అకస్మాత్తుగా స్వదేశానికి పిలిపించి విచారణ చేపట్టారు. తొలుత క్రికెట్ పరిపాలక కమిటీ (సీవోఏ) చీఫ్ వినోద్ రాయ్ రెండు మ్యాచ్‌ల నిషేధంతో సరిపెట్టాలని భావించినా, మరో సభ్యురాలు డయానా ఎడుల్జీ న్యాయ సలహాకు పట్టుబట్టారు. దీంతో వీరిద్దరిపై నిరవధిక నిషేధాన్ని విధించారు. కొన్ని రోజుల అనంతరం పాండ్యా, రాహుల్‌లపై సీవోఏ నిషేధాన్ని ఎత్తివేసింది.

పంత్ ఓ సంచలనం

- అతని గురించి చెప్పాలంటే చాలనే ఉంది
- రిషబ్‌పై ప్రశంసల వర్షం కురిపించిన ధావన్



వెల్లింగ్టన్ : ఐసీసీ ఎమర్జెంగ్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ 2018, టీమిండియా యువ సంచలన ఆటగాడు రిషభ్ పంత్‌పై ఓపెనర్ శిఖర్ ధావన్ ప్రశంసల వర్షం కురిపించాడు. రేపట్నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌కు టీమిండియా ఆటగాళ్లు సమయాత్తమవుతున్నారు. ఈ క్రమంలో శిఖర్ ధావన్ ఓ ప్రముఖ జాతీయ చానల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా రిషభ్ పంత్‌ను తన పొగడ్తలతో ముంచెత్తాడు. పంత్ చాల దూకుడైన ఆటగాడని పేర్కొన్న ధావన్ ఓవర్ వ్యవధిలోనే ప్రత్యర్థి చేతుల్లోంచి మ్యాచ్‌ను లాగేయగ లడని ప్రశంసించాడు. పంత్ టీమిండియాకు దొరికిన అత్యంత విలువైన ఆస్తి అంటూ కితాబిచ్చాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో దొరికిన అవకాశాన్ని రెండు చేతులా పంత్ అందిపుచ్చుకుంటాడనే నమ్మకం ఉందన్నాడు. అలవోకగా మ్యాచ్‌ను మలుపు తిప్పే సామర్థ్యం అతడి సొంతమంటూ పంత్‌పై ధావన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పంత్ ట్యాలెంట్ గురించి చెప్పాలంటే ఇంకా చాలానే ఉందని, కాని ముందుముందు అభిమానులే గ్రహిస్తారన్నాడు.

విజయంతోనే ముగించాలి

కివీస్ పర్యటనను విజయంతోనే ముగించాలని భావిస్తున్నామని ధావన్ పేర్కొన్నాడు. మూడు టీ20ల సిరీస్‌ను గెలవడమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నామన్నాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ నేపథ్యంలో కివీస్‌తో జరగనున్న టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంటే టీమిండియా ఆటగాళ్లలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నాడు. అలాగని కివీస్ జట్టును తక్కువ అంచనా వేయటం లేదని ధావన్ తెలిపాడు. బుధవారం నుంచి ప్రారంభంకానున్న టీ20 సిరీస్ తొలి మ్యాచ్‌లో పంత్‌కు దాదాపుగా అవకాశం లభించినట్లే కనిపిస్తోంది. ఈ క్రమంలో దినేశ్ కార్తీక్‌ను పక్కకు పెట్టే ఆలోచనలో మేనేజ్‌మెంట్ ఉంది. అంతే కాకుండా పాండ్యా బ్రదర్స్‌కు కూడా జట్టులో చోటు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. వన్డే సిరీస్ గెలిచిన ఉత్సాహంలోనే టీ20 సిరీస్‌ను కూడా కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. ఇక కనీసం టీ20 సిరీస్‌నైనా గెలుచుకోవాలనే ఆలోచన ఆతిథ్య కివీస్ జట్టు ఉంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·